


www.navabhoomidaily.com | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ 7 ఆదివారం సెప్టెంబర్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 354

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur






## ట్రంప్ తగ్గాడు

◆ మోదీ స్వాగతించారు
◆ రష్యా చమురు, చైనా సంబంధాలపై ట్రంప్ విమర్శలు
◆ అనూహ్యంగా మారిన అమెరికా అధ్యక్షుడి వైఖరి
◆ మోదీపై ట్రంప్ ప్రశంసలు .. 'గొప్ప ప్రధాని' వ్యాఖ్య
◆ ట్రంప్ వ్యాఖ్యలకు మోదీ వెంటనే స్పందన
◆ ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై మోదీ అభినందన
◆ తాత్కాలిక విభేదాల వెనుక దౌత్య వ్యూహం

2


న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

ఇటీవలి కాలంలో రష్యా నుంచి చమురు కొనుగోలు, చైనాతో సంబంధాల విషయంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అయితే అనూహ్యంగా తన వైఖరిని మార్చుకున్న ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసించడంతో భారత్-అమెరికా సంబంధాలు కొత్త మలుపు తీసుకున్నాయి. ఈ పరిణామాన్ని ప్రధాని మోదీ సానుకూలంగా స్వాగతించారు. లి ట్రంప్ ప్రశంసలు.. మోదీ స్పందన ట్రంప్ ఇటీవల ఒక ప్రకటనలో "భారత్-అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది. కొన్ని సందర్భాల్లో విభేదాలు ఉన్నా, మోదీతో నా స్నేహం ఎప్పటికీ అలాగే ఉంటుంది. ఆయన గొప్ప ప్రధాని" అని పేర్కొన్నారు. అదే సమయంలో మోదీ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు తనకు నచ్చలేదని కూడా స్పష్టం చేశారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ వెంటనే 'ఎక్స్' లో స్పందించారు. "ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై

## గంగమ్మ ఒడికి
# బడా గణేశ

● ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం పూర్తి
● 69 అడుగుల శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి
● హుస్సేన్ సాగర్‌లో పూర్తయిన నిమజ్జన క్రతువు
● భక్తుల ఉత్సాహం, భారీగా తరలివచ్చిన జనసందోహం
● ట్యాంక్‌బండ్ మార్గం పొడవునా గణేశ్ నినాదాలు
● శోభాయాత్ర కన్నుల పండుగలా సాగిన దృశ్యం
● బహుబలి క్రేన్ వద్ద చివరి పూజలు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఖైరతాబాద్ బడా గణపతి తల్లి గంగమ్మ ఒడికి చేరాడు. ఈ ఏడాది 69 అడుగులతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా దర్శనమిచ్చిన లంబోదరుడు 9 రోజుల పూజల అనంతరం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. సరిగ్గా 1.21 గంటలకు మాహా గణపతి నిమజ్జనం పూర్తయింది. బడా గణేషుడి నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా చూసి తరించేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో హోరెత్తిపోయాయి. మహా గణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఎన్టీఆర్ మార్గ్ బహూబలి క్రేన్ నంబర్ 4 వద్ద గణపయ్యకు చివరి పూజలు నిర్వహించి నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఇక అంతకు ముందు ఖైరతాబాద్ మహా గణపతి శోభాయాత్ర కన్నుల పండుగలా సాగింది. ఉదయం ఐదున్నర గంటలకే చివరి పూజల అనంతరం గణపతి శోభాయాత్ర ప్రారంభించారు. వెల్డింగ్ వర్క్ అనంతరం టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం మీదుగా ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్ బండ్ పరిసరాలకు శోభాయాత్ర చేరుకుంది. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన బహుబలి క్రేన్ నెంబర్ 4 దగ్గర చివరి పూజల అనంతరం ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం పూర్తయింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. ఇక హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సుమారు 40 గంటల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో.. హుస్సేన్ సాగర్ వద్ద దాదాపు 50,000

## ట్యాంక్ బండ్ వద్ద..
# కనిపించిన సీఎం

2

◆ జంటనగరాల్లో వినాయక నిమజ్జనోత్సవాల వైభవం
◆ ఖైరతాబాద్ మహా గణపతి శోభాయాత్ర ముగింపు
◆ భారీ క్రేన్‌తో 69 అడుగుల గణపతి నిమజ్జనం
◆ వేదమంత్రోచ్ఛారణల మధ్య గంగమ్మ ఒడికి బడా గణపతి
◆ నిమజ్జనాన్ని స్వయంగా పర్యవేక్షించిన సీఎం రేవంత్
◆ ఆకస్మికంగా ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యక్షం
◆ పోలీస్ కమిషనర్లు, అధికారులు వెంట క్రేన్ ఆపరేటర్లతో సీఎం సంభాషణ
◆ ఫుట్ బోర్డ్‌పై నిల్చుని ప్రజలకు అభివాదం






హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా కొనసాగిన వినాయకుడి నవరాత్రి ఉత్సవాలకు నేటితో తెరపడనుంది. విఘ్న నాయకుడు నిమజ్జనానికి తరలుతున్నాడు. జంటనగరాల్లో కన్నుల పండువగా గణేష విగ్రహాల శోభాయాత్రలు మొదలయ్యాయి. పాతబస్తీ సహా అన్ని ప్రాంతాల్లో నిమజ్జనం వేడుకల సంబరాలు ఆకాశాన్నంటుతున్నాయి. వినాయక విగ్రహాల నిమజ్జనం అంగరంగ వైభవంగా ఆరంభమైంది. ఈ తెల్లవారు జాము నుంచే వందల సంఖ్యలో వినాయక విగ్రహాలు ట్యాంక్ బండ్ వైపు కదులుతున్నాయి. ఖైరతాబాద్‌లో కొలువుదీరిన విశ్వ మహాగణపతి శోభాయాత్ర కొద్దిసేపటి కిందటే ముగిసింది. భారీ క్రేన్ సహాయంతో ఈ 69 అడుగుల మహా విగ్రహాన్ని ట్యాంక్ బండ్ లో నిమజ్జనం చేశారు. అంతకుముదు- ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల, లక్షలాదిమంది భక్తజన సందోహం మధ్య మధ్య బడా గణపతిని గంగమ్మ ఒడికి చేర్చారు. ముందుగా ఊహించినట్టే మధ్యాహ్నం 1:20 నిమిషాలకు మహాగణపతిని నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. నేరుగా ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్లు, నగర పోలీస్ కమిషనర్, ఇతర అధికారుతో కలిసి నెక్లెస్ రోడ్ మార్గంలో ఫుట్‌పాత్‌పై కలియతిరిగారు. ఖైరతాబాద్ బడా గణపతిని నిమజ్జనం చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు వెళ్లారు. నిమజ్జనం తీరుతెన్నులను అక్కడి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రేన్ ఆపరేటర్లతో

## హైదరాబాద్‌లో
# డ్రగ్స్ ఫ్యాక్టరీపై దాడి

● హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల అడ్డా బట్టబయలు
● మేడ్చల్ కేంద్రంగా సాగిన డ్రగ్స్ తయారీ
● ముంబై క్రైమ్ బ్రాంచ్ సోదాలు
● రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
● ఎక్స్ టీసీ, మోలీ, ఎండిఎమ్‌ఏ వంటి నిషేధిత పదార్థాలు
● 32,000 లీటర్ల రా మెటీరియల్ సీజ్
● డ్రగ్స్ తయారీలో నిమగ్నమైన 13 మంది అరెస్ట్
● దేశ విదేశాలకు సరఫరా చేస్తున్న ముఠా

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్ మహానగరం డ్రగ్స్ కు అడ్డాగా మారిపోతుంది. ప్రభుత్వం ఎన్ని కఠిన చర్యలు చేపట్టినా నగరంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతూనే ఉంది. తాజాగా హైదరాబాద్ లో డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు అయింది.

రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ కేంద్రంగా డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాను ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నగరంలోని మేడ్చల్ కేంద్రంగా నిషేధిత పదార్థాలను తయారు చేస్తున్న ముఠాను తాజాగా ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులు పట్టుకున్నారు. డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించారు. రూ. 12 వేల కోట్ల రూపాయల విలువైన మూడు రకాల నిషేధిత మాదకద్రవ్యాలను సీజ్ చేశారు. వీటిలో అత్యంత ప్రమాదకరమైన ఎక్స్ టీసీ, మోలీ, ఎండిఎంఏ లాంటి మాదకద్రవ్యాలు లభించినట్లు అధికారులు తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన నిషేధిత పదార్థాలతో పాటు దాదాపు 32,000 లీటర్ల రా మెటీరియల్ ను కూడా సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ ఆపరేషన్ లో భాగంగా డ్రగ్స్ తయారీలో నిమగ్నమైన 13 మందిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో తయారు చేస్తున్న ఈ డ్రగ్స్ ను దేశ విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. మహారాష్ట్ర పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా ముంబై క్రైమ్ బ్రాంచ్ ఈ తనిఖీలను నిర్వహించింది.

## రాష్ట్రపతి ముర్ముతో
# మోదీ కీలక భేటీ

◆ రాష్ట్రపతి భవన్‌లో మోదీ-ముర్ము భేటీ
◆ విదేశీ పర్యటనలపై చర్చ
◆ భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలు
◆ దేశవ్యాప్తంగా వరదల సమీక్ష
◆ ప్రపంచ శాంతిపై భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యం



2

న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఇవాళ సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్ముతో ప్రధాని మోదీ సమావేశం అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ జపాన్, చైనా పర్యటనల అనంతరం జరుగుతున్న భేటీ కావడంతో విదేశీ పర్యటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని మోదీ చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే భారత్- అమెరికా వాణిజ్య సంబంధాలు, భారత్ పై సుంకాలు విధింపు.. తదితర అంశాలనూ ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా వరదలు.. ముఖ్యంగా పంజాబ్ లో ఆకస్మిక వరదలపైనా ద్రౌపది ముర్ముతో ప్రధాని మోదీ చర్చించినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అయ్యారు. సెప్టెంబర్ 6 సాయంత్రం ఢిల్లీలోని

## మిథున్ రెడ్డికి మధ్యంతర
# బెయిల్ మంజూరు

● మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో స్వల్ప ఊరట
● ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మంజూరు
● ఈనెల 11న తిరిగి సరెండర్ కావాలని కోర్టు ఆదేశం

2



అమరావతి-నవభూమి ప్రతినిది

ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఉదయం ఎంపీ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ వచ్చింది. కాగా, ఇప్పుడు ఈ కేసులో రిమాండ్ లో ఉన్న మరో ముగ్గురికి బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించింది. రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, జగన్ మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి తో పాటుగా బాలాజీ గోవిందప్పకు బెయిల్ వచ్చింది. బెయిల్ మంజూరు సమయంలో కోర్టు పలు షరతులు విధించింది. లిక్కర్ కేసులో కీలకంగా భావించిన ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. జగన్ హయాంలో కీలకంగా వ్యవహరించిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి ఈ కేసులో ఏ 31గా ఉన్నారు. నగదు లావాదేవీలకు సంబంధించి ధనుంజయ రెడ్డి పాత్ర పైన సెట్ అనేక అంశాలను ఛార్జ్ షీట్ లో ప్రస్తావన చేసింది. అదే

## త్వరలోనే భారత్‌కు
# నీరవ్ మోదీ, మాల్యా

● తీహార్ జైలును పరిశీలించిన బ్రిటన్ బృందం
● ఢిల్లీలోని తీహార్ జైలును పరిశీలించిన యూకే క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ బృందం
● విజయ్ మాల్యా, నీరవ్ మోదీ వంటి వారి అప్పగింత ప్రక్రియపై ప్రధాన దృష్టి
● అవసరమైతే జైలులోనే 'ప్రత్యేక ఎన్‌క్లేవ్' ఏర్పాటు చేస్తామని భారత్ ప్రతిపాదన
● జైళ్ల పరిస్థితులపై యూకే కోర్టుల ఆందోళనలను తొలగించేందుకు ఈ చర్యలు

2

న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను దేశానికి రప్పించే ప్రయత్నాలను భారత్ ముమ్మరం చేసింది. ముఖ్యంగా విజయ్ మాల్యా, నీరవ్ మోదీ వంటి వారి అప్పగింత ప్రక్రియను వేగవంతం చేసేందుకు సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. అవసరమైతే ఢిల్లీలోని తీహార్ జైలులోనే వారికోసం అత్యంత భద్రతతో కూడిన 'ప్రత్యేక ఎన్‌క్లేవ్' (ప్రత్యేక విభాగం) నిర్మిస్తామని యూకే అధికారులకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌కు చెందిన క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సీపీఎస్)



బృందం ఇటీవల తీహార్ జైలును సందర్శించి ఇక్కడి పరిస్థితులను పరిశీలించింది. భారత జైళ్లలో సరైన వసతులు, భద్రత ఉండవని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని గతంలో యూకే కోర్టులు

## పార్టీ అధినేత కేసీఆర్‌తో
# హరీశ్‌రావు భేటీ

◆ ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో సమావేశమైన ఎమ్మెల్యే
◆ హాజరైన కేటీఆర్, పలువురు పార్టీ ప్రముఖులు
◆ కవిత రాజీనామా సహా వివిధ అంశాలపై చర్చ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు పార్టీ అధినేతను కలిశారు. అప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరం

## మరోసారి రికార్డులు
# బద్దలుకొట్టిన బాలాపూర్ లడ్డూ

◆ రూ. 35 లక్షలకు లడ్డూను దక్కించుకున్న దశరథ్ గౌడ్
◆ గతేడాది రూ. 30.01 లక్షల రికార్డు బ్రేక్
◆ వేలం పాటలో హెూరాహెూరీగా పాల్గొన్న 38 మంది భక్తులు
◆ 1994లో రూ. 450తో మొదలైన వేలం ప్రస్థానం

2




హైదరాబాద్-నవభూమిబ్యూరో

పతి ఏటా ఎంతో ఆసక్తి రేకెత్తించే బాలాపూర్ గణపతి లడ్డూ వేలం ఈసారి కూడా కొత్త రికార్డు నెలకొల్పింది. తన పాత రికార్డును తానే బద్దలు కొడుతూ ఈ ఏడాది ఏకంగా రూ. 35 లక్షల భారీ ధర పలికింది. వినాయక చవితి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. హైదరాబాద్‌లోని

## కొద్ది గంటల్లో
# చంద్ర గ్రహణం

◆ తిరుమల సహా ఆలయాలు నేడు మూసివేస్తారు
◆ గ్రహణ సమయంలో తినకూడదన్న నమ్మకం
◆ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు
◆ ప్రతికూల కిరణాల ప్రభావంపై పండితుల హెచ్చరిక
◆ ఆలయాల్లో శక్తి తగ్గుతుందనే ఆచారం
◆ ఆహారం విషతుల్యం అవుతుందనే విశ్వాసం
◆ గరికతో చెడు కిరణాల నిరోధం


2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

మరి కొద్ది గంటల్లో చంద్రగ్రహణం ప్రారంభం కానుంది. తిరుమల శ్రీవారి ఆలయంతో సహా పలు ప్రముఖ ఆలయాలను మూసివేస్తున్నారు. గ్రహణ సమయం పూర్తయ్యాక తిరిగి శాస్త్రోక్తంగా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన తరువాత మాత్రమే తిరిగి ఆలయాలలోకి భక్తులను అనుమతిస్తారు. కాగా, గ్రహణ సమయంలో ఏమీ తినకూడదనే నమ్మకం ఉంది. అదే విధంగా గర్భిణీలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అంటారు. అయితే, వీటి పైన పండితులు స్పష్టత ఇస్తున్నారు. రేపు సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. గ్రహణం సంభవించిన సమయంలో భూమిపై నేరుగా అతి నీల లోహిత కిరణాలు పడుతాయి. ఈ కిరణాల ప్రభావం వల్ల మనకు కీడు కలుగుతుందని పండితులు చెబుతున్నారు. అంతేకాదు ఈ సమయంలో దేవాలయంలోకి ప్రతికూల శక్తులు ప్రవేశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దేవాలయాల్లోని విగ్రహాలు కూడా తమ శక్తిని కోల్పోయే అవకాశం ఉంటుంది. అందుకే ఈ సమయంలో దేవాలయాల తలుపులను పూర్తిగా మూసివేస్తారు. హిందూ ధర్మశాస్త్రం ప్రకారం, గ్రహణాల సమయంలో సూర్య, చంద్రులు అసాధారణ ప్రతికూల శక్తిని విడుదల చేస్తారు. ఈ ప్రతికూల శక్తుల ప్రభావంతో ఆలయాల్లో ఉండే పాజిటివ్ ఎనర్జీకి విఘాతం కలుగుతుంది. దీంతో, ప్రతికూల శక్తులను నిరోధించడానికి గ్రహణాల వేళ

## ముఖ్యమంత్రి కారుకు 7 ట్రాఫిక్ ఉల్లంఘనలు.. 50 శాతం డిస్కౌంట్‌తో చెల్లింపు



3

## ఎర్రకోటలో భారీ దొంగతనం..



3

## సర్కార్ కీలక నిర్ణయం.. వారికి జీతం 3 రెట్లు పెంపు



3

# ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి

## నవ వార్త



**హాజీపూర్-నవభూమి:** ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం లంచం అడిగిన పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి పట్టుబడిన ఘటన మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని కర్ణమామిడిలో చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణమామిడి పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మొదటి దఫా బిల్లు కోసం బేస్‌మెంట్ లేవల్ నిర్మాణం జరిగిన తరువాత ఫొటో కాప్చర్ తీసి ఉన్నతాధికారులకు పంపించాల్సిన అవసరం ఉంటుంది. అప్పుడే లబ్ధిదారులకు మొదటి దఫా బిల్లు మంజూరవుతుంది. పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఫొటో కాప్చర్ తీయడానికి గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారైన డొల్క నాగమణికి 30వేల రూపాయలు డిమాండ్ చేశారు. బ్రతిమిలాడగా 20వేల రూపాయలకు ఒప్పుకున్నాడు. ఈ విషయమై లబ్ధిదారు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. బుధవారం లబ్ధిదారు నివాసానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఏసీబీ అధికారులకు పట్టుబడినట్టు గ్రామస్థులకు తెలియడంతో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇబ్బందులు పడిన 30 మంది బాధితులు డొల్క నాగమణి ఇంటికి చేరుకున్నారు. తాము కూడా లంచం ఇచ్చామంటూ న్యాయం చేయాలని నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం, ఇంటి నిర్మాణానికి ఎన్‌వోసీల కోసం, ఇతరత్ర అవసరాల కోసం రూ. లక్షల్లో వసూలు చేశాడని ఏసీబీ అధికారుల ముందు వాపోయారు. లంచం ఇచ్చినట్టు ఆధారాలు ఉంటే తమకు తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# కొద్ది గంటల్లో చంద్రగ్రహణం

**(1వపేజీ తరువాయి)**గుడి తలుపులను పూర్తిగా మూసి వేయడం అనాదిగా వస్తున్న ఆచారం. గ్రహణం సంభవించినప్పుడు ఆ కిరణాల ప్రభావంతో మనం తినే ఆహారపదార్థాలు కూడా విషతుల్యమవుతాయనే విశ్వాసం ఉంది. ఆ కిరణాల ప్రభావం వలన మానవుని జీర్ణశక్తిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది కాబట్టి గ్రహణం మొదలు కావడానికి మూడు గంటల ముందే ఆహారం తీసుకోవాలని పెద్దలు సూచిస్తారు. తద్వారా గ్రహణం మొదలయ్యే సమయానికి మనం తిన్న ఆహారం జీర్ణమయిపోతుంది కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదని పెద్దలు ఇలాంటి నియమం పెట్టారు. అయితే ఎందుకు గరిక, దర్భలు వేయాలంటే చెడు కిరణాల ప్రభావం వీటిపై ఏ మాత్రం ఉండదని చెబుతారు. ఇక, గ్రహణ సమయంలో గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు. మన పెద్దలు గ్రహణ సమయంలో ఆ కిరణాలు తగలకుండా గర్భిణీలు గ్రహణం పూర్తయ్యే వరకు చీకటి గదిలో ఉంచేవారు. చంద్ర గ్రహణం సమయంలో గర్భవతులు బయట తిరిగితే కడుపులో శిశువుకు హాని జరుగుతుంద ని, ఏమీ తినకూడదని, గోళ్ళు గిల్లుకోకూడదని పూర్వం నుండి భారతదేశంలో నమ్మకం ఉంది. శాస్త్రీయంగా చూస్తే కడుపులో ఉన్న శిశువు చాలా సున్నితంగా ఉంటుంది కాబట్టి చెడు కిరణాల ప్రభావం తగలకుండా ఉండడానికే మన పెద్దలు గర్భిణీ స్త్రీల విషయంలో ఈ నిబంధనలు ఏర్పాటు చేసారు. అయితే, దీని వెనుక అద్భుతమైన శాస్త్రీయ కోణం దాగి ఉంది. ఖగోళ శాస్త్రం ప్రకారం చంద్ర గ్రహణం వేళ విడుదలయ్యే అతి గాఢమైన కిరణాల నుంచి ముప్పు ఉందని తెలుస్తోంది. అందుకే ఆ కిరణాల నుంచి రక్షణ కోసమే పెద్దలు ఈ నియమాలు ఏర్పాటు చేసి ఉంటారని చెబుతున్నారు. కాగా.. సైన్స్ ను నమ్మే వారు మాత్రం ఈ నియమాలు.. వాదనతో విభేదిస్తారు. దీంతో.. ఎవరి విశ్వాసం మేరకు వారు వ్యవహరిస్తారు.

# పార్టీ అధినేత కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ

**(1వపేజీ తరువాయి)**ప్రాజెక్టుపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం వంటి అంశాలపై వీరు చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల హరీశ్ రావుపై కవిత సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే.

**నాపై కావాలని దుష్ప్రచారం**

తనపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తన రాజకీయ జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకంలాంటిదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.


# మరోసారి రికార్డులు బద్దలుకొట్టిన బాలాపూర్ లడ్డూ

**(1వపేజీ తరువాయి)**కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ ఈ ప్రతిష్ఠాత్మకమైన లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది జరిగిన వేలం పాటలో మొత్తం 38 మంది పోటీ పడ్డారు. హెూరాహెూరీగా సాగిన ఈ వేలంలో చివరికి దీనిని దశరథ్ గౌడ్ దక్కించుకున్నారు.గతేడాది ఈ లడ్డూ రూ. 30.01 లక్షలకు అమ్ముడుపోగా, ఆ రికార్డును ఈ సంవత్సరం సునాయాసంగా అధిగమించింది. గతేడాది కొలను శంకర్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.కాగా, బాలాపూర్ లడ్డూ వేలం సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. అప్పట్లో కేవలం రూ. 450తో మొదలైన ఈ వేలం ప్రస్థానం, దశాబ్దాలు గడిచేసరికి లక్షల్లోకి చేరి ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ లడ్డూను దక్కించుకుంటే శుభం కలుగుతుందని, వ్యాపారంలో వృద్ధి ఉంటుందని భక్తులు బలంగా విశ్వసిస్తారు. అందుకే ప్రతి సంవత్సరం పోటీ తీవ్రంగా ఉంటుంది.

# మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు

**(1వపేజీ తరువాయి)**విధంగా జగన్ ఓఎస్డీగా పని చేసిన కృష్ణమోహన్ రెడ్డికి బెయిల్ లభించింది. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ దక్కింది. ఇక.. ఈ కేసులో ఏ 33గా ఉన్న బాలాజీ గోవిందప్పకు బెయిల్ మంజూరు అయింది. ఈ ముగ్గురు ఒక్కొక్కరూ రూ లక్ష చెప్పున రెండు షూరిటీ ఇవ్వాలని... పాస్ పోర్టులను కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసారు. దీంతో, ఇప్పుడు ఈ ముగ్గురు బయటకు రావటానికి అవకాశం ఏర్పడింది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు



**హైదరాబాద్-:** రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని తనను కోరారని ఒవైసీ చెప్పారు. ఈ మేరకు తమ పార్టీ హైదరాబాదీ, గౌరవనీయ న్యాయనిపుణులు అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తుందని ఆయన తన ఎక్స్ సందేశంలో వెల్లడించారు. అంతేకాదు, తాను జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కూడా మాట్లాడి ఆయనకు మా శుభాకాంక్షలు తెలియజేశానని అసద్ తెలిపారు.

ఇండియా కూటమి పక్షాలన్నీ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్), సమాజ్‌వాదీ పార్టీ, ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె), శివసేన (యుబిటి), ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ కూడా ఎన్నికలలో జస్టిస్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాయి. 2007లో సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందే ముందు గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి జూలై 2011లో పదవీ విరమణ చేశారు. ఆయన 1990లో ఆరు నెలలు కేంద్ర ప్రభుత్వానికి అదనపు స్టాండింగ్ కౌన్సెల్‌గా కూడా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి న్యాయ సలహాదారుగా కూడా ఆయన పనిచేశారు. మే 2, 1995న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

ఇలా ఉండగా, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలకు తన అభ్యర్థిగా రాధాకృష్ణన్ ను నిలిపిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 9న ఈ ఎన్నిక జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# మీసేవా సెంటర్లు ఏర్పాటు చేయాలనుకునే వారికి మంచి ఛాన్స్.. సెప్టెంబర్ 20 వరకే అవకాశం




మీసేవా సేంటర్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారా.. అయితే మీకు గుడ్ న్యూస్.. మీసేవా సెంటర్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఆసక్తి ఉన్న వారు వెంటనే త్వరపడాలని.. అప్లై చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 20తో గడువు ముగుస్తుంది. మొత్తం 11 మీ సేవా సెంటర్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. మీకు ఆసక్తి ఉంటే వెంటనే అప్లై చేసుకోండి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా లో మీసేవా సెంటర్ల ఏర్పాటు చేయడానికి అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దీని గురించి రంగారెడ్డి కార్యాలయం వివరాలు వెల్లడించింది. జిల్లాలో మొత్తం 11 మీసేవా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అప్లై చేసుకోవడానికి సెప్టెంబర్ 20వరకు చివరి తేదీగా ప్రకటించారు. రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా%ా%దీనికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. అర్హులైన స్థానిక అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. వివరాలు..

ప్రకటన- రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆఫీస్

సెంటర్లు- 11 మీసేవా కేంద్రాల ఏర్పాటు

అర్హతలు- డిగ్రీతో పాటు పూర్తి స్థాయిలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి.. సర్టిఫికెట్ తప్పనిసరి.

అప్లై చేసుకునే వ్యక్తి స్థానికులై(మండలం ప్రామాణికంగా) ఉండాలి.

అప్లై చేసుకునే వారి వయసు 21-44 ఏళ్ల లోపు ఉండాలి.

ఎంపిక ప్రక్రియ- రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఉంటుంది

మీసేవా సెంటర్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు.. అప్లికేషన్ ఫామ్‌తో డిస్ట్రిక్ట్ కలెక్టర్ పేరు మీద రూ.500 డీడీ చెల్లించాలి.

అలానే దరఖాస్తు చేసుకునే అభ్యర్థికి ఎలాంటి నేర చరిత్ర ఉండకూడదు.

అప్లికేషన్ ఫామ్‌ను సంబంధిత ఆర్డీవో ఆఫీసులో తీసుకోవాలి.

దరఖాస్తుల స్వీకరణకు లాస్ట్ డేట్ - 20 సెప్టెంబర్ , 2025

పరీక్ష కోసం ఈమెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా కాల్ లెటర్ పంపుతారు.

అధికారిక వెబ్ సైట్- %https://rangareddy.telangana.gov.in/

%అప్లికేషన్ కోసం కావాల్సిన పత్రాలు

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్క్స్ మెమోలు

కంప్యూటర్ ట్రైనింగ్ సర్టిఫికేట్,

బర్త్ సర్టిఫికేట్, నివాస ధ్రువీకరణ పత్రం

డిమాండ్ డ్రాఫ్ట్

2 పాస్ పోర్టు సైజ్ కలర్ ఫొటోలు

ఆధార్, ఓటర్ ఐడీ కార్డు

ఇతర పత్రాలు

# బీజేపీలో కామరాజ్ ప్లాన్

**న్యూఢిల్లీ-నవభూమి:** జాతీయ స్థాయిలో బీజేపీ కామరాజ్ ప్లాన్‌ను అమలు చేయనుందా!? పదేళ్లుగా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న వారిని పార్టీలోకి.. పార్టీలో ఉన్న ముఖ్య నాయకులను ప్రభుత్వంలోకి తీసుకోనుందా!? తద్వారా, ఇటు పార్టీలోనూ అటు ప్రభుత్వంలోనూ కొత్త వారికి అవకాశం కల్పించనుందా!? ఈ ప్రశ్నకు 'ఔను' అనే అంటున్నాయి అత్యంత విశ్వసనీయ వర్గాలు. ఉప రాష్ట్రపతి ఎన్నిక ముగిసిన తర్వాత పార్టీ అగ్ర నేతలు ఈ అంశంపై దృష్టి సారించనున్నారని వివరించాయి. ప్రభుత్వంలో చిరకాలం ఉన్న నాయకులు పార్టీలోకి.. పార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులు ప్రభుత్వంలోకి వెళ్లినప్పుడే కొత్త వారికి అవకాశాలు లభిస్తాయంటూ ఒకప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షుడు కామరాజ్ రూపొందించిన ప్రణాళికను ఇప్పుడు బీజేపీ తనదైన శైలిలో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. మోదీ క్యాబినెట్లో మొదటి నుంచీ కొనసాగుతున్న.. అధికార యంత్రాంగం నుంచి మంత్రి వర్గంలోకి చేరిన మంత్రుల్లో అత్యధికులను తప్పించి.. ఇప్పటి వరకూ పార్టీ సేవకే అంకితమైన వారిని క్యాబినెట్లో చేర్చుకునే విషయంపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఈ ప్రణాళికకు తుది రూపకల్పన జరిగిన వెంటనే మోదీ తన మంత్రివర్గ సభ్యులతో రాజీనామా చేయించే అవకాశాలున్నాయని, ఆ తర్వాత సాధ్యమైనంత మేరకు కొత్త ముఖాలతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. అలాగే, క్యాబినెట్లోనే కాకుండా పార్టీలోనే కొనసాగుతున్న మరి కొంతమందికి వివిధ స్థాయిల్లోనూ అవకాశాలు కల్పిస్తారన్న చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువకులు, అనుభవజ్ఞులకు సమానంగా అవకాశం ఇవ్వాలని, పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ తరం మార్పు జరిగిందనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు.ఇప్పటి వరకూ పలువురు ఎంపీలను ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్యేలను ఎంపీలుగా పోటీ చేయించే పద్ధతి బీజేపీలో ఉందని, కానీ, పార్టీ నుంచి ప్రభుత్వానికి, ప్రభుత్వం నుంచి పార్టీకి నాయకులను బదిలీ చేసి వారి సేవలను ఉప యోగించుకునే ప్రక్రియను అంతగా అమలు చేయలేదని పార్టీ నేత ఒకరు చెప్పారు. తద్వారా, పార్టీతో పాటు ప్రభుత్వాన్ని కూడా మరింత బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్య మని ఆయన వివరించారు. కాగా, ఈ ప్రణా ళికను అమలు చేస్తే కేంద్ర క్యాబినెట్లో దాదాపు 30 మంది మంత్రులను తప్పించాల్సి వస్తుందని తెలుస్తోంది. వీరిలో అత్యధికులు 2014 నుంచీ మంత్రి పదవిలో ఉన్నవారు ఉండవచ్చని సమాచారం. ఇక, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కూడా ప్రస్తుతం చర్చలో ఉన్న పేర్లు కాక కొత్త వ్యక్తిని ముందుకు తీసుకువచ్చినా ఆశ్చర్యం లేదని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇప్పటి వరకూ శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్, ధర్మేంద్ర ప్రధాన్ తదితరుల పేర్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. పార్టీ అధ్యక్షుడి టీమ్‌లో కూడా అనేక కొత్త ముఖాలకు ఆస్కారం ఉందని తెలుస్తోంది.

# భారత ఐటీకి ట్రంప్ షాక్!

**న్యూఢిల్లీ-నవభూమి:** 'నోటితో నవ్వుతూ.. నొసటితో వెక్కిరించే' తరహాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరి కొనసాగుతున్నది. భారత్ తన మిత్ర దేశమని, ప్రధాని మోదీ గొప్ప ప్రధాని అని ఒక పక్క వ్యంగ్యంగా పొగుడుతూనే మరోవైపు భారత్‌పై కక్ష సాధింపు, ప్రతీకార చర్యలను ట్రంప్ కొనసాగిస్తూనే ఉన్నారు. అమెరికన్ కంపెనీలు భారత ఐటీ సంస్థలకు ఇచ్చే కాంట్రాక్టులను నిలిపివేసే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిశీలిస్తున్నారని ఫార్ రైట్ కార్యకర్త లారా లూమర్ తెలపడమే ఇందుకు నిదర్శనం. ఈ నిర్ణయం అమలైతే భారత ఐటీ రంగానికి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ఐటీ రంగం అమెరికన్ సంస్థల నుంచి వచ్చే కాంట్రాక్టులపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.

ఈ చర్య వల్ల భారతదేశంలో సాంకేతిక, సపోర్ట్, బ్యాక్ఎండ్ రంగాల ఉద్యోగులకు గడ్డు పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది. 'అమెరికన్ ఐటీ కంపెనీలు తమ పనులను భారతీయ కంపెనీలకు అవుట్ సోర్సింగ్ చేయకుండా నిలిపివేయడం గురించి అధ్యక్షుడు ట్రంప్ ఆలోచిస్తున్నారు' అని లూమర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అంతేకాకుండా, కస్టమర్ సర్వీస్‌కు ఫోన్ చేసినప్పుడు ఇంగ్లిష్ కోసం నంబర్ ప్రెస్ చేయాల్సిన అవసరం అమెరికన్లకు ఇకపై ఉండకపోవచ్చని లూమర్ పేర్కొన్నారు.

వేరే మాటల్లో చెప్పాలంటే, 'మీరు ఇంగ్లిష్ కోసం 2 నొక్కాల్సిన అవసరం లేదు' అని రాసుకొచ్చారు. కాల్ సెంటర్లను మళ్లీ అమెరికావిగా చేద్దాం! అని పిలుపునిచ్చారు. ఇటీవల అమెరికన్ కార్యకర్త జాక్ పోసోబిక్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. విదేశీ రిమోట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్‌పై పన్నులు విధించాలని సూచించారు. వస్తువుల మాదిరిగానే, సేవలను కూడా రిమోట్‌గా అమెరికాకు అందించడానికి దేశాలు రుసుము చెల్లించాలి. ఈ పద్ధతిని అన్ని పరిశ్రమలకు వర్తింపజేయాలి అని ఆయన పేర్కొన్నారు.

మరోపక్క ట్రంప్ సలహాదారులు తమ ప్రకటనలతో భారత్‌పై విషం కక్కుతూనే ఉన్నారు. రెండు నెలల్లో ట్రంప్‌నకు భారత్ క్షమాపణ చెప్పి కాళ్లబేరానికి రావడం ఖాయమంటూ దిగజారుడు ప్రకటనలు చేస్తూ మరింత రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు పొగుడుతూనే మరోవైపు సుంకాల బాదుడు వంటి కఠిన నిర్ణయాలతో దేనిదారి దానిదే అన్నట్టుగా ట్రంప్ ద్వంద్వ వైఖరితో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అయితే, వ్యంగ్యంగా చేసిన ట్రంప్ ప్రకటనలను కూడా పొగడ్తలుగా మార్చి అదేదో తమ గొప్పగా చెప్పుకొనేందుకు మోదీ పరివారం ఆరాటపడుతున్నది.

ట్రంప్‌తో మోదీకి బలమైన సంబంధాలు ఉన్నాయని, అమెరికాతో భాగస్వామ్యానికి ఆయన ప్రాధాన్యత ఇస్తారని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రకటించడం ఇందుకు ఉదాహరణ. మొత్తంగా ట్రంప్ పొగడ్తలకు మురిసిపోతే.. భారత్ మునుగుడే అన్న భావన సర్వత్రా వ్యక్తమవుతున్నది. భారత్‌పై ట్రంప్ మరిన్ని కఠిన చర్యలకు ఉపక్రమించకముందే దౌత్యపరమైన పరిష్కారాలను మోదీ ప్రభుత్వం వెదుకాల్సిన అవసరాన్ని నిపుణులు ఈ సందర్భంగా నొక్కి చెప్తున్నారు.

భారత్‌తో వాణిజ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో మోదీని గొప్ప ప్రధానిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. అయితే మోదీ చేస్తున్న పనులు తనకు నచ్చడం లేదన్నారు. ఈ మేరకు తన ఓవల్ ఆఫీసులో శుక్రవారం విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. 'నరేంద్ర మోదీ నాకు ఎప్పటికీ మంచి మిత్రుడే. ఆయన గొప్ప ప్రధాని. అయితే ఇప్పుడు ఆయన చేస్తున్న పనులు నాకు నచ్చడం లేదు. ఏదేమైనా భారత్, అమెరికా మధ్య ప్రత్యేక అనుబంధం ఉంది. దాన్ని గురించి ఆందోళన అనవసరం. అప్పుడప్పుడు ఇలాంటివి జరుగుతుంటాయి' అన్నారు. మరోవైపు, భారత్‌పై ట్రంప్ సన్నిహితులు విషాన్ని కక్కుతూనే ఉన్నారు.

వైట్‌హౌస్ సీనియర్ సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై ఆరోపణలు గుప్పించారు. రష్యా చమురు ద్వారా లాభాలు గడిస్తున్న భారత్.. తమపై సుంకాలు విధిస్తూ అమెరికన్ల ఉద్యోగాలను నష్టపరుస్తోందని ఆయన ఆరోపించారు. లాభాల కోసమే భారత్ రష్యన్ చమురును కొనుగోలు చేస్తోందని, ఈ ఆదాయంతోనే రష్యా.. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని కొనసాగిస్తోందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ వెంటనే నిలిపివేయాలని, బ్రిక్స్‌ను విడిచిపెట్టాలని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హూవార్డ్ లుట్నిక్ మరోసారి హెచ్చరించారు. సుంకాల విషయంలో భారతదేశం చివరికి అమెరికాకు లొంగిపోతుందని, వ్యాపార నష్టాలు భారత్ తమతో ఒప్పందం కుదుర్చుకునేలా చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మోదీతో చాలా మంచి సంబంధం ఉంది. కానీ ఇప్పుడు అది పోయింది' అని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ అన్నారు.

# కవిత వ్యాఖ్యలను..ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా

**శంషాబాద్-నవభూమి:** ఎమ్మెల్సీ కవిత తనపై చేసిన వ్యాఖ్యలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రజల ముందు ఒక తెరచిన పుస్తకం వంటిదని, రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని పేర్కొన్నారు. కవిత తనపై ఆరోపణలు చేసిన సమయంలో లండన్ పర్యటనలో ఉన్న హరీశ్‌రావు.. శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. కవిత చేసిన ఆరోపణలపైనా స్పందించారు. "గత కొంతకాలంగా మా పార్టీపై, నాపై కొందరు నాయకులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలనే వారు (కవిత) కూడా చేశారు. ఆ వ్యాఖ్యలను వారు ఎందుకు చేశారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా" అని హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువులు దొరక్క రైతులు గోస పడుతున్నారని, మరోవైపు వరద ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ దశాబ్ద కాలంలో ఎంతో కష్టపడి నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుంటామని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని అన్నారు.

# ట్యాంక్ బండ్ వద్ద కనిపించిన సీఎం

**(1వపేజీ తరువాయి)**మాట్లాడారు. విగ్రహాల నిమజ్జన సమయంలో వాళ్లు పాటించే జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయం, ట్యాంక్ బండ్ వైపు కారు ఫుట్ బోర్డ్ పై నిల్చుని కలియతిరిగారు. అశేష జనావళికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనూహ్యంగా రేవంత్ రెడ్డి తమ మధ్యలో ప్రత్యక్షం కావడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి, సెల్ఫీలు దిగడానికి జనం ప్రయత్నించారు. ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు కూడా లేకపోవడంతో కాన్వాయ్ కు ఎదురుగా వెళ్లారు ప్రజలు. ఒక దశలో ఆయన కారు ముందుకు సాగడం కూడా కష్టమనిపించింది. దీంతో ఫుట్ బోర్డ్ పై నిల్చుని ప్రజలకు అభివాదనం చేస్తూ ముందుకు సాగారు. సాదాసీదాగా, సామాన్యుడిలా ఆకస్మికంగా నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు.

# గంగమ్మ ఒడికి బడా గణేశ్

**(1వపేజీ తరువాయి)** విగ్రహాలను నిమజ్జనం చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేందుకు పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. 30,000 మందికి పైగా పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. అదనంగా, ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా పనిచేస్తున్నారు. నిమజ్జనానికి తరలించే ప్రతి విగ్రహ వాహనానికి క్యూఆర్ కోడ్ జారీ చేశారు. ఇతర కమిషనరేట్ల నుంచి వచ్చే వాహనాలకు కలర్ స్టిక్కర్లు అంటించారు. నిఘా కోసం 250 తాత్కాలిక సీసీ కెమెరాలు, 9 డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. మహిళల భద్రత కోసం షీటీమ్స్ సభ్యులు అందుబాటులో ఉన్నారు.ఎన్టీఆర్ మార్గ్ వద్ద అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్ వంటి ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద 40 క్రేన్లను అందుబాటులో ఉంచారు. విగ్రహాలు తరలించే వాహనాలు ఇబ్బందులకు గురికాకుండా 55 చోట్ల ఆర్టీసీ మెకానిక్‌లను, ప్రధాన జంక్షన్లలో క్రేన్లను అందుబాటులో ఉంచారు.

# ట్రంప్ తగ్గాడు.. మోడీ స్వాగతించాడు

**(1వపేజీ తరువాయి)**అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తం చేసిన భావాలు, సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నాను. భారత్, అమెరికా కలిసి మంచి భవిష్యత్తును నిర్మించగలవు" అని పేర్కొన్నారు. ఈ స్పందన ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. లి నేపథ్యం ఈ పరిణామం వెనుక ఇటీవలి కొన్ని సంఘటనలు ఉన్నాయి. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంపై ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా కఠిన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యా రెండూ అమెరికా నుంచి దూరమయ్యాయని, చైనా ప్రభావంలోకి వెళు న్నాయని ఆయన ఆరోపించారు. మూడు దేశాలు సుదీర్ఘ భవిష్యత్తు కలిగి ఉండాలని వ్యంగ్యంగా రాసుకొచ్చారు. భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక బంధం కొనసాగుతుందా? అంతర్జాతీయ సంబంధాల నిపుణుల దృష్టిలో ట్రంప్-మోదీ మధ్య ఈ మాటల యుద్ధం ఒక రకమైన దౌత్యపరమైన వ్యూహంలో భాగం. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య, భద్రతా, సాంకేతిక రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. అలాంటి బంధం ఉన్నప్పుడు ఇలాంటి తాత్కాలిక విభేదాలు ఎక్కువకాలం నిలవవని వారు భావిస్తున్నారు. మోదీ, ట్రంప్ ఇద్దరూ తమ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరస్పర సంబంధాలను మెరుగుపరుచుకుంటారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు., ఈ పరిణామాలు తాత్కాలిక విభేదాలు ఉన్నప్పటికీ, భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక బంధం కొనసాగుతుందని, భవిష్యత్తులో అది మరింత బలోపేతం అవుతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి. ట్రంప్ తన వైఖరిని మార్చుకోవడం, మోదీ దానికి సానుకూలంగా స్పందించడం ఇరు దేశాల దౌత్య సంబంధాలలో ఒక ముఖ్యమైన ఘట్టం.

# త్వరలోనే భారత్‌కు నీరవ్ మోదీ, మాల్యా


**(1వపేజీ తరువాయి)**పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదే కారణంగా నిందితుల అప్పగింత అభ్యర్థనలను తిరస్కరించిన సందర్భాలు ఉన్నాయి. ఈ అడ్డంకిని తొలగించేందుకే భారత అధికారులు ఈ కొత్త ప్రతిపాదనతో ముందుకొచ్చారు. తీహార్ జైలు సందర్శనకు వచ్చిన యూకే బృందం ఇక్కడి హై-సెక్యూరిటీ వార్డును క్షుణ్ణంగా పరిశీలించి, కొందరు ఖైదీలతో కూడా మాట్లాడినట్లు సమాచారం.అప్పగింత ఒప్పందం కింద భారత్‌కు తీసుకొచ్చే నేరగాళ్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, వారికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భారత అధికారులు స్పష్టం చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని, న్యాయమైన విచారణ జరుపుతామని యూకే బృందానికి భరోసా ఇచ్చారు. ఈ చర్యల ద్వారా యూకే కోర్టుల సందేహాలను నివృత్తి చేసి, అప్పగింత ప్రక్రియను సాఫీగా ముందుకు తీసుకెళ్లవచ్చని భారత్ ఆశిస్తోంది.ప్రస్తుతం భారత్ తరఫున వివిధ దేశాల్లో సుమారు 178 అప్పగింత అభ్యర్థనలు పెండింగ్‌లో ఉండగా, వాటిలో దాదాపు 20 ఒక్క యూకేలోనే ఉన్నాయి. వీటిలో విజయ్ మాల్యా, నీరవ్ మోదీ కేసులే అత్యంత కీలకమైనవి. కింగ్‌ఫిషర్ అధినేత విజయ్ మాల్యా సుమారు రూ. 9,000 కోట్లు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు సంబంధించి రూ. 13,800 కోట్ల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిద్దరి అప్పగింతకు యూకే కోర్టులు అంగీకరించినప్పటికీ, కొన్ని న్యాయపరమైన కారణాలతో ప్రక్రియ ఆలస్యమవుతోంది.

# రాష్ట్రపతి ముర్ముతో మోదీ కీలక భేటీ

**(1వపేజీ తరువాయి)**రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్ముతో ప్రధాని మోదీ సమావేశం అయ్యారు. ఈ భేటీలో జపాన్, చైనా పర్యటన తర్వాత రాష్ట్రపతి, ప్రధాని మోదీ మధ్య జరుగుతున్న సమావేశం కావడంతో ఈ భేటీ ప్రత్యేకతను సంతరించుకుంది. చైనాలోని తియాంజిన్ వేదికగా జరిగిన %ాజూ% సమావేశంలో ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ లతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఇరు దేశాలతో పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ చర్చించారు. %ూశ్రీంశీ =ముం% " పవన్‌కు బిగ్ షాక్.. మోదీ తర్వాత స్థానం ఎన్టీఆర్‌దే..!" అంతకుముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాని మోదీ సమావేశం అయ్యారు. అనంతరం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్ తో వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో పురోగతిపై సమీక్ష జరిపామని తెలిపారు.

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ ఆదివారం 07 । సెప్టెంబర్ । 2025

# స్కూల్ బయట కత్తితో పొడిచిన ముగ్గురు.. ఛాతిలో దిగిన కత్తితో పోలీస్ స్టేషన్‌కు





**న్యూఢిల్లీ-నవభూమి:** స్కూల్ బయట ఒక విద్యార్థిని ముగ్గురు బాలురు అడ్డుకున్నారు. అతడ్ని కత్తితో పొడిచారు. ఈ నేపథ్యంలో ఛాతిలో దిగిన కత్తితో ఆ బాలుడు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. దీంతో అతడ్ని ఆసుపత్రికి తరలించగా ఆ కత్తిని డాక్టర్లు తొలగించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 4న పహార్‌గంజ్ ప్రాంతంలోని స్కూల్ గేట్ వద్ద 15 ఏళ్ల బాలుడ్ని ముగ్గురు మైనర్ బాలురు అడ్డుకున్నారు. రెండు వారాల కిందట వారిలో ఒకరిపై జరిగిన దాడికి అతడు కారణమని అనుమానించారు. ఈ నేపథ్యంలో ఒక బాలుడు బీర్ బాటిల్ పగులగొట్టి చంపుతానని హెచ్చరించాడు. మరో బాలుడు కత్తితో అతడి ఛాతిలో పొడిచాడు.కాగా, ఛాతిలో దిగిన కత్తితో ఆ బాలుడు పహార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. జరిగిన సంగతి పోలీసులకు చెప్పాడు. ఆ బాలుడ్ని తొలుత కళావతి సరన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం ఆర్ఎంఎల్ ఆసుపత్రికి తరలించారు. ఆ బాలుడి ఛాతిలో దిగిన కత్తిని అక్కడి వైద్యులు విజయవంతంగా తొలగించారు.మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడ్ని కత్తితో పొడిచిన 15 నుంచి 16 ఏళ్ల వయస్సున్న నిందితులైన ముగ్గురు మైనర్ బాలురను అరాం బాగ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. దాడికి వినియోగించిన కత్తి, పగిలిన బీర్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# రాజా రఘువంశీ హత్య కేసు.. 790 పేజీల చార్జిషీట్ దాఖలు



**మేఘాలయ- నవభూమి:** భర్తను మధ్యప్రదేశ్ నుంచి హనీమూన్ పేరుతో మేఘాలయ కు తీసుకెళ్లి హత్య చేయించిన ఘటన మూడు నెలల క్రితం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసు దర్యాప్తు కోసం మేఘాలయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం 790 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. ఈ చార్జిషీట్‌లో హతుడి భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహా సహా ఐదుగురు నిందితులపై పోలీసులు అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆ ఐదుగురు నిందితులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో మరిన్ని ఫోరెన్సిక్ రిపోర్టులు అందిన తర్వాత మరో ముగ్గురు సహ నిందితులపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సిట్ వెల్లడించింది.సోనమ్‌ను ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా పేర్కొన్నారు. హత్య అనంతరం 17 రోజులపాటు సోనమ్ దాగివున్న భవన యజమానిని కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. ఈ ఛార్జిషీట్‌ను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసులో తదుపరి విచారణ జరపనుంది. కాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరిగింది.ప్రియుడి కోసం భర్త హత్యకు ప్లాన్ చేసిన సోనమ్ రఘువంశీ.. మే 20న హనీమూన్ పేరుతో భర్తను మేఘాలయకు తీసుకెళ్లింది. అక్కడ మే 22న రాజా రఘువంశీని ప్రియుడి స్నేహితులతో హత్య చేయించింది. అనంతరం నిందితులు ఇండోర్ వచ్చి ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లారు. సోనమ్‌ను ఆమె ప్రియుడు కుశ్వాహా ఓ అద్దె ఇంట్లో ఉంచాడు. హనీమూన్‌కు వెళ్లిన కొడుకు, కోడలు తిరిగి రాకపోవడంతో రఘువంశీ కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు పెట్టారు.ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత అంటే జూన్ 1న సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలోగల లోతైన లోయలో పోలీసులు రాజారఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా ఉన్నట్టుండి జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఎవరో తన కిడ్నాప్ చేసి ఘాజీపూర్‌లో వదిలివెళ్లినట్లు నాటకం ఆడింది.కానీ పోలీసులు అప్పటికే తమకు లభించిన ఆధారాల ఆధారంగా తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరం ఒప్పుకుంది. ప్రియుడితో కలిసి తానే తన భర్తను హత్య చేయించినట్లు చెప్పింది. దాంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహా, ఇతర నిందితులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 11న నిందితులు ముగ్గురిని కోర్టులో హాజరుపర్చగా కస్టడీకి పంపింది. తాజా ఈ కేసులో చార్జిషీట్ దాఖలైంది.

# మహిళలను బెంబేలెత్తిస్తున్న 'న్యూడ్ గ్యాంగ్'.. డ్రోన్లతో పోలీసుల నిఘా




**లక్నో-నవభూమి:** దుస్తులు లేని వ్యక్తులు మహిళలను బెంబేలెత్తిస్తున్నారు. నిర్జన ప్రాంతాలకు వారిని ఈడ్చుకెళ్తున్నారు. దీంతో 'న్యూడ్ గ్యాంగ్' పట్ల మహిళలు భయాందోళన చెందుతున్నారు. 4 సంఘ టనలు జరుగడంతో పోలీసులు డ్రోన్లతో నిఘా పెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారాలా గ్రామానికి చెందిన ఒక మహిళ డ్యూటీకి వెళ్లేందుకు ఒంటరిగా నడిచి వెళ్లింది. నగ్నంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆ మహిళను అడ్డుకున్నారు. నిర్జన ప్రాంతానికి ఈడ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా ఆమె తప్పించుకుని పారిపోయింది. తన కుటుంబానికి ఈ విషయం చెప్పింది. నాటి నుంచి ఆ మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు ఉద్యోగం మారింది.కాగా, ఆ గ్రామంలో ఇప్పటి వరకు ఇలాంటివి నాలుగు సంఘటనలు జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. తాజా సంఘటన నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులుదర్యాప్తు చేపట్టారు. డ్రోన్లతో ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. నిఘా కోసం సీసీటీవీ కెమెరాల ను కూడా ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మహిళల భద్రత కోసం మహిళా పోలీసులను ఆ ప్రాంతంలో మోహరించినట్లు వెల్లడించారు.అయితే ఆకతాయిల పనిగా కొందరు గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీగా విరిగిపడ్డ కొండచరియలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి జనజీవనం అస్తవ్యస్థమైంది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ సహా హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. భారీ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. అనేక చోట్ల భారీగా కొండచరియలు తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. సిమ్లా జిల్లాలోని రాంపూర్ సబ్‌డివిజన్‌లోని జూరి సమీపంలో బండరాళ్లు రోడ్డుపై పడ్డాయి. దీంతో ఆ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. మరోవైపు గాంచ్వా ప్రాంతంలోనూ కొండచరియలు విరిగిపడటంతో చెట్లు, రోడ్లు దెబ్బతిన్నాయి. సిర్మౌర్ జిల్లా నౌహ్రాధార్ సమీపంలోనూ చౌకర్ గ్రామంలో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. సుమారు 200 మీటర్ల కొండభాగం కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఆయా ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

# ముఖ్యమంత్రి కారుకు 7 ట్రాఫిక్ ఉల్లంఘనలు.. 50 శాతం డిస్కౌంట్‌తో చెల్లింపు




**బెంగళూరు-నవభూమి:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారిక కారు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. సీఎం ఉపయోగించే టయోటా ఇన్నోవా కారుపై ఏకంగా ఏడు ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు అయ్యాయి. అందులో ఆరు సార్లు సీఎం సీటు బెల్టు ధరించలేదు. అలాగే ఓసారి కారు మితిమీరిన వేగంతో వెళ్లింది. ఇలా మొత్తంగా ఏడు ఉల్లంఘనలకు గాను రూ. 5000 జరిమానా విధించగా.. దాన్ని ట్రాఫిక్ ఫైన్ల డిస్కౌంట్ పథకం కింద చెల్లించారు. ఈ సంఘటన కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ట్రాఫిక్ నిబంధనల అమలు, పారదర్శకతపై చర్చకు తెరతీసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక వాహనానికి ఏడు చలాన్లు పడడం.. అవి కూడా సుదీర్ఘకాలం పాటు పెండింగ్‌లో ఉండడం గమనార్హంగా మారింది.ఈ ఉల్లంఘనలు గతేడాది మార్చి నుంచి 2025 ఆగస్టు నెలల మధ్య జరిగినట్లు ట్రాఫిక్ పోలీసులు ధృవీకరించారు. మొత్తంగా ఏడు సార్లు ఉల్లంఘనలు జరగ్గా అందులో సీటు బెల్టు ధరించనందుకు ఆరు సార్లు, అతి వేగానికి సంబంధించిన ఒకసారి చలానా పడింది. ఇలా సీఎం కారుకు జరిమానా ఉన్నా చెల్లించకపోవడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగింది. ముఖ్యంగా ఓ సామాన్య పౌరుడు సీఎం కారు నెంబర్ తెలుసుకుని ఆన్‌లైన్‌లో చెక్ చేయగా.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఏడు చలాన్లు ఉండడం చూసిన ఇతడు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా చర్చ ప్రారంభం అయింది.

ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం ట్రాఫిక్ చలానాలపై వాహనదారులకు ఊరట కల్పిస్తూ.. 50 శాతం డిస్కౌంట్ స్కీమ్ ప్రకటించింది. దీంతో సీఎం యంత్రాంగం డిస్కౌంట్ పథకాన్ని ఉపయోగించుకుని 50 శాతం రాయితీతో జరిమానాలను చెల్లించింది. రూ.5000 జరిమానా పడగా.. రూ.2500 చెల్లించారు. ఈ మొత్తం ఆగస్టు 21న చెల్లించినట్లు బెంగళూరు ట్రాఫిక్ పోలీసుల వెబ్‌సైట్‌లో వివరాలు స్పష్టంగా ఉన్నాయి. అయితే డిస్కౌంట్ పథకం వాడుకోవడంతో నెటిజెన్లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక వాహనం అయినప్పటికీ.. సాధారణ ప్రజల మాదిరిగానే చట్టప్రకారం జరిమానా విధించడం ట్రాఫిక్ పోలీసుల పారదర్శకతకు నిదర్శనమని కొంతమంది నెటిజన్లు ప్రశంసించారు. ఈ సంఘటనపై రాజకీయ నాయకులు, ప్రజల నుంచి మిశ్రమ స్పందనలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు 'చట్టం అందరికీ సమానమే' అని పేర్కొంటూ పోలీసుల చర్యను స్వాగతించగా.. మరికొందరు వీఐపీలు కూడా ట్రాఫిక్ నిబంధనలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఏదేమైనా ఈ ఘటన ట్రాఫిక్ నిబంధనల పట్ల అప్రమత్తత అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది.

# సర్కార్ కీలక నిర్ణయం.. వారికి జీతం 3 రెట్లు పెంపు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయానికి ఆమోదం తెలిపింది. దేశంలోనే ప్రముఖ ఆలయం అయిన వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో పనిచేసే వారికి శుభవార్త చెప్పింది. కాశీ ఆలయంలో సేవలు అందించే పూజారులు, ఇతర సిబ్బందికి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్ ప్రకటించింది. పూజారులు, సిబ్బందికి గతంలో ఎన్నడూ లేని విధంగా జీతాలను పెంచింది. ఒక్కొక్కరి జీతాన్ని 3 రెట్లు పెంచుతూ తాజాగా యోగి సర్కార్ విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా వారందరికీ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి హోదాను కూడా కల్పించనున్నట్లు వెల్లడించింది.
ఇక కాశీ ఆలయ పూజారులు, సిబ్బందికి.. ఈ పెరిగిన జీతాలు మాత్రమే కాకుండా వీటికి అదనంగా మరిన్ని ప్రయోజనాలు కూడా కల్పిస్తామని యోగి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇక ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో.. కాశీ విశ్వనాథ ఆలయంలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది అంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హోదాను కలిగి ఉంటారని స్పష్టం చేసింది.ప్రస్తుతం కాశీ ఆలయంలో పనిచేస్తున్న పూజారులకు, ఉద్యోగులకు నెలకు రూ.30 వేలు జీతం అందుతోంది. ఇప్పుడు యోగి సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంతో.. వారి వేతనాలు 3 రెట్లు పెరగనున్నాయి. అంటే ఒక్కొక్కరికీ నెలకు రూ.లక్షకు పైనే జీతం అందనుంది. దాదాపు 40 ఏళ్ల తర్వాత కాశీ ఆలయంలో ఈ రకంగా భారీగా జీతాలు పెంచడం ఇదే తొలిసారి అని యూపీ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.
దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ఉన్న వారణాసి కాశీ విశ్వనాథ్ ఆలయంలో అప్పటి ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1983లో ఆలయ పరిపాలనను చేపట్టింది. అప్పటి నుంచి ఉద్యోగులు, పూజారుల జీతాలపై ఇంత శ్రద్ధ పెట్టలేదని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ఈ సంచలన నిర్ణయానికి ఆమోదముద్ర వేసినట్లు తెలిపాయి.మరోవైపు.. గురువారం సాయంత్రం జరిగిన 108వ సమావేశంలో కాశీ విశ్వనాథ ఆలయ ట్రస్ట్ పలు ప్రతిపాదనలకు ఆమోదం కల్పించింది. సాంప్రదాయ అభ్యాసాన్ని ప్రోత్సహించే దిశగా.. మీర్జాపూర్‌లోని కాక్రాహిలో ఆలయానికి ఉన్న 46 బిఘాల భూమిలో వేద విద్య, శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అంతేకాకుండా కాశీలో భక్తుల రాకపోకలను మరింత సులభం చేసేందుకు కాశీ విశ్వనాథ్ ధామ్, శక్తి పీఠం విశాలాక్షి మాత ఆలయం మధ్య ప్రత్యక్షంగా ఒక మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు అక్కడ ఉన్న భవనాలను కొనుగోలు చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది.దీంతోపాటు సారనాథ్‌లోని బేనిపూర్‌లోని సంకట్ హరన్ హనుమాన్ ఆలయ అభివృద్ధి, గోశాలను మరింత ఆధునీకర చేసేందుకు కూడా కాశీ విశ్వనాథ ఆలయ ట్రస్ట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కంట్రోల్ రూమ్ అప్‌గ్రేడ్, అత్యాధునిక కెమెరాలతో ధామ్ వద్ద నిఘాను మరింత పెంచనుంది. అదనంగా లడ్డూ ప్రసాదం, రుద్రాక్ష మాలాలను పంపిణీ చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆమోదించింది.

# ప్రమాదవశాత్తు ఎయిర్ గన్ పేల్చిన బాలుడు.. అతడి అన్న మృతి



**బెంగళూరు-నవభూమి:** ఒక బాలుడు ఆడుకుంటూ ప్రమాద వశాత్తు ఎయిర్‌గన్ పేల్చాడు. పెల్లెట్ తగలడంతో అతడి అన్న మరణించాడు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. కర్ణాటకలోని సిర్సిలో ఈ సంఘటన జరిగింది. బసప్ప ఉండియార్ అనే వ్యక్తి సోమనహల్లి చిపగి గ్రామంలోని ఫార్మ్‌హౌస్‌లో కూలీ పని చేస్తున్నాడు. అతడి కుటుంబం అక్కడే నివసిస్తున్నది. నిర్వాహకుడు కోతులను భయపెట్టడానికి ఆ గార్డెన్ వద్ద ఎయిర్ గన్ ఉంచాడు.
కాగా, శుక్రవారం ఉదయం బసప్ప ఉండియార్‌కు చెందిన ఇద్దరు కుమారులు ఆ ఫార్మ్‌హౌస్ వద్ద ఆడుకుంటున్నారు. గార్డెన్ వద్ద ఉంచిన ఎయిర్‌గన్‌ను ఆరేళ్ల చిన్న కుమారుడు గమనించాడు. దానిని పట్టుకుని అనుకోకుండా ట్రిగర్ నొక్కాడు. దీంతో అతడి సమీపంలో ఉన్న అన్న అయిన తొమ్మిదేళ్ల కరియప్ప ఛాతిలోకి పెల్లెట్ దూసుకెళ్లింది. దీంతో ఆ బాలుడు అక్కడికక్కడే మరణించాడు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఫార్మ్ వద్దకు చేరుకున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. లైసెన్స్ లేని ఎయిర్‌గన్‌ను ఫార్మ్ వద్ద ఉంచిన నిర్వాహకుడు, ఫార్మ్ యజయానిపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరణించిన బాలుడి తల్లి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# తీహార్ జైలును పరిశీలించిన బ్రిటన్ అధికారులు.. ఆర్థిక నేరగాళ్లను అప్పగిస్తారా..?




**న్యూఢిల్లీ-నవభూమి:** బ్యాంకులకు రూ.వేల కోట్ల రుణం ఎగ్గొట్టి దేశం విడిచి పారిపోయి బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా నీరవ్ మోదీ సంజయ్ భండారీలను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. యూకే అధికారులు ఢిల్లీలోని తీహార్ జైలును సందర్శించారు. బ్రిటన్ క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ బృందంఈ ఏడాది జులైలో తీహార్ జైలును సందర్శించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. జైల్లో భద్రత, ఖైదీలకు అందించే సౌకర్యాలను పరిశీలించినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆర్థిక నేరగాళ్లను భారత్‌కు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.భారత్‌లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేసి విజయ్ మాల్యా దేశం విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. 2016లో ఆయన లండన్ పారిపోయాడు. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు నీరవ్ మోదీ దాదాపు రూ.14 వేల కోట్ల రుణం ఎగవేసిన ఉదంతం 2018లో వెలుగులోకి వచ్చింది. అతను కూడా విదేశాలకు పారిపోయాడు. ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తోంది. దర్యాప్తులో భాగంగా నీరవ్ ఆస్తులను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ ఇద్దరు ఆర్థిక నేరగాళ్లను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఈ క్రమంలో నీరవ్ మోదీ తమదేశంలోనే నివసిస్తున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం 2018 డిసెంబర్‌లో ప్రకటించింది. దీంతో అతడిని తమకు అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేయగా.. 2019లో నీరవ్ మోదీని అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం ఆమోదం కూడా తెలిపింది. ఈ పరిణామాలతో నీరవ్ అక్కడి కోర్టులో పిటిషన్ వేయగా.. దాన్ని న్యాయస్థానం కొట్టివేసింది.

వీరితోపాటు పన్ను ఎగవేత, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్యవర్తి సంజయ్ భండారీని కూడా రప్పించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నది. గతేడాది బ్రెజిల్ పర్యటనకు వెళ్లిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అక్కడ బ్రిటన్ ప్రధానితో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా నీరవ్ మోదీ లను భారత్‌కు అప్పగించాలని ఆయన్ని మోదీ కోరారు.

# ముంబయిలో డ్రోన్‌లపై నిషేధం..

## అక్టోబర్ 5 వరకు అనుమతి బంద్, ఎందుకంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** పండుగల సీజన్‌లో భద్రతను పటిష్టం చేయడానికి ముంబై పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో అక్టోబర్ 5వ తేదీ వరకు డ్రోన్లు, రిమోట్ కంట్రోల్డ్ విమానాలు, ఇతర ఎగిరే వస్తువులపై నిషేధం విధించారు. ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకొని ముంబై పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నిషేధ ఉత్తర్వులను జారీ చేశారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనం, దేవీ నవరాత్రి ఉత్సవాలు వంటి పెద్ద పండుగల నేపథ్యంలో భద్రతాపరమైన ముప్పులను నివారించడానికి ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసుల ఉత్తర్వుల ప్రకారం.. సెప్టెంబర్ 21వ తేదీ అర్ధరాత్రి నుంచి అక్టోబర్ 5వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ నిషేధం అమలులో ఉంటుంది. ఈ నిషేధాజ్ఞలు కేవలం డ్రోన్‌లకు మాత్రమే పరిమితం కాలేదు. రిమోట్ కంట్రోల్డ్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, పారాగ్లైడర్లు, పవర్డ్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, హాట్ ఎయిర్ బెలూన్‌లు వంటి అన్ని రకాల ఎగిరే వస్తువులకు వర్తిస్తాయి. శాంతి భద్రతల పరిరక్షణ, ఉగ్రవాద బెదిరింపులను ఎదుర్కోవడానికి ముందస్తు చర్యగా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ముంబయి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) విశాల్ ఠాకూర్ ఈ ఉత్తర్వులను జారీ చేశారు.
ప్రతి సంవత్సరం పండుగల సమయంలో ముంబైలో ప్రజల రాకపోకలు, జనసమ్మర్థం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం రోజున లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వస్తారు. ఈ సమయంలో డ్రోన్ల వంటి వస్తువులను దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. ఈ పరికరాలను అసాంఘిక శక్తులు అవాంఛనీయ కార్యకలాపాలకు, ఉగ్రవాద దాడులకు ఉపయోగించే ప్రమాదం ఉందని భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి.. ముందు జాగ్రత్త చర్యగా ఈ నిషేధాన్ని విధించారు.అయితే నిషేధాలను ఉల్లంఘించిన వారిపై భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డ్రోన్లను ఎగరవేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ ఉత్తర్వుల లక్ష్యం పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడమేనని పోలీసులు తెలిపారు. ముంబై గతంలో అనేక ఉగ్రవాద దాడులను ఎదుర్కొంది. అందుకే ప్రతి చిన్న భద్రతా ముప్పును కూడా పోలీసులు తీవ్రంగా పరిగణిస్తారు.ఈ నిషేధాజ్ఞలు ముంబైలో పండుగల సంబరాలను పర్యవేక్షించడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి ఒక ముఖ్యమైన చర్య. గణేష్ చతుర్థి, నవరాత్రి, దసరా వంటి పండుగల సమయాలలో ఇలాంటి భద్రతా చర్యలు తీసుకోవడం సాధారణమే. కానీ డ్రోన్‌ల విస్తృత వినియోగం నేపథ్యంలో వాటిపై నియంత్రణ పెట్టడం తప్పనిసరిగా మారింది.

# ఎర్రకోటలో భారీ దొంగతనం..

## ఏకంగా రూ.1 కోటి విలువైన బంగారు కలశాలు చోరీ



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎర్రకోటలో భారీ దొంగతనం.. ఏకంగా రూ.1 కోటి విలువైన బంగారు కలశాలు చోరీదేశ రాజధాని ఢిల్లీలో భారీ చోరీ జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. అత్యంత భద్రత కలిగిన ఎర్రకోటలో ఈ దొంగతనం జరగడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. తాజాగా ఎర్రకోటలో ఒక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించగా.. అందులో ఈ దొంగతనం జరిగింది. అక్కడ నిర్వహించిన పూజలో ఉంచేందుకు ఓ వ్యాపారి.. బంగారు కలశాలు తీసుకురాగా.. అవి చోరీకి గురయ్యాయి. దీంతో ఆ బిజినెస్‌మెన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగంలోకి దిగి.. విచారణ చేపట్టారు. ఎర్రకోటలో ఉన్న సీసీటీవీలను చెక్ చేయగా.. ఓ వ్యక్తి ఆ కలశాలను తీసుకెళ్లడం రికార్డ్ అయింది. అయితే ఆ దొంగను పట్టుకునేందుకు ఢిల్లీ పోలీసులు విస్తృత గాలింపు ఆపరేషన్ చేపట్టారు.ఈనెల 3వ తేదీన ఉదయం ఎర్రకోటలో ఒక మతపరమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుధీర్ కుమార్ జైన్ అనే ఒక బిజినెస్‌మెన్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కోసం కొన్ని సామాగ్రిని సుధీర్ కుమార్ జైన్ తీసుకువచ్చారు. ఇందులో రెండు కలశాలు ఉన్నాయి. అందులో ఒకటి 760 గ్రాముల బరువైన బంగారు కలశం ఉంది. ఇక మరో 115 గ్రాముల చిన్న కలశం కూడా ఉంది. ఈ చిన్న కలశాన్ని వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగారు. అయితే పూజ పూర్తి అయ్యేవరకు ఆ కలశాలు అక్కడే ఉన్నాయి.ఆ పూజకు చాలా మంది ప్రముఖులు హాజరయ్యారు. దీంతో పూజ పూర్తి అయిన తర్వాత.. అంతా కొద్దిసేపు పక్కకు వెళ్లిపోయారు. తిరిగి వచ్చేసరికి.. ఆ పూజలో ఉంచిన రెండు విలువైన కలశాలు కనిపించలేదని సుధీర్ కుమార్ జైన్ గుర్తించారు. దీంతో వెంటనే ఎర్రకోట నిర్వాహకులకు కలశాల దొంగతనం గురించి ఫిర్యాదు చేశారు. పూజ అయిపోయిన తర్వాత బయటికి వెళ్లి వచ్చేలోపే ఈ చోరీ జరిగిందని సుధీర్ కుమార్ జైన్ వెల్లడించారు. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులకు సుధీర్ కుమార్ జైన్ ఫిర్యాదు చేశారు.

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in



## భవనం కుప్పకూలి ఇద్దరు మృతి.. శిథిలాల కింద పలువురు..!

జైపూర్–నవభూమి: పురాతన భవనం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు మృతిచెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్ లోని



సుభాష్ చౌక్ఏరియాలో శనివారం తెల్లవారుజామున 1.30 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానిక అధికారులు రెస్క్యూ టీమ్స్‌తో సహా ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు క్షతగాత్రులను వెలికితీసి ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరు చికిత్స పొందుతూ మృతిచెందారు. కూలిపోయిన భవనంలో మొత్తం 19 మంది అద్దెకు ఉంటున్నారని స్థానికులు తెలిపారు. భవనం కూలినప్పుడు అందరూ అందులోనే ఉన్నారా..? ఎవరైనా బయట ఉన్నారా..? అనే వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు. శిథిలాల కింద పలువురు చిక్కుకుని ఉంటారని అనుమానిస్తున్నట్లు తెలిపారు. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.

## “జీఎస్టీ సంస్కరణలు”

జీఎస్టీ సంస్కరణలు గిల్లి ఏడుస్తుంటే బుజ్జగించినట్టే ఉన్నాయని సామాన్యులు అనిపించుకోవడానికి గల కారణం కేంద్ర ప్రభుత్వ వైఖరిలోనే ఉంది. మొదట్లో ప్రజల వినియోగానికి అవసరమైన వస్తువులపై కూడా 5, 12, 18, 28 శాతం అనే నాలుగు రకాల శ్లాబులు విధించినది ఎవరో మరచిపోకూడదు. ఆ శ్లాబుల కింద నలిగి ప్రజలు తమ కొనుగోలు శక్తిని కోల్పోయిన తర్వాత ఇప్పుడు వాటిని తగ్గిస్తున్నామని, రెండు మాత్రమే శ్లాబులు మిగులుస్తున్నామని ఊదరగొడుతూ కేంద్రం పండగ చేసుకోవాలని సూచించడం వాస్తవానికి బెల్లం ముక్క ఇచ్చి పండగ చేసుకోమన్నట్టే అయింది. ఎనిమిదేళ్ల పాటు ప్రజలు అనుభవించిన బాదుడు మరచిపోలేనిది. అప్పుడే వినిపించిన నినాదాలను, పన్నుల కింద నలుగుతున్నామనే ఆర్తనాదాలను కేంద్రం వినిపించుకోలేదు. ఇప్పుడు మాత్రం పన్ను శ్లాబుల సరళీకరణ సంస్కరణలుగా చూపిస్తూ తమ తప్పులను సరిదిద్దుకుంటున్నట్టే ఉంది. జీఎస్టీ వ్యవస్థ ప్రవేశపెట్టినప్పుడు దీని లక్ష్యం దేశమంతటా ఒకే పన్ను వ్యవస్థ ఉండాలి, కాంప్లెక్స్ అయిన పన్ను నిర్మాణం తొలగిపోవాలి, వ్యాపారులకు సౌలభ్యం కలగాలి, వినియోగదారులకు తక్కువ ధరలకు వస్తువులు అందాలి అని చెప్పబడింది. కానీ ఆ అమలు దశలో జీఎస్టీ అనేది వ్యాపారులు, చిన్నతరహా వ్యాపారస్తులు, మధ్యతరగతి కుటుంబాలపై మరింత భారమై మోపబడింది. చిల్లర వస్తువుల నుంచి అత్యవసర ఔషధాల వరకు పన్ను శ్లాబులు అమలు చేసి సామాన్యుడి జేబు ఖాళీ అయ్యేలా చేసింది. క్రమంగా ఈ పన్నుల వసూలులో కేంద్రం రికార్డు స్థాయి ఆదాయాలను పొందింది. కానీ ప్రజల జీవితంలో భారం పెరిగింది. ఇప్పుడు 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇకపై 5 శాతం, 18 శాతం అనే రెండు మాత్రమే శ్లాబులు అమలులోకి రానున్నాయి. ఈ నిర్ణయం సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తోంది. దసరా, దీపావళి పండుగ సీజన్ ముందు ఈ మార్పులు రానున్నాయన్నది గమనార్హం. అంటే పండగల సీజన్‌లో వినియోగం పెరుగుతుందని తెలిసి కేంద్రం ప్రజలలో సానుకూలత తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. కానీ గతంలో జరిగిన అన్యాయాన్ని విస్మరించడం సాధ్యం కాదు. ఎనిమిదేళ్ల పాటు నలిగిన ప్రజలు ఇప్పుడు కొంత ఉపశమనం పొందినా, అది పండగ చేసుకునే స్థాయిలో ఉందా అన్నది ప్రశ్న. ప్రస్తుత విధానంలో 18 శాతం శ్లాబు నుంచే సుమారు 65 శాతం రెవెన్యూ వస్తున్నది. కాబట్టి కొత్తగా 5, 18 శాతం అనే రెండు శ్లాబులు వచ్చినా, కేంద్రానికి వచ్చే ఆదాయం ఎక్కువగా 18 శాతం నుంచే అవుతుంది. పన్ను తగ్గింపులు వాస్తవంగా వినియోగదారులకు చేరుతాయా అన్నది మరో సందేహం. పెన్సిళ్లు, రబ్బరు వంటి చిన్న వస్తువులపై పన్ను తగ్గింపు జరిగినా, నిజానికి వాటిపై అసలు పన్నులే ఉండకూడదు. ఆరోగ్య బీమా, జీవిత బీమాలపై 18 శాతం పన్ను మొత్తం ఎత్తివేయడం సానుకూలమే అయినా, గతంలో అనవసరంగా వేయడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు అనుభవించారని గుర్తు పెట్టుకోవాలి. క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్సకు ఉపయోగించే 33 రకాల ఔషధాలపై పన్నులు ఎత్తివేయడం కూడా ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమే. మరెన్నో అత్యవసర ఔషధాలపై మాత్రం ఇంకా పన్నులు కొనసాగుతుండటం అన్యాయమే. జీఎస్టీ మార్పులు జరిగి వినియోగదారులకు రాయితీ లభించినా, అది చివరకు నిజంగానే ధరల్లో తగ్గింపుగా ప్రతిఫలిస్తుందా అనేది అనుమానాస్పదమే. ఎందుకంటే కంపెనీలు పన్ను తగ్గింపులను వినియోగదారులకు అందించకుండా తమ లాభాలను పెంచుకునే అవకాశమే ఎక్కువ. గతంలో పన్ను తగ్గింపులు జరిగిన సందర్భాల్లో ధరలు తగ్గలేదన్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి. కాబట్టి కేవలం కేంద్ర మంత్రులు కంపెనీలను అభ్యర్థించడం సరిపోదు. పన్ను తగ్గింపులు వినియోగదారులకు తప్పనిసరిగా చేరేలా చూడటానికి పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థ అవసరం. ఇక మరోవైపు ఈ సంస్కరణలు తెస్తున్న సమయంలో ఆర్థిక పరిస్థితులు కూడా ప్రత్యేకమైనవి. అమెరికా సుంకాల వల్ల భారతీయ పరిశ్రమలు, వ్యవసాయం తీవ్రంగా నష్టపోతున్నాయి. ఎగుమతుల సంక్షోభం ఉన్న సమయంలో దేశీయ వినియోగం పెంచడం తప్పనిసరి అవుతుంది. జీఎస్టీ మార్పులతో వినియోగం పెరిగి, జీడీపీకి అదనంగా 100 నుంచి 120 బేసిస్ పాయింట్లు లభిస్తాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ ఇది కూడా ఒక అంచనా మాత్రమే. వాస్తవంలో ఎన్ని ఫలితాలు వస్తాయో అనుభవమే చెబుతుంది. రాష్ట్రాలు మాత్రం వేరే సమస్యను లేవనెత్తుతున్నాయి. కొత్త శ్లాబులు అమలులోకి వస్తే తమకు వచ్చే రెవెన్యూ 3–4 శాతం తగ్గిపోతుందని అంటున్నాయి. ముఖ్యంగా విపక్ష పాలనలో ఉన్న రాష్ట్రాలు కేంద్రాన్ని నిలదీస్తున్నాయి. కానీ కేంద్రం వినియోగం పెరుగుతుందని, ఆ లోటు సర్దుబాటు అవుతుందని సమాధానమిస్తోంది. గత అనుభవం చూస్తే కేంద్రం ఇచ్చిన హామీలు అన్నీ అమలు కాలేదని తెలుస్తుంది. పన్ను వసూలు పెరిగినా, రాష్ట్రాలకు సమయానికి వాటాలు అందక నష్టపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జీఎస్టీ పన్ను వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుంచి సామాన్యులకు ఉపశమనం కలగలేదని చెప్పాలి. వ్యాపారులకు ఆన్‌లైన్ ఫైలింగులు, ఇన్వాయిస్ మ్యాచింగ్ వంటి ప్రక్రియలు భారం అయ్యాయి. చిన్న వ్యాపారులు పన్ను చెల్లింపులలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడే సరళీకరణ చేస్తూ రెండు మాత్రమే శ్లాబులు ఉంచడం వల్ల కొంత ఉపశమనం వచ్చినా, అది అసలు సమస్యకు పరిష్కారం కాదు. అసలు అవసరమైతే ప్రజల వినియోగ వస్తువులపై పన్నులే లేకుండా చేయడం. కానీ అది జరగడం లేదు. పన్ను వ్యవస్థ సరళీకరణ అవసరమే అయినా, అది ఆలస్యంగా, అరకొరగా జరగడం వల్ల ప్రయోజనం సగమే అవుతుంది. జీఎస్టీని నిజంగా ప్రజలకే అనుకూలంగా మలచాలంటే, పన్నుల నిర్మాణాన్ని పూర్తిగా సమీక్షించి, అవసరంలేని చోట పన్నులు తొలగించాలి. వినియోగదారుల ప్రయోజనం ముందు ఉంచాలి. రాష్ట్రాల ఆందోళనలను పక్కన పెట్టక, సమన్వయం కల్పించాలి. లేదంటే జీఎస్టీ వ్యవస్థ ఎప్పటికీ విమర్శల పాలవుతూనే ఉంటుంది. ఇకపై కూడా పన్ను వ్యవస్థలో సవరణలు తప్పవని చెప్పక తప్పదు. ఎందుకంటే ఒకవైపు గ్లోబల్ మార్కెట్ ఒత్తిడి, మరోవైపు దేశీయ ఆర్థిక సంక్షోభం, మూడోవైపు రాజకీయ లెక్కలు %–% ఇవన్నీ కలిసి జీఎస్టీ మార్పులను నిరంతరం తప్పనిసరి చేస్తాయి. కేంద్రం ఆలస్యం చేసి అరకొర ఉపశమనం ఇవ్వడం కంటే, ముందుగానే ప్రజలకు లాభపడేలా నిర్ణయాలు తీసుకుంటే అది నిజమైన సంస్కరణ అవుతుంది. ఇప్పటివరకు జరిగినది మాత్రం దిద్దుబాటు మాత్రమే.


# పేదింటి మహిళలు పిల్లల్ని కనే యంత్రాలా?



పేదింటి మహిళలు పిల్లల్ని కనే యంత్రాలా అనే ప్రశ్న ఈ రోజుల్లో మరింత తీవ్రతరమైంది. అద్దెగర్భం లేదా సరొగసి అనే విధానం వైద్యరంగంలో ఒక విప్లవాత్మక మార్పు. సహజ కారణాల వల్ల సంతానం లేని దంపతులకు ఇది ఒక వరంగా నిలుస్తోంది. కానీ అదే సరొగసి వ్యవస్థ పెట్టుబడిదారీ దోపిడీకి లోనై ఒక వ్యాపార రూపం దాల్చడం బాధాకరం. ఒకవైపు మాతృత్వాన్ని అనుభవించలేని మహిళల వేదన, మరోవైపు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద మహిళల బలహీనతలు కలిసిపోతే సరొగసి వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. దీనివల్ల పేదింటి మహిళలు తమ శరీరాన్ని అద్దెకు ఇచ్చే స్థితికి చేరుకోవడం అనేది సమాజానికి సవాల్‌గానే చెప్పాలి. సరొగసి పద్ధతి ఆవిర్భావాన్ని పరిశీలిస్తే, మానవ జాతి అనాదిగా సంతానానికి ప్రాధాన్యతనిచ్చిన సంగతి మనకు తెలుసు. పిల్లలు లేకపోవడం అనేది చాలామంది దంపతులకు మానసిక వేదన, సామాజిక ఒత్తిడి కలిగించే సమస్య. పూర్వం దత్తత పద్ధతి ఒక పరిష్కారంగా ఉండేది. సైన్స్ అభివృద్ధి చెందడంతో ఐవీఎఫ్, ఐయూఐ వంటి పద్ధతులు వచ్చినా, అవి విఫలమైతే చివరి మార్గం సరొగసి అని భావిస్తున్నారు. ప్రపంచంలో 1980ల నుంచి ఇది విస్తరించి, భారతదేశం కూడా ఈ వ్యాపారానికి కేంద్రంగా మారింది. నిరక్షరాస్యత, పేదరికం, చట్టపరమైన లోపాలు కారణంగా ఇక్కడ సరొగసి పరిశ్రమ విస్తరించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. 2015లో భారత ప్రభుత్వం సరొగసి రెగ్యులేషన్ బిల్లును తెచ్చినా, అది అనేక సవరణలు, చర్చల అనంతరం 2021లో చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం వివాహిత దంపతులకే అద్దెగర్భం హక్కు ఉంది. గర్భాన్ని ఇస్తున్న మహిళ వారికే బంధువై ఉండాలి. వైద్య ఖర్చులు, పోషణ తప్ప మరే ఆర్థిక లావాదేవీలు ఉండకూడదు. ఒకసారి మాత్రమే గర్భాన్ని ఇవ్వాలి. 23–35 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. ఇంత కఠిన నిబంధనలు ఉన్నా, ఆచరణలో మాత్రం ఇవి అమలవడం లేదు. వ్యాపార దాహంతో ఉన్న అనేక ఫెర్టిలిటీ సెంటర్లు ఈ చట్టాలను గాలికొదిలేస్తున్నాయి. డబ్బును చూపించి పేద మహిళలను ఒప్పించి వారిని యంత్రాల్లా వాడుకోవడం, లాభాల కోసం మానవ సంబంధాలను పక్కనబెట్టడం జరుగుతోంది. భారతదేశంలో సంతానలేమితో బాధపడుతున్న వారి శాతం పట్టణాల్లో 15–20 వరకు ఉందని అంచనాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా 2.75 కోట్ల దంపతులు ఈ సమస్యతో ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణలో మాత్రమే ఈ సంఖ్య 25.7 శాతంగా ఉండటం గమనార్హం. ఇంత పెద్ద సంఖ్యలో దంపతులు సంతానం కోసం తపనపడుతుంటే, వారికి సరొగసి ఒక్కటే చివరి ఆశగా కనిపిస్తోంది. ఈ అవసరాన్ని పెట్టుబడిదారులు వ్యాపారంగా మలచడం సహజమే. కానీ ఈ వ్యాపారం స్త్రీల శరీరాన్ని కేవలం డబ్బు సంపాదించే సాధనంగా మలచడం వల్ల అది ఒక సామాజిక అన్యాయం అవుతోంది. గత కొన్నేళ్లుగా దేశంలో సరొగసి కేంద్రాలు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఢిల్లీకన్నా ఎక్కువ ఫెర్టిలిటీ సెంటర్లు కలిగిన నగరంగా మారింది. ఈ సెంటర్లు మొదట ఐవీఎఫ్, ఐయూఐ పద్ధతులను ప్రోత్సహించి, అవి విఫలమైతే చివరికి సరొగసి వైపు మళ్లిస్తాయి. ఒక్కో కేసుకు 20–30 లక్షల రూపాయల వరకు వసూలు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నాయి. కానీ ఈ మొత్తం లో ఎక్కువ భాగం సెంటర్లకే వెళ్తుంది. గర్భాన్ని మోసిన మహిళకు మాత్రం కొద్దిపాటి భాగం మాత్రమే అందుతుంది. కొన్నిసార్లు అది కూడా ఇవ్వకుండా మోసగాళ్లుగా వ్యవహరించిన ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. సరొగసి వ్యాపారం వెనుక మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ దత్తత వంటి అనేక సమస్యలు దాగి ఉన్నాయి. చట్టబద్ధత లేకుండా నడుస్తున్న ఈ కేంద్రాలు పేద మహిళలను మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయి. గర్భాన్ని ఇచ్చిన తర్వాత వారిని వదిలేయడం, ఆరోగ్య సమస్యలు వస్తే పట్టించుకోకపోవడం, కొన్ని సందర్భాల్లో శిశువుకు లోపం ఉంటే దాన్ని వదిలేయడం వంటి అమానుష ఘటనలు చోటుచేసుకున్నాయి. కరీంనగర్, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల్లో ఇలాంటి కేసులు వెలుగులోకి రావడం గమనార్హం. ఇటీవల సృష్టి ఫెర్టిలిటీ కేంద్రంపై వచ్చిన ఆరోపణలు ఈ వ్యాపారం ఎంత విస్తృతంగా ఉందో మరోసారి నిరూపించాయి. సరొగసి చట్టం ఉన్నా దానిని కఠినంగా అమలు చేయకపోతే సమాజంలో అనేక సమస్యలు తలెత్తుతాయి. పేద మహిళలు తమ శరీరాలను అద్దెకు ఇవ్వడానికి బలవంతం చేయబడతారు. కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి. స్త్రీని తల్లిగా కాకుండా కేవలం ఒక గర్భధారణ యంత్రంగా చూడటం మొదలవుతుంది. ఇది లింగ అసమానతను, సామాజిక అన్యాయాన్ని మరింత పెంచుతుంది. భారతదేశం వంటి దేశంలో నిరక్షరాస్యత, పేదరికం, కుల, మత కట్టుబాట్లు ఎక్కువగా ఉండడం వల్ల చిన్న వయసులోనే వివాహాలు జరుగుతాయి. దీంతో చిన్న వయసులోనే పిల్లలను కనడం సహజం అవుతుంది. కానీ అదే సమయంలో ఆరోగ్య సమస్యలు, నిరుపేద స్థితి కారణంగా ఈ మహిళలు సరొగసి కోసం వలలో పడిపోతారు. ఒకవేళ ప్రభుత్వం, మహిళా, శిశు సంక్షేమ శాఖలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, పోలీసులు సమర్థంగా పనిచేయకపోతే ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతుంది. అద్దెగర్భం ఒక వైద్య అద్భుతం. కానీ అది మానవీయతతో మిళితమై ఉండాలి. వైద్య ఖర్చులు, పోషణ తప్ప డబ్బు లావాదేవీలు జరగకూడదనే నిబంధనలను కఠినంగా అమలు చేయాలి. పేద మహిళలను కాపాడే విధంగా చట్టాలను మరింత బలపరచాలి. సెంటర్లపై క్రమం తప్పని తనిఖీలు జరపాలి. సరొగసి పేరిట నడిచే మానవ అక్రమ రవాణా, బాలల వ్యాపారంపై గట్టి చర్యలు తీసుకోవాలి. పెట్టుబడిదారీ వ్యవస్థ లాభాల కోసం మానవ సంబంధాలను, మాతృత్వాన్ని కూడా వాడుకుంటున్న సందర్భంలో సమాజం మెలకువగా ఉండాలి. మానవ సహజ స్వభావాన్ని, కోరికలను లాభాలుగా మార్చుకోవడమే కాకుండా, పేద మహిళల బలహీనతలను దోపిడీ చేయడం అనేది అత్యంత క్రూరమైన దోషం. దీనిని అరికట్టకపోతే భవిష్యత్‌లో సామాజిక, నైతిక, మానసిక సంక్షోభాలు మరింత ముదిరే అవకాశం ఉంది. అందువల్ల, సరొగసి పద్ధతిని పూర్తిగా నిరాకరించడం కాదు, దాన్ని మానవీయ దృక్పథంతో, వైద్య పరిమితులలో ఉంచి అమలు చేయడం సమాజానికి మేలు చేస్తుంది. పేద మహిళలను పిల్లల్ని కనే యంత్రాలుగా కాకుండా, గౌరవంతో జీవించే వ్యక్తులుగా చూడాలంటే ప్రభుత్వమే కాదు, సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాలి.

# తెలుగు భాషా ప్రియులందరికీ ఒక పవిత్ర ఆలయం

**శ్రీకృష్ణ దేవరాయ భాషా నిలయం..**




శ్రీకృష్ణ దేవరాయ భాషా నిలయం తెలుగు భాషా ప్రియులందరికీ ఒక పవిత్ర ఆలయం. ఇది పుస్తకాల సమాహార స్థలం మాత్రమే కాకుండా, తెలుగు సాహిత్యానికి, విద్యార్థులకు, పరిశోధకులకు, పండితులకు ఒక కల్పతరువు లాంటిది. 1901 సెప్టెంబర్ 1న స్థాపించబడిన ఈ గ్రంథాలయం, నేటికీ 125 ఏళ్ల చరిత్రను దాటుకొని తెలుగు విజ్ఞానానికి మార్గదర్శిగా నిలుస్తోంది. ఒక వ్యక్తి జీవితకాలం నూరేళ్లకు పరిమితం అవుతుంది. కానీ ఒక గ్రంథాలయం శతాబ్దాన్ని దాటి, రెండు శతాబ్దాల మధ్యన నిలిచి, భాషా ప్రియులకు అందుబాటులో ఉండటం అరుదైన విషయం. భాగ్యనగరంలో ఉన్న గ్రంథాలయాల్లో ఎన్నో పేర్లు చెప్పవచ్చు. ఉస్మానియా విశ్వవిద్యాల య గ్రంథాలయం, ఆంధ్ర సారస్వత పరిషత్తు గ్రంథాలయం, ఇతర ప్రభుత్వ పుస్తకాలయాలు అన్నీ ఉన్నా, తెలుగు భాషాభిమానుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించినది మాత్రం భాషా నిలయమే. ఎందుకంటే ఇది తెలుగు భాష, తెలుగు పుస్తకాలతో మమేకమైన మొదటి పుస్తకాలయం. గ్రంథాలయోద్యమం ప్రభావం, జాతీయోద్యమం చైతన్యం, తెలుగు పట్ల అభిమాన భావన ఇవన్నీ కలిపి ఈ గ్రంథాలయం పుట్టుకకు దోహదపడ్డాయి. వరంగల్‌లోని రాజరాజనరేంద్ర భాషా నిలయం కూడా ఈ నిలయాన్ని ఆదర్శంగా తీసుకొని ఏర్పడింది. హైదరాబాద్ నగరంలో స్థాపించబడిన మొదటి తెలుగు గ్రంథాలయం ఇదే. భాషా నిలయం ఆవిర్భావం ఒక సామాజిక అవసరానికి ప్రతిస్పందనగా జరిగింది. విద్యార్థులు, పరిశోధకులు, తెలుగు పండితులు పుస్తకాల కొరతతో ఇబ్బందులు పడుతుండగా, ఈ గ్రంథాలయం వారికి ఆధారంగా మారింది. అందుకే ఇది క్రమంగా ఒక భాషా ఉద్యమానికి కేంద్రంగా పరిణమించింది. భాషా నిలయం కేవలం పుస్తకాల నిలయం మాత్రమే కాదు, ఒక సాంస్కృతిక వేదిక కూడా. ఇక్కడ సాహిత్య గోష్ఠులు, కవుల సభలు, విద్యార్థుల సమావేశాలు తరచుగా జరిగాయి. విద్యార్థి దశలోనే ఇక్కడ జ్ఞానార్జన చేసిన అనేకులు తర్వాత ఉపాధ్యాయులుగా, పండితులుగా ఎదిగి, మళ్లీ భాషా నిలయంలో ప్రసంగాలిచ్చే గౌరవాన్ని పొందారు. శ్రీశ్రీ, దాశరథి, ఇతర ప్రముఖ కవులు ఇక్కడి వేదికపైనే ప్రసంగించారు. సాహిత్య సప్తాహాలు, ఉపనిషత్ వింశతి వంటి కార్యక్రమాలు ఇక్కడ జరుగుతూ విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంచాయి. పుస్తకాల పరంగా చూసుకుంటే, భాషా నిలయం ఒక అపార నిధి. నన్నెచోడుని కుమారసంభవం, పాల్కురికి సోమనాథ రచనలు, నాచన సోముడి కవితలు, ప్రబంధ సాహిత్యం వంటి ప్రాచీన గ్రంథాలు ఇక్కడ లభించాయి. భాషా నిలయం లేని పరిస్థితిలో ఇలాంటి పుస్తకాలు పొందడం చాలా కష్టమయ్యేది. అంతేకాకుండా భారతి, ఆంధ్రపత్రిక వంటి పత్రికల సాహిత్య అనుబంధాలన్నీ కూడా ఇక్కడ సంరక్షించబడ్డాయి. ఇవన్నీ పరిశోధకులకు ఒక నిధి. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం దాకా ఇక్కడ కూర్చుని పుస్తకాలు చదివేవారు. బయటికి పుస్తకాలు ఇవ్వకుండా, అక్కడే చదివే విధానం వలన ప్రతి గ్రంథం జాగ్రత్తగా భద్రపరచబడింది. ఆ వాతావరణంలో చదువుతున్నప్పుడు నిజంగానే సరస్వతీ ఆలయంలో కూర్చున్న అనుభూతి కలిగేది. భాషా నిలయం అభివృద్ధి దిశగా సాగడానికి అనేక కర్తవ్యనిష్ఠులు సహకరించారు. మాడపాటి హనుమంతరావు, ఎం.ఎల్. నరసింహారావు వంటి కార్యదర్శులు క్రమశిక్షణతో సంస్థను నడిపారు. ప్రభుత్వ అధికారులలో డాక్టర్ కేవీ రమణాచారి భాషాభిమానంతో, ప్రభుత్వాన్ని ఒప్పించి కొత్త భవన నిర్మాణాన్ని సాధించారు. ఫలితంగా భాషా నిలయం ఆధునిక రూపంలో మూడు నాలుగు అంతస్థుల భవనంలో, కంప్యూటరైజేషన్, డిజిటైజేషన్ సౌకర్యాలతో పాఠక లోకానికి అందుబాటులో ఉంది. ఇది కేవలం పుస్తకాలు నిల్వ చేసే స్థలం మాత్రమే కాకుండా, జ్ఞానం విస్తరించే ఆధునిక వేదికగా మారింది. భాషా నిలయం సాహితీప్రియులకు బహుమతులు ఇస్తూ, పండితులను సత్కరించడం కూడా ఒక సంప్రదాయంగా కొనసాగిస్తోంది. బూర్గుల రామకృష్ణరావు, దాశరథి పేర్లతో బహుమతులు ఇచ్చి, వారి సాహిత్య వారసత్వాన్ని నిలబెట్టింది. భాషా నిలయం అంటే శారదా నిలయం అని పలువురు అంటారు. సుల్తాన్ బజార్ నడిబొడ్డున ఉండటం వలన ఇది ఒక కూడలి లాగా మారింది. జ్ఞానానికి, విజ్ఞానానికి, సాహిత్యానికి కూడలిగా ఉండటం వలన ప్రతి తెలుగు అభిమాని ఇక్కడికి వచ్చి ఒక ప్రత్యేక అనుభూతి పొందుతాడు.

ప్రస్తుతం 125వ వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్న సందర్భంలో భాషా నిలయం చరిత్రను వెనక్కి చూసినప్పుడు ఇది తెలుగు సంస్కృతికి ఒక జీవనాధారం అని అర్థమవుతుంది. ఒక భాష నిలవాలంటే, ఆ భాషలో ఉన్న పుస్తకాలు నిలవాలి. ఆ పుస్తకాలను సమాజానికి అందించే వేదికలు బలంగా ఉండాలి. ఆ కర్తవ్యాన్ని భాషా నిలయం శతాబ్దం దాటేలా నిర్వర్తించింది. భవిష్యత్తులోనూ ఇది తెలుగు భాషాభిమానులకు మార్గదర్శిగా నిలుస్తుందని నమ్మకంగా చెప్పవచ్చు.


ఈరోజు డిజిటల్ యుగంలో జ్ఞానం ఎక్కడైనా లభిస్తున్నదని అనిపించినా, పుస్తకాల వాసన, గ్రంథాలయ వాతావరణం, పాఠకుల మధ్య సంభాషణలే ఒక ప్రత్యేక అనుభూతిని ఇస్తాయి. భాషా నిలయం ఆ అనుభూతిని ఇప్పటికీ కొనసాగిస్తోంది. ఇది ఒక భాషా ఉద్యమానికి ప్రతీక. తెలుగు భాషను ప్రేమించే ప్రతి ఒక్కరికీ ఇది ఒక పవిత్ర స్థలం. 125 ఏళ్ల భాషా నిలయం అనేది కేవలం ఒక గ్రంథాలయం మాత్రమే కాదు, తెలుగు సంస్కృతికి ఒక దీపస్తంభం, భాషాభిమానుల కల్పతరువు.

# క్రీస్తు శిష్యులు

**భక్తి**



గురుశిష్య బంధం ఎంతో ప్రాచీనమైనది. ఏసు క్రీస్తు ప్రధాన శిష్యులు పన్నెండు మంది. వారందరూ ఆయనను విచిత్రంగా కలిసినవారే. ఈ శిష్యులలో శాస్త్రజ్ఞానం కలిగినవారు ఎవరూ లేరు. చేపలు పట్టుకొనేవారు, చెక్క పని చేసుకొనేవారు, పశువుల కాపరులు... ఇలా వివిధ వృత్తులు చేస్తూ జీవించే నిరక్షరాస్యులు వారు. ఇలాంటి శిష్యులను ఏసు ఎంపిక చేసుకోవడం ఆయన అభ్యుదయ భావాలకు సంకేతం. ఈ శిష్యులందరూ ఏసు పట్ల వినయవిధేయతలు ప్రదర్శించినవారే. ఆయన వెంట నడిచినవారే. ఆ పన్నెండుమందిలో చివరివాడు యోహాను. నలుగురు సువార్తికుల్లో (మత్తయి, మార్కు, లూకా, యోహాను) అతనొకరు. ఏసు జీవన రేఖలను, దైవికమైన వ్యక్తిత్వాన్ని తన సువార్తలో పూసగుచ్చినట్టు యోహాను చిత్రీకరించాడు. ఏసు పన్నెండు మంది శిష్యుల్లో పెద్దవాడు పేతురు. అతణ్ణి తన సందేశ ప్రచారయాత్రకు సారథిగా ఏసు నియమించాడు. “నీవు రాయిలాంటి గట్టివాడివి. నీ మీద ఈ నా సంఘాన్ని నిర్మిస్తాను. దాన్ని నడిపించు” అంటూ బాధ్యతను అప్పగించాడు. ఇక యూదా ఇస్కరియోతు అనే శిష్యుడు ఏసును రోమన్ సైనికులకు పట్టి ఇచ్చాడు. ఏసు మరణానికి హేతువయ్యాడు. తోమాస్ అనే శిష్యుడు మన భారతదేశానికి వచ్చి, క్రీస్తు గురించి బోధించాడు. ఏసును ఆయన శిష్యులు ‘బోధకుడా’ అని పిలిచేవారు. గురువుగా సంబోధించేవారు. గురు శిష్య బంధం అంటే గ్రంథాల్లోని పాఠాలు వల్లించడం మాత్రమే కాదని, పరిస్థితులు, మనస్తత్వాల పట్ల అవగాహన ముఖ్యమనీ వారు చాటారు. క్రీస్తు పట్ల ఆరాధనా భావం, భక్తిభావం వారికి ఉండేది. ఎందుకంటే... వారి కళ్ళముందే ఆయన అద్భుతాలు చేశాడు. దివ్య రూపం ధరించాడు. ఎన్నో హితవులు బోధించాడు. ఆ శిష్యుల వ్యక్తిత్వాలను మలిచాడు. వారు కూడా అద్భుతాలు చేసేలా తీర్చిదిద్దాడు. ఏసు ఆదేశం ప్రకారం ఆ శిష్యులు గ్రామాలు గ్రామాలు నడిచారు. ఆకలిని, దప్పికను ఓర్చుకున్నారు. ప్రజలతో బంధాన్ని పెంచుకున్నారు. ఆయన సందేశాన్ని లోకమంతటా వినిపించారు. అశేష ప్రజలు ఆయన మార్గాన్ని అనుసరించేలా చేశారు.



# టారిఫ్ బాధిత పరిశ్రమలకు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అడ్డగోలు సుంకాలతో ఇబ్బందులు పడుతున్న భారత పరిశ్రమలు, ఎగుమతి దారులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం యోచిస్తున్నట్టు సమాచారం. ఎగుమతులపై ఆధారపడిన సంస్థలకు సులువుగా రుణాలు, మూల ధనం అందేలా చూడటం, కొత్త మార్కెట్లను అన్వేషించుకునేందుకు తోడ్పడటం వంటి చర్యలు చేపట్టనున్నట్టు తెలిసింది. కరోనా సమయంలో కుదేలైన చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు రూ.20 లక్షల కోట్లతో ఇచ్చిన రిలీఫ్ ప్యాకేజీ తరహాలో ఈ ప్యాకేజీ ఇవ్వనున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. సుంకాల దెబ్బకు ఎగుమతులు తగ్గిన సంస్థలు మూతపడకూడదని, ఉద్యోగాలేవీ పోకుండా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 50శాతం సుంకాలు విధించడంతో.. మన దేశం నుంచి అమెరికాకు చేసే ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. ముఖ్యంగా వస్త్రాలు, పాదరక్షలు, రసాయనాలు, యంత్ర పరికరాలు, రొయ్యలు, రత్నాలు-ఆభరణాల రంగాల పరిశ్రమలకు దెబ్బతగిలింది. కాగా, క్రెమ్లిన్‌కు భారత్ శుద్ధి కేంద్రంగా ఉపయోగపడుతోందంటూ ట్రంప్ వాణిజ్య సలహాదారు నవారో ఇటీవల చేసిన వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది.

నవారో వ్యాఖ్యలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి జైస్వాల్ చెప్పారు. అమెరికాతో సంబంధాలు తమకెంతో ముఖ్యమని, రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయన్నారు.

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
ఆదివారం
07 । సెప్టెంబర్ ।

## కోతుల దారుణం.. 2 నెలల చిన్నారిని ఎత్తుకెళ్లి..



**సీతాపూర్ -నవభూమి:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత విషాదకరమైన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. కోతులు దారుణానికి ఒడిగట్టాయి. 2 నెలల పసికందును ఎత్తుకెళ్లి నీటి డ్రమ్ములో పడేశాయి. దీంతో ఆ చిన్నారి చనిపోయింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. సీతాపూర్ జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన ఓ మహిళ రెండు నెలల క్రితం డెలివరీ అయింది. చూడ చక్కనైన ఆడపిల్ల పుట్టింది. నిన్న మధ్యాహ్నం పాపను ఇంట్లో పడుకోబెట్టి తల్లి బయటకు వెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేరు. పసికందు ఊయలలో నిద్రపోతూ ఉంది. కొన్ని కోతులు ఇంట్లోకి ప్రవేశించాయి. ఓ కోతి నిద్రపోతున్న పాపను పట్టుకుని బయటకు వచ్చింది. నేరుగా మేడపైకి ఎక్కింది. మేడపైన నీటితో నిండి ఉన్న డ్రమ్ములో పాపను పడేసి వెళ్లిపోయింది. పాప నీటిలో మునిగిపోతూ గట్టిగా ఏడవసాగింది. ఇంటికి తిరిగి వచ్చిన తల్లి పాప ఇంట్లో లేకపోవటం గమనించింది. పాప కోసం వెతకసాగింది. ఇంటి పైనుంచి పాప ఏడుపు వినిపించటంతో పైకి వెళ్లింది. నీటి డ్రమ్ములో ఉన్న పాపను బయటకు తీసింది. వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లింది. చిన్నారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు తేల్చారు. కన్నబిడ్డ చనిపోవటంతో ఆ తల్లి గుండెలు అవిసేలా ఏడ్చింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో కోతుల బెడద చాలా ఎక్కువగా ఉందని, ప్రతీ రోజూ కోతులు మనుషులపై దాడి చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఫారెస్ట్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకుని కోతుల బెడద నుంచి తమను కాపాడాలని కోరుతున్నారు.

## రైలులో పాప.. ఆస్పత్రిలో బాబు



**ఆముదాలవలస -నవభూమి:** రైలు ప్రయాణంలో ఉన్న ఓ తల్లి.. ఒక బిడ్డను రైలులో, మరో బిడ్డను ఆస్పత్రిలో ప్రసవించింది. ఇచ్ఛాపురం స్టేషన్లో జి.భూలక్ష్మి అనే గర్భిణి.. భర్త జానకిరాంతో కలిసి విశాఖ వెళ్లేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఏసీ కోచ్ బీ-2లో ఎక్కారు. మార్గమధ్యంలో ఆమెకు నొప్పులు రావడంతో ఆమదాలవలస రైల్వేస్టేషన్‌లోని ఆర్పీఎఫ్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. రైలును స్టేషన్‌లో నిలపగా, రైల్వే డాక్టర్ కీర్తి వచ్చి గర్భిణి రైలులో ఉండగానే, ఆమె గర్భంలో ఇద్దరు బిడ్డలు ఉన్నట్లు నిర్ధారించి ప్రసవం చేశారు. ఒక శిశువు (ఆడబిడ్డ) జన్మించగా, మరో శిశువు ప్రసవం కష్టం కావడంతో రాగోలు జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలను ఐసీయూలో ఉంచినట్లు సమాచారం అందిందని ఆర్పీఎఫ్ ఎస్ఐ అరుణ తెలిపారు.

## పత్తి తీతలో ప్రకాశ్‌రావు కూలీ నం.1



**పిడుగురాళ్ల-నవభూమి:** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జూలకల్లుకు చెందిన ఇనుముక్కల ప్రకాశ్‌రావు (43) ఒక వ్యవసాయ కూలీ. పత్తి తీతలో చుట్టుపక్కల గ్రామాల్లో ఆయన్ను మించినవారు లేరనడంలో అతిశయోక్తి లేదు! ప్రస్తుత పనుల్లో ఇతర కూలీలు రోజుకు 60-70 కేజీల వరకు పత్తిని తీస్తుంటే.. ప్రకాశ్‌రావు మాత్రం 150 కేజీల వరకు తీస్తూ శభాష్ అనిపించుకున్నారు. కేజీకి రూ.12 చొప్పున రోజుకు కూలి రూ.1,500 నుంచి రూ.1,800 సంపాదిస్తున్నారు. కుటుంబ పరిస్థితుల కారణంగా చదువు కొనసాగించలేకపోయానని, ఆ కష్టం తన బిడ్డలు పడకూడదనే ఉద్దేశంతో.. కూలీ పనుల్లో ఎక్కువ కష్టపడుతున్నానని చెబుతున్నారు. తనకు ముగ్గురు కుమార్తెలని, పెద్దమ్మాయి సివిల్స్‌కు ప్రిపేర్ అవుతుండగా.. రెండో అమ్మాయి ఇంటర్ రెండో సంవత్సరం, మూడో అమ్మాయి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోందని తెలిపారు.

## జాతీయ చదరంగం చాంపియన్‌షిప్ లోగో ఆవిష్కరణ



**గుంటూరు-నవభూమి:** ఈ నెల 20 నుంచి అక్టోబరు 1 వరకు గుంటూరులోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 62వ జాతీయ చదరంగం చాంపియన్‌షిప్-2025 లోగోని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ ఆవిష్కరించారు. శుక్రవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, విశ్రాంత న్యాయమూర్తి డీవీవీఎస్ సోమయాజులు, డీఎసఎన్ఎల్‌యూ ఉపకులపతి ఆచార్య డాక్టర్ డి.సూర్యప్రకాశరావు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అడుసుమిల్లి సురేష్, సెక్రటరీ కె.జగదీష్, ముఖ్య సలహాదారు కేవీవీ శర్మ పాల్గొన్నారు. ఈ చాంపియన్‌షిపలో దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన గ్రాండ్, ఇంటర్నేషనల్ మాస్టర్స్ పోటీపడనున్నారు. మహిళల గ్రాండ్ మాస్టర్లు, ఇంటర్నేషనల్ మాస్టర్లు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించనుండటంతో ఇదొక హై ప్రొఫైల్ టోర్నమెంట్‌గా మారనుంది.

# మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసు: 790 పేజీల ఛార్జిషీట్ దాఖలు, అందులో ఏముందంటే?



**గౌహతి-నవభూమి:** మేఘాలయలో జరిగిన హై-ప్రొఫైల్ హనీమూన్ హత్య కేసులో మేఘాలయ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) 790 పేజీల భారీ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఇండోర్‌కు చెందిన వ్యాపారవేత్త రాజా రఘువంశీ హత్యకు సంబంధించి ఆయన భార్య సోనమ్ రఘువంశీతో పాటు ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహ్ సహ మరో ముగ్గురిపై పోలీసులు అభియోగాలు మోపారు. శుక్రవారం సాయంత్రం కోర్టులో ఈ ఛార్జిషీట్‌ను సమర్పించారు. ఈ దారుణమైన హత్య వెనుక ప్రధాన సూత్రధారులుగా రాజా రఘువంశీ భార్య సోనమ్ రఘువంశీ, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహ్ ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వీరితో పాటు ఆకాష్ రాజ్‌పుత్, ఆనంద్ కుర్మీ, విశాల్ సింగ్ చౌహాన్ అనే మరో ముగ్గురి పేర్లను కూడా ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈ ఐదుగురు నిందితులపై హత్య , సాక్ష్యాలను ధ్వంసం చేయడం, నేరపూరిత కుట్ర వంటి అభియోగాలను నమోదు చేశారు. ప్రస్తుతం వీరందరూ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. పోలీసులు త్వరలో మరో ముగ్గురిపై సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి, దాచి పెట్టడానికి సహకరించిన ప్రాపర్టీ డీలర్ సిలోమ్ జేమ్స్, భవన యజమాని లోకేంద్ర తోమర్, సెక్యూరిటీ గార్డ్ బల్బీర్ అహిర్వార్‌లను ఈ ఛార్జిషీట్‌లో చేర్చనున్నారు. ముఖ్యంగా ఈ కేసు ఛార్జిషీట్‌లో అన్ని కోణాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఇందులో సాక్ష్యాల సేకరణ, నిందితుల కాల్ డేటా రికార్డులు, వారి మధ్య జరిగిన సంభాషణలు, ఈ నేరానికి దారితీసిన పరిస్థితులను విపులంగా పొందుపరిచారు. ఈ కేసు విచారణ త్వరలో ప్రారంభం కానుంది.

**అసలేం జరిగిందంటే..?**

ఇండోర్‌కు చెందిన వ్యాపారవేత్త రాజా రఘువంశీ.. సోనమ్ రఘువంశీని మే 11వ తేదీన వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వారిద్దరూ హనీమూన్ కోసం మే 20న అస్సాంలోని గౌహతి మీదుగా మేఘాలయకు వెళ్లారు. అయితే మే 23న తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలో ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఈ జంట కనిపించకుండా పోయినట్లు మొదటగా వార్తలు వచ్చాయి. దీనిపై స్థానిక అధికారులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. అయితే జూన్ 2న రాజా రఘువంశీ మృతదేహం లభ్యమైంది. తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలోని సోహ్రా ప్రాంతంలోని ఒక జలపాతం దగ్గర లోతైన లోయలో కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. మరోవైపు కనిపించకుండా పోయిన రాజా రఘువంశీ భార్య సోనమ్ రఘువంశీ.. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో అనుమానాస్పద స్థితిలో కనిపించింది. తననెవరో కిడ్నాప్ చేశారని చెబుతూ పోలీసుల వద్దకు వెళ్లగా.. ఆమె తీరులో తేడాలను గుర్తించిన పోలీసులు లోతుగా విచారించారు. ఈక్రమంలోనే ఆమె చేసిన అసలు బాగోతం బయటకు వచ్చింది. ముఖ్యంగా భార్య, ఆమె ప్రియుడే ఈ హత్యకు ప్రధాన కారకులని పోలీసులు నిర్ధారించారు. ఆ తర్వాత ఒకరొకరిగా మొత్తంగా ఐదుగురిని అరెస్ట్ చేశారు.

## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. అమెరికా పర్యటనకు ప్రధాని దూరం, ఇటీవలే చైనాలో మోదీ పర్యటన



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లతో రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ సుంకాలతో రెచ్చిపోతున్నారు. అదే సమయంలో భారత్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. తమ దేశ ప్రయోజనాల కోసం.. ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తామని తేల్చి చెబుతోంది. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులను నిలిపివేయాలని ట్రంప్ చేస్తున్న హెచ్చరికలను ఏ మాత్రం పట్టించుకోని భారత్.. చమురు కొనుగోళ్లను సాగిస్తోంది. దీంతో భారత్, అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతినగా.. మళ్లీ ఇటీవలె ట్రంప్ తన మాట మార్చారు. భారత్ తమకు మిత్రదేశమని పేర్కొనడం గమనార్హం. అయితే చైనా వేదికగా జరిగిన ఎస్‌సీఓ సదస్సు సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశం తర్వాత ట్రంప్ తన వైఖరి మార్చుకోవడం గమనార్హం. అయితే చైనాలో పర్యటించిన ప్రధాని మోదీ .. అమెరికా పర్యటనకు దూరం కావడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. సెప్టెంబరు 9వ తేదీ నుంచి అమెరికాలో 80వ ఐక్యరాజ్యసమితి అసెంబ్లీ సెషన్ ప్రారంభం కానుంది. ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య దేశాల ప్రతినిధుల హై లెవల్ సమావేశాలు జరగనున్నాయి. మొదట బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో ఈ సమావేశాలు మొదలు కానున్నాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడనున్నారు. దీనికి సంబంధించి తాజాగా ఐక్యరాజ్యసమితి షెడ్యూల్ విడుదల చేసింది. ట్రంప్ తర్వాత భారత మంత్రి ప్రసంగం ఉంటుందని ఆ షెడ్యూల్‌లో ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. దీన్ని బట్టి చూస్తుంటే.. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు ప్రధాని మోదీ హాజరు కావడం లేదని అర్థం అవుతోంది. ఇక ప్రధాని మోదీ స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు విడుదల చేసిందే ఫైనల్ షెడ్యూల్ కాదని ఐక్యరాజ్యసమితి తెలిపింది. ఈనెల 23వ తేదీన ప్రారంభం కానున్న సమావేశాలకు ముందు మరికొన్ని మార్పులు చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. చైనా, ఇజ్రాయెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల అధినేతలు కూడా ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొని మాట్లాడనున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఎన్నికైన తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికాలో పర్యటించిన ప్రధాని మోదీ.. ఆయనతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అయితే రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందంటూ పేర్కొన్న ట్రంప్.. ఇటీవల 50 శాతం సుంకాలను విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో భారత్, అమెరికా దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇలాంటి సమయంలో అమెరికాలో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సమావేశాలకు ప్రధాని మోదీ దూరం అవుతారనే వార్తలు రావడం గమనార్హం. అయితే ఇటీవల 7 ఏళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం విశేషం.

## గ్రిల్ చికెన్‌లో 'లెగ్ పీస్' వడ్డించని హొటల్‌కు జరిమానా



**చెన్నై- నవభూమి:** గ్రిల్ చికెన్‌లో 'లెగ్ పీస్' లేకుండా వడ్డించిన ఓ హొటల్ యాజమాన్యానికి వినియోగదారుల ఫోరం రూ.10 వేల జరిమానా విధించింది. కేసు ఖర్చులకు మరో రూ.5వేలు కలిపి మొత్తం రూ.15వేలను వినియోగదారునికి చెల్లించాలని ఆదేశించింది. కోయంబత్తూరుకు చెందిన క్రిస్టోఫర్ ఎడిసన్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి స్థానికంగా ఉన్న ఓ బిర్యానీ హొటల్‌కు గత జనవరి 14న కలిసి వెళ్లాడు. తందూరి చికెన్, గ్రిల్ చికెన్ ఆర్డరు చేశాడు. గ్రిల్ చికెన్‌లో లెగ్‌పీస్ లేకపోవడంతో హొటల్ సిబ్బందిని ప్రశ్నించాడు. అయితే వారు అతడిని బెదిరించారు. కుటుంబ సభ్యుల ఎదుట జరిగిన ఈ బెదిరింపుతో తాను మానసిక క్షోభ అనుభవించానని అతడు ఫోరంలో ఆ వెంటనే ఫిర్యాదు చేశాడు. హొటల్ బిల్ రూ.1,196 అయిందని, ఆ మొత్తంతో పాటు తన మానసిక క్షోభకు నష్టపరిహారం ఇప్పించాలని అభ్యర్థించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఫోరం.. హొటల్ యాజమాన్యానికి రూ.10 వేల జరిమానా విధించింది. కేసు ఖర్చులకు మరో రూ.5 వేలు కలిపి మొత్తం రూ.15 వేలు ఇవ్వాలని ఆదేశించింది.

## జీఎస్టీ తగ్గింపు లబ్ధి కచ్చితంగా ప్రజలకు అందాల్సిందే

**న్యూఢిల్లీ-నవభూమి:** జీఎస్టీ హేతుబద్ధీకరణ ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా అందించాల్సిందేనని, ఈ అంశంపై నిఘా పెడతామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. వివిధ రకాల వస్తువులపై తగ్గిన పన్నుల ప్రకారం వాటి ధరలను తగ్గిస్తామని పరిశ్రమవర్గాలు తనకు హామీ ఇచ్చాయని తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 50% సుంకాలు విధించడంతోనే మోదీ సర్కారు జీఎస్టీ సంస్కరణల నిర్ణయం తీసుకుందన్న వ్యాఖ్యలను గోయల్ తిరస్కరించారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, కార్యదర్శులు, కేంద్ర ఆర్థిక మంత్రి ఏడాదిపాటు సంప్రదింపులు జరిపాక ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. ఏదో దేశం తీసుకున్న నిర్ణయానికి, జీఎస్టీ హేతుబద్ధీకరణకు సం బంధం లేదన్నారు. కాగా పన్నుల తగ్గింపు ఫలాలు వినియోగదారులకు పూర్తిస్థాయిలో అందాల్సిందేనని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిఘా పెడుతుందని గోయల్ తెలిపారు. రాష్ట్రాలూ తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. కాంగ్రెస్‌పాలిత కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు జీఎస్టీమండలి సమావేశంలో అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించాయని, చివరికి ఏకాభిప్రాయంతోనే జీఎస్టీ తగ్గింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# ఎంత గొప్ప వారు సార్.. పని వాళ్లకి

## ఒక్కొక్కరికి రూ.80 లక్షల విలువైన ఇల్లు గిఫ్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** పని వాళ్లంటే చాలా మందికి చిన్న చూపు ఉంటుంది. డబ్బులు ఇస్తున్నాం పని చేస్తున్నారు.. అంతే వారి గురించి మనకేందుకు అనే ఫీలవుతారు. నెల నాడు జీతం డబ్బులు ఇచ్చామా.. అంతే. చాలా కొద్ది మంది మాత్రమే పని వారిని కూడా తమ కుటుంబ సభ్యుల్లా భావిస్తారు. వారి బాగోగులు చూసుకుంటారు. తమ దగ్గర పని చేసే వారి పిల్లల కోసం, వారి భవిష్యత్తు కోసం కూడా ఆలోచిస్తారు. వారి చదువుకు అసరమైన సాయం చేస్తారు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే వ్యక్తి మరో అడుగు ముందుకు వేసి.. పని వారికి అన్ని సౌకర్యాలు కల్పించడమే కాక.. ఏకంగా తన దగ్గర పని చేసేవారికి లక్షల రూపాయల విలువైన ఇల్లు కట్టించి ఇచ్చారు. ఆ వివరాలు..ఈ సంఘటన చెన్నైలో వెలుగు చూసింది. ఇంత గొప్ప మనసు చాటుకున్న ఆ వ్యక్తి పేరు బాలగురుసామి. ఆయన చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి. ప్రారంభం నుంచి కూడా పని వారి పట్ల అమితమైన ఆదరణ చూపే బాలగురుసామి.. వారి పిల్లల భవిష్యత్తు కోసం కూడా డబ్బులు ఖర్చు చేశారు. పని వారి పిల్లలను కూడా సొంత బిడ్డల్లా భావించి చదివించారు. వారికి అవసరమైన వైద్య ఖర్చులు కూడా ఆయనే భరిస్తారు. పెద్దయ్యాక వారికి మంచి సంబంధం చూసి వివాహం చేశారు. ఆఖరికి వారికి ఇల్లు నిర్మించి ఇచ్చి.. వారినో ఇంటి వారిని చేశారు.

తాజాగా బాలగురుసామి.. కోయంబత్తూరులోని తన ఇంట్లో పనిచేస్తున్న భువనేశ్వరన్, ప్రభావతి, భాగ్య, కృష్ణవేణిలకు వేర్వేరుగా ఇళ్లు నిర్మించి వారికి అందజేశారు. ఇల్లు అంటే అదేమి ఏదో సాదా సీదా ఇల్లు కాదు. సుమారు మూడు సెంట్ల భూమిలో.. రెండు బెడ్రూమ్‌లతో నిర్మించారు. ఒక్కో ఇంటి నిర్మాణం ఖరీదు రూ.80 లక్షలు. అయినా ఇలా పని వారి పట్ల మంచి మనసు చూపడం ఆయనకు కొత్తేం కాదు. కోయంబత్తూరులో ఉపకులపతిగా పని చేయడానికన్నా ముందు ఆయన బెంగళూరులో వర్క్ చేసేవారు. ఆ సమయంలో కూడా తన వద్ద పని చేసే ఇద్దరికి ఇలానే ఇళ్లు నిర్మించి ఇచ్చి మంచి మనసు చాటుకున్నారు. ఇప్పుడు ఏకంగా పని వారికి రూ.80 లక్షల ఇంటిని నిర్మించి వారికి బహుమతిగా ఇచ్చి పనివారిని లక్షాధికారులను చేశారు. దీని గురించి బాలగురుసామిని ప్రశ్నిస్తే.. తానేం గొప్ప పని చేయలేదన్నట్లు వినమ్రంగా స్పందించారు. పైగా మనల్ని బాగా చూసుకునేవారిని మనమూ బాగా చూసోవాలి కదా. నా దగ్గర వారికి సాయపడే ఆర్థిక స్థోమత ఉంది.. అందుకే వారికి సాయం చేశాను అన్నారు. ఇక బాలగురుసామి మంచి మనసు తెలిసిన ప్రతి ఒక్కరు ఆయనను ప్రశంసిస్తున్నారు. మీలా కొందరు ఆలోచించినా సమాజంలో పేద, ధనిక తారతమ్యాలు ఉండవు అంటున్నారు.

## కేరళ యూట్యూబర్ మునాఫకు సిట్ నోటీసు




**బెంగళూరు - నవభూమి:** ధర్మస్థల కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు కేరళకు చెందిన యూట్యూబర్ మునాఫకు నోటీసులు జారీ చేశారు. ఈ ఏడాది జూలై 11న ధర్మస్థల అటవీప్రాంతం నుంచి ఓ పుర్రెను తీసుకొస్తున్న వీడియోనూ మునాఫ్ తన యూట్యూబ్ చానెల్‌లో పోస్టు చేశారు. ఈ వీడియోలో మాజీ పారిశుధ్య కార్మికుడు చన్నయ్య ఓ కత్తితో పుర్రెను ఎత్తుకొస్తున్న దృశ్యాలు ఉన్నాయి. కాగా, ఇదంతా కల్పితమని, అటవీ ప్రాంతంలో పుర్రె లభించలేదని చన్నయ్య సిట్ ఎదుట తెలిపారు. జయంత్, గిరీశ్ ఇచ్చిన పుర్రెను కత్తితో తీసుకొచ్చానని వివరించారు.

దీంతో కుట్రలో మునాఫ్ పాత్ర గురించి తెలుసుకునేందుకు విచారణకు రావాలని సిట్ నోటీసులు జారీ చేసింది. ధర్మస్థల వివాదానికి సూత్రధారులుగా భావిస్తున్న జయంత్, గిరీశ్ మట్టణ్ణవర్, అభిషేక్‌ను సిట్ శుక్రవారం విచారించింది.

వారిని సిట్ కార్యాలయానికి పిలిపించి, వేర్వేరుగా సుదీర్ఘ సమయంపాటు విచారించారు. మరోవైపు మండ్యకు చెందిన 'గోల్డెన్ కన్నడిగ' యూట్యూబర్ సుమంత్ బాంబు పేల్చారు. ధర్మస్థల వివాదంపై యూట్యూబ్‌లో పోస్టు పెట్టాలని 'యునైటెడ్ మీడియా' యూట్యూబర్ అభిషేక్ తనకు సూచించారని సుమంత్ తెలిపారు. పోస్టు పెడితే ఫండింగ్ సాధ్యమవుతుందని అభిషేక్ చెప్పారని అన్నారు. ఫండింగ్ చేసేవారు ఎవరని అడిగానని, మహేశ్ తిమరోడి, గిరీశ్ మట్టణ్ణవర్ తమ బాస్‌లని, అంతా వారే చూసుకుంటారని ఆయన తెలిపారని అన్నారు.

# ముంబయి బాంబు బెదిరింపుల కేసులో షాకింగ్ ట్విస్ట్..

## జ్యోతిష్కుడే ఇదంతా చేశాడట, ఎందుకంటే?



**చెన్నై- నవభూమి:** గణేష్ నిమర్జనం వేడుకలకు ఒక్క రోజు ముందు అంటే శుక్రవారం రోజు ముంబయి నగరం మొత్తం ఒక్కసారిగా ఉగ్రవాద భయంతో వణికిపోయింది. నగర ట్రాఫిక్ పోలీసుల అధికారిక వాట్సాప్ నంబర్‌కు శుక్రవారం రోజు మధ్యాహ్నం ఓ భయంకరమైన సందేశం వచ్చింది. అందులో.. 34 మానవ బాంబులతో ఉగ్రవాదులు నగరాన్ని పేల్చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలోనే ఇవన్నీ నకిలీ బెదిరింపులుగా అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఇదంతా చేసింది ఓ 51 ఏళ్ల జ్యోతిష్యుడు అని తెలుసుకుని ఆశ్చర్యపోయారు. ఇక ఇలా అతడు చేయడం వెనుక కారణం తెలుసుకుని అయితే ముక్కున వేలేసుకున్నారు. మరి అదేంటో మనం ఇప్పుడు తెలుసుకుందామా..? ముంబయి ట్రాఫిక్ పోలీసులకు శుక్రవారం రోజు వచ్చిన ఆ సందేశంలో.. నగరంలో 34 మానవ బాంబులు ఉన్నాయని, 14 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు భారతదేశంలోకి ప్రవేశించారని ఉంది. అంతేకాకుండా 400 కిలోల ఆర్‌డీఎక్స్‌తో పేలుళ్లు జరగవచ్చని కూడా ఆ సందేశంలో హెచ్చరించారు. 'లష్కరే జిహాది' అనే పేరుతో ఈ బెదిరింపు సందేశం వచ్చింది. అయితే గణేష్ నిమర్జనం వేడుకలకు ఒక్కరోజు ముందు ఈ బెదిరింపు రావడంతో పోలీసులు ముంబైని అప్రమత్తం చేసి.. నిమర్జనం మార్గాలలో భద్రతను పెంచారు. మరోవైపు పోలీసులు ఈ సందేశాన్ని ఎవరు, ఎందుకు పంపారో తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ముఖ్యంగా సైబర్ ట్రాకింగ్ ద్వారా కొన్ని గంటల్లోనే సందేశాలు పంపిన వ్యక్తిని గుర్తించారు. అతడి లొకేషన్ తెలుసుకుని వెళ్లి మరీ అరెస్ట్ చేశారు. అలాగే అతడి వద్ద నుంచి ఏడు మొబైల్ ఫోన్లు, మూడు సిమ్ కార్డులు, ఆరు మెమోరీ కార్డు హోల్డర్లు, రెండు డిజిటల్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఆపై విచారణ జరపగా.. విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా ఈ నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి పేరు అశ్వినీ కుమార్ అని పోలీసులు తెలిపారు. అతడి వయసు 51 ఏళ్లు కాగా.. ఇతడు బీహార్‌లో పాటలీపుత్రకు చెందిన వాడని వెల్లడించారు. అలాగే ఇతను గత ఐదేళ్లుగా నోయిడాలో నివసిస్తున్నట్లు చెప్పారు.

అంతేకాకుండా అతడు ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడడం వెనుక పెద్ద కారణమే ఉందన్నారు. ముఖ్యంగా తన స్నేహితుడు ఫిరోజ్‌ను ఇరికించేందుకే ఈ సందేశాలు పంపినట్లు అశ్వినీ కుమార్ అంగీకరించాడని అన్నారు. 2023లో ఫిరోజ్ పాట్నాలోని ఫుల్‌వారి షరీఫ్‌లో అశ్వినిపై ఒక కేసు పెట్టగా.. దీంతో అశ్వినీ మూడు నెలల పాటు జైలులో గడపాల్సి వచ్చిందన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని నిశ్చయించుకున్న అశ్వినీ.. ఫిరోజ్‌ను ఇరికించడానికి అతడి పేరిట ఉగ్రవాద బెదిరింపు సందేశాన్ని పంపాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈక్రమంలోనే శుక్రవారం రోజ సందేశాలు పంపాడని తెలిపారు.



# పిల్లల జ్ఞాపకశక్తి కోసం





కొంతమంది పిల్లలు ఎంత బాగా చదివినప్పటికీ మరుసటిరోజే అన్నీ మర్చిపోతుంటారు. అలాకాకుండా పిల్లల జ్ఞాపకశక్తిని పెంచడానికి తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం...మెదడు సమర్థవంతంగా పనిచేయాలంటే శరీరానికి విశ్రాంతి, నిద్ర అత్యవసరం. పిల్లలు రోజుకు కనీసం ఎనిమిది నుంచి పది గంటల వరకు హాయిగా నిద్రపోవాలి. అప్పుడే వారిలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. టీవీ, మొబైల్, ల్యాప్‌టాపల వాడకంపై పరిమితులు విధించి పిల్లలు సమయానుసారం నిద్రించేలా చూసుకోవాలి.కొంతమంది పిల్లలు ఉదయం పూట అల్పాహారం తీసుకోకుండా పాలు తాగకుండా బడికి బయలుదేరుతుంటారు. ఇది అంత మంచి పద్ధతి కాదు. తృణధాన్యాలతో తయారుచేసిన ఆహారపదార్థాలు, తేలికగా జీర్ణమయ్యే వంటకాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ లాంటివాటిని పిల్లలకు అల్పాహారంగా తినిపించాలి. దీనివల్ల మెదడుకు పోషకాలు, శక్తి చేకూరుతాయి. బడిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను పిల్లలు చక్కగా అర్థం చేసుకుని తేలికగా గుర్తుపెట్టుకోగల్గుతారు.పిల్లలతో చదరంగం, క్యారమ్స్, మెమరీ కార్డ్ లాంటి ఆటలు ఆడించాలి. పజిల్స్ సాల్వ్ చేయడం, సుడోకు లాంటి పదబంధాలను పూరించడం అలవాటు చేయాలి. వీటివల్ల మెదడుకు తగినంత వ్యాయామం లభిస్తుంది. దీంతో పిల్లలకు ఆలోచన సామర్థ్యం, జ్ఞాపకశక్తి చక్కగా పెరుగుతాయి.

# కాల్‌నాగుల కాటు పడొద్దంటే..



ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..

**స్మార్ట్‌ఫోన్**

మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

**ఎలా జాగ్రత్తపడాలి?**

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

**వీటి సాయం తీసుకోండి**

నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సంచార్ సాథి : https://sancharsaathi.gov.in/sfc/

%నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/

ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.

స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/

వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.

రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN): https://sancharsaathi.gov. in/InternationalCall/

భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్ కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు %https://www.endnow foundation.org/how-to-report-on-social-media%/ సైట్‌ని చూడొచ్చు.


**నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?**

ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు ०91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.

మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.

ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!

స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.






# లాంగ్ గౌన్లు..క్రాప్ టాప్‌లు!





ప్రపంచం కుగ్రామం అయింది.. ఫ్యాషన్ అంతా ఒక్కటైపోయింది.. అందుకే మనదగ్గర వెస్ట్రన్ వేర్ సర్వసాధారణమైపోయింది.. ఇండోవెస్ట్రన్ ?స్టైల్‌లో ఉండే లాంగ్ గౌన్లు.. కాస్త మోడ్రన్ టచ్‌తో ఉండే లెహంగా, క్రాప్ టాప్‌లు.. ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలుతున్నాయి.. పెళ్ళిళ్ళు, పేరంటాలకు ఇవే సెంటరాఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి..

ఇక్కత్ ఎక్కడున్నా మిమ్మల్ని సెంటరాఫ్ ఎట్రాక్షన్ చేస్తుంది. నల్లని సిల్క్ ఇక్కత్‌ని లాంగ్ గౌన్‌గా కుట్టాం. దీనికి వచ్చిన పెద్ద బార్డర్ హైలైట్‌గా కనిపిస్తున్నది. ఇక పైన ఆరెంజ్ కలర్ ప్యూర్ సిల్క్‌ని జతచేసి దానికి పోట్లీ బటన్స్ ఇచ్చాం. స్లీవ్స్ మీద సీక్వెన్స్, జర్దోసీ వర్క్‌తో నింపేశాం.

ఆకుపచ్చ సిల్క్ క్రాప్ టాప్ ఇది. దీని మీద గోటా పట్టీ, జర్దోసీ వర్క్‌తో నింపేశాం. దీనికి కూడా కోల్డ్ షోల్డర్ అద్దినట్లు ఉంది. ఇక పీచ్ కలర్ ప్యూర్ సిల్క్ లెహంగా మీద ఫుల్‌గా రాజస్థానీ ?స్టైల్‌లో గోటా పట్టీ వర్క్ చేయించాం. పిస్తా గ్రీన్ కలర్ బార్డర్‌ని జత చేసి దాని మీద గోల్డెన్ లేస్ కుట్టడంతో లెహంగా లుక్కే మారిపోయింది.

నీలాకాశంలో మెరిసే తారకలా కనిపించాలంటే ఈ డ్రెస్ వేయాల్సిందే! లైట్ బ్లూ నెట్ ఫ్యాబ్రిక్‌ని లాంగ్ గౌన్‌గా డిజైన్ చేశాం. వెస్ట్రన్ స్టైల్‌లో ఉండేలా ఎక్కువ గేర్‌తో దీన్ని కుట్టాం. నెక్ దగ్గర సీక్వెన్స్, చిప్స్‌తో హెవీగా వర్క్ చేశాం. 3/4 స్లీవ్స్‌తో గౌన్ లుక్కే మారిపోయింది.


ఎండలో వెన్నెల్లా కనిపించేందుకు తెల్లని లాంగ్ గౌన్ పర్‌ఫెక్ట్ ఛాయిస్. తెల్లని ఆర్గంజా మీద ఎర్రని పూల మాదిరి ఆప్లిక్ వర్క్ చేశాం.

డ్రెస్ మొత్తం ఇదే వర్క్ వస్తుంది. బాక్స్ ప్లీట్స్ పెట్టి పైన ఎర్రని లైక్రా ఫ్యాబ్రిక్ అటాచ్ చేశాం. దీనికి హాల్టర్ నెక్ హైలైట్‌గా నిలిచింది.

డార్క్ బ్లూ కలర్ వెల్వెట్‌తో లెహంగా కుట్టాం. దాని మీద మొత్తం జరీ వర్క్‌తో నింపేశాం. గోల్డెన్ జరీ వచ్చిన లేస్‌ని బార్డర్‌గా జతచేశాం. ఇక క్రాప్‌టాప్‌కి పింక్ కలర్ ప్యూర్ సిల్క్ ఎంచుకున్నాం. దీని మీద కుందన్స్, జర్దోసీ, ముత్యాలతో హెవీగా వర్క్ చేశాం. కోల్డ్ షోల్డర్, ఫుల్‌స్లీవ్స్‌తో రాజకుమారిని తలపింపొచ్చు. స్లీవ్స్ మీద గ్లాస్ ట్యూబ్స్‌తో వర్క్ చేశాం.







# తల్లులు ఊబకాయులైతే..



ఊబకాయంతో ఉండే తల్లులకు పుట్టే పిల్లల్లో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుందని ఇటీవల చేసిన ఒక స్టడీలో వెల్లడైంది. అదే సమయంలో లావుగా లేని అమ్మలకు పుట్టిన బిడ్డల్లో మాత్రం ఈ లోపం కనిపించడంలేదని అధ్యయనకారులు పేర్కొన్నారు. తల్లి కావడానికి ముందర ఆడవాళ్లు భారీకాయంతో ఉంటే దాని ప్రభావం వాళ్లకి పుట్టే బిడ్డల్లో కనిపిస్తుందట. గుండెజబ్బులు, ఆస్తమా వంటి జబ్బుల బారిన పడే అవకాశం ఉందని ఈ స్టడీని నిర్వహించిన కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఇహెమ్ మెసాద్ తెలిపారు. ఈ స్టడీలో ప్రధానంగా ఊబకాయులైన తల్లులకు పుట్టిన పిల్లల్లో రోగనిరోధకశక్తిపై, వారికి వచ్చే జబ్బులపై రీసెర్చ్ చేశారు. ఈ స్టడీ అమెరికాలోని 39 మంది తల్లులపై చేశారు. లావుగా ఉన్న తల్లులకు, సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడు నుంచి కణాలు తీసి పరీక్షించారు. అందులో ఊబకాయులైన తల్లులకు పుట్టిన బిడ్డలు బాక్టీరియల్ యాంటిజన్స్‌కు సరిగా స్పందించడం లేదు. కానీ సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన బిడ్డల్లో బాక్టీరియల్ యాంటిజెన్స్‌కు స్పందన బాగా ఉండడాన్ని గుర్తించారు. ఊబకాయంతో ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల్లో మనిషి రోగనిరోధక వ్యవస్థలో ముఖ్యమైన సిడి4టి కౌంట్ తగ్గడం గమనించారు. ఆస్తమా, ఇతర రకాల ఎలర్జీల నివారణలో ముఖ్యపాత్ర వహించే రోగనిరోధక కణాల సంఖ్య ఊబకాయమున్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడులో తక్కువగా ఉండడాన్ని కూడా ఈ అధ్యయనంలో గుర్తించారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు మార్గాలున్నాయ్

ఈ రోజులలో ఒత్తిడికి గురికాకుండా ఎవరైనా ఉన్నారా అంటే... లేరనే చెప్పాలి. కాలంతోపాటు పరిగెత్తే క్రమంలో ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడిని జయించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఒత్తిడిని అధిగమించడంపై పుస్తకాలు, టీవీలలో ప్రసారాలు, పత్రికలలో ప్రత్యేక కథనాలు కూడా వస్తుంటాయి. కౌన్సెలింగ్ తరగతులు కూడా కొందరు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా యోగా సెంటర్లు స్ట్రెస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన ఒత్తిడి నుంచి అధిగమించడానికి ఏమేమి చేయాలన్నదానిపై కొన్ని సూచనలు ఇస్తోంది.ఒత్తిడి ఎవరెవరిలో ఉంటుంది? వ్యవసాయదారులు పంటలు పండకపోతే, తెచ్చిన రుణం తీరకపోతే, చేతికొచ్చిన పంట ఎండిపోతే, తుపానుకు తుడిచి పెట్టుకుపోతే, తగిన ధర రాకపోతే ఒత్తిడికి గురవుతారు. 40 నుంచి 50 శాతం మంది రైతులలో ఒత్తిడి ఉంటుందని అంచనా. గృహిణులు కూడా ఒత్తిడికి గురవుతారట. ఉదయం నిద్ర లేచినప్పటినుంచి వారు చేసే పని అంతా కూడా ఒత్తిడితోనే ఉంటుంది.

ఉద్యోగాలకు వెళ్ళేవారయితే పిల్లలను పాఠశాలలకు వెళ్ళేందుకు సిద్ధం చేయడం ఒక ఎత్తయితే, వారు ఉద్యోగానికి సమయానికి చేరుకోవడం కూడా మరొక ఎత్తు. గృహిణులలో 40 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. ఉపాధ్యాయులు, ఉద్యోగులుకు సంబంధించి 20 నుంచి 30 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయనాయకులలో సుమారు 50 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయ నాయకులు పదవుల కోసం. ఎన్నికలలో గెలుపుకోసం. మంత్రి పదవులకోసం వంటి స్వీయపనుల కోసం ఒక ఒత్తిడి అయితే. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చలేక ఇబ్బందులు పడుతూ ఒత్తిడి గురవడం ఇంకొకటి. పోలీసులలో 60 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. సొంత వ్యాపారాలు చేసే వారికి మరింతగా ఒత్తిడి ఉంటుంది. దాదాపు 70 శాతంమంది ఒత్తిడికి గురవుతారట. పోటీని తట్టుకుని వ్యాపారం చేయడంలో, లాభాలను ఆర్జించడంలో, తెచ్చిన రుణాలను తీర్చక ఇబ్బంది పడుతున్న సమయంలో ఒత్తిడికి గురవుతారట. ఎగ్జిక్యూటివ్‌లు తమకు ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చలేక ఒత్తిడికి గురవుతుంటారు. విద్యార్థులు కూడా పోటీపరీక్షలలో పాల్గొనేందుకు, రెగ్యులర్ పరీక్షలలో బెస్ట్ ర్యాంక్ తెచ్చుకునేందుకు ఇలా పలు రకాల ఒత్తిడిలు వారిపై కూడా ఉంటాయి. శ్వాసకోస వ్యాధులు, అజీర్ణవ్యాధులు, కడుపునొప్పి, చర్మవ్యాధులు, బ్లడ్ ప్రెషర్, మధుమేహం, నిద్రపట్టకపోవడం, గుండెల్లో దడ, మైగ్రేన ఇలాంటి కొన్ని వ్యాధుల కారణంగా కూడా ఒత్తిడి ఉంటుంది. అలసట, అనారోగ్యసమస్యలు, సంసారం సరిగా సాగనప్పుడు, ఈర్ష్యా ద్వేషాలు ఉన్నపుడు, భయం అవహించి ఉండడం, విపరీతమైన భ్రాంతితో ఉండడం ఇలా ఎన్నో ఎన్నెన్నో... ఒత్తిడినుంచి అధిగమించేందుకు... విశ్రాంతి తీసుకోవాలి. ఎంత సమయం పాటు విశ్రాంతి తీసుకోవాలన్నదానిపై కొలమానం ఏదీ లేదు. మనస్సు ఆహ్లాదకరంగా ఉందనిపించేంత వరకు విశ్రాంతి తీసుకోవచ్చు. యోగా చేయవచ్చు, ప్రకృతి సుందర ప్రదేశాలు, దేవాలయాలను దర్శించవచ్చు. పర్యటనలకు వెళ్ళవచ్చు. ముఖ్యంగా ఒత్తిడిని జయించేందుకు ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం. ఒత్తిడీ ఒక మేలే.. నిజంగా ఒత్తిడీ ఒకమేలేనని చెబుతారు. ఒత్తిడి నుంచి ఉత్తేజితులవ్వాలి. ముఖ్యంగా చదువుకునే విద్యార్థి నుంచి దేశాధినేత వరకు అందరిలోనూ ఒత్తిడి ఉంటోంది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ చేసే వాళ్ళకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఒత్తిడి అనేది లేకపోతే కొందరు బద్ధకస్తులు అవుతారు. పనిని తొందరగా చేయాలని అనిపించడమే ఒత్తిడి.

ఏం చేయాలి? ..ఇప్పుడు ఎంత పని చేయగలమో అంతే చేయాలి. రేపటి గురించి తరువాత ఆలోచన చేయాలి. సమస్యలను ఎదుర్కొనడానికి సిద్ధపడాలి. కష్టంవస్తే కుంగి పోకూడదు.

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్
ఆదివారం
07 । సెప్టెంబర్ । 2025






# ఆటుపోట్ల ట్రేడింగ్‌లో సెన్సెక్స్ నిఫ్టీ చెరోదారి

**ముంబై-నవభూమి:** తీవ్ర ఆటుపోట్ల మధ్య సాగిన ట్రేడింగ్‌లో శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ చెరోదారిలో ముగిశాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో షేర్లు అందించిన లాభాలను ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లు తుడిచిపెట్టాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 715 పాయింట్ల మేరకు ఊగిసలాడి ఒక దశలో 80,321.19 పాయింట్ల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. చివరికి 7.25 పాయింట్ల నష్టంతో 80,710.76 వద్ద ముగిసింది. నిఫ్టీ మాత్రం 6.70 పాయింట్ల లాభంతో 24,741 వద్ద ముగిసింది. వారం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటే సెన్సెక్స్ 901.11 పాయింట్లు, నిఫ్టీ 314.15 పాయింట్లు లాభపడ్డాయి. శుక్రవారం ఈక్విటీ మార్కెట్ ఎలాంటి మార్పు లేకుండా తటస్థంగానే ముగిసినప్పటికీ ఇంట్రాడే కనిష్ఠ స్థాయిల నుంచి రికవరీ సాధించడం స్వల్ప సానుకూలతను సూచిస్తోందని విశ్లేషకులంటున్నారు. అదానీ పవర్ షేర్ల విభజన:




అదానీ పవర్ తన షేర్లను 1:5 నిష్పత్తిలో విభజించనుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాటాదారులు షేర్ల విభజనకు ఆమోదం తెలిపారని రెగ్యులేటరీ సంస్థలకు పంపిన సందేశంలో అదానీ పవర్ తెలిపింది. తగినంత మెజారిటీతో వాటాదారులు ఈ తీర్మానాన్ని ఆమోదించినట్టు వెల్లడించింది. రిటైల్, చిన్న ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెంచేందుకు తీసుకున్న ఈ చర్య కింద రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరును రూ.2 ముఖ విలువ గల 5 షేర్లుగా విభజిస్తారు.


# భారీగా పెరిగిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




**ముంబై-నవభూమి:** దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగు తోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 6న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 07, 630కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 660కి చేరింది
ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 07, 780కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 810కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 07, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 98, 660కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం .

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)
హైదరాబాద్‌లో రూ. 1, 07, 630, రూ. 98, 660
విజయవాడలో రూ. 1, 07, 630, రూ. 98, 660
ఢిల్లీలో రూ. 1, 07, 780, రూ. 98, 810
ముంబైలో రూ. 1, 07, 630, రూ. 98, 660
వడోదరలో రూ. 1, 07, 680, రూ. 98, 710
కోల్‌కతాలో రూ. 1, 07, 630, రూ. 98, 660
చెన్నైలో రూ. 1, 07, 630, రూ. 98, 660
బెంగళూరులో రూ. 1, 07, 630, రూ. 98, 660
కేరళలో రూ. 1, 07, 630, రూ. 98, 660
పుణెలో రూ. 1, 07, 630, రూ. 98, 660

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 1, 35, 900
విజయవాడలో రూ. 1, 35, 900
ఢిల్లీలో రూ. 1, 25, 900
చెన్నైలో రూ. 1, 35, 900
కోల్‌కతాలో రూ. 1, 25, 900
కేరళలో రూ. 1, 35, 900
ముంబైలో రూ. 1, 25, 900
బెంగళూరులో రూ. 1, 25, 900
వడోదరలో రూ. 1, 25, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 25, 900




# జోరుగా తయారీ



**న్యూఢిల్లీ-నవభూమి:** జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో ఈసారి పండగ సీజన్‌లో వస్తు గిరాకీ భారీగా పెరగవచ్చని కంపెనీలు ఆశాభావంగా ఉన్నాయి. ఊపందుకోనున్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా కంపెనీలు, ముఖ్యంగా కార్లు, ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల సంస్థలు తయారీని 25 శాతం వరకు పెంచినట్లు తెలిసింది. వస్తువుల తయారీకి అవసరమైన విడిభాగాల సమీకరణను సైతం గణనీయంగా పెంచాయి. తగ్గించిన జీఎస్‌టీ రేట్లు దుర్గా నవరాత్రుల ప్రారంభ రోజు (ఈ నెల 22) నుంచి అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పుంజుకోనున్న వస్తు గిరాకీ క్రిస్మస్ వరకు కొనసాగవచ్చని వ్యాపారులు భావిస్తున్నారు. సాధారణంగా కంపెనీలు పండగ సీజన్ కోసం ఆగస్టు-సెప్టెంబరులోనే ఉత్పత్తి పెంచుతాయి. అక్టోబరు-డిసెంబరు కాలంలో తమ పూర్తి తయారీ సామర్థ్యంలో 50-70 శాతాన్ని మాత్రమే వినియోగించుకుంటాయి. అధిక గిరాకీకి అనుగుణంగా సరఫరా చేసేందుకు ఈసారి ఏడాది చివరి వరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 శాతం ఉపయోగించుకోవాల్సి రావచ్చని చాలావరకు కంపెనీలు భావిస్తున్నాయి.ప్రస్తుతం మార్కెట్లో 32 అంగుళాల కంటే అధిక సైజున్న టీవీలకే డిమాండ్ అధికంగా ఉంది. అన్ని సైజుల టీవీలు, ఏసీలు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్‌వాషర్లపై జీఎస్‌టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. దీంతో బడా సైజు టీవీల ధరలు కనీసం రూ.2,000 తగ్గవచ్చన్న అంచనాలున్నాయి. కాబట్టి, ఈ పండగ సీజన్‌లో వీటి విక్రయాలు ఊపందుకోవచ్చన్న అంచనాలున్నాయి. భారీ టీవీల స్టాక్‌ను ఇప్పటికే సిద్ధం చేసుకున్న కంపెనీలు వచ్చే 2-3 నెలల్లో భారీగా లబ్ధి పొందనున్నాయని హాయర్ అప్లయెన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్‌ఎస సతీశ్ అన్నారు. 32 అంగుళాల నుంచి అధిక సైజుకు మారాలనుకునే వారి కొనుగోళ్లు భారీగా పెరగవచ్చని, ఈ నేపథ్యంలో 43 అంగుళాలు, ఆపై సైజు టీవీల ఉత్పత్తిని 20 శాతం పెంచినట్లు ఆయన చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుతో తమ టీవీల ధరలను 8-10 శాతం మేర తగ్గించనున్నట్లు సోనీ ఇండియా తెలిపింది. రేట్ల తగ్గుదలతో డిమాండ్ 10 శాతం మేర పెరగవచ్చని కంపెనీ ఎండీ సునీల్ నయ్యర్ అన్నారు.సాధారణంగా ఏసీల విక్రయాలు ఫిబ్రవరి నుంచి ఊపందుకుంటాయి. వీటిపై జీఎస్‌టీ గణనీయంగా తగ్గడంతో కస్టమర్లు ఈ పండగ సీజన్‌లోనూ ఏసీ కొనుగోళ్లకు ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు ఆశాభావంతో ఉన్నాయి.ప్రస్తుతం అన్ని కార్లపై జీఎస్‌టీ 28 శాతంగా ఉంది. కాగా, 4 మీటర్లలోపు వాహనాల విభాగంలో 1200 సీసీ వరకు పెట్రోల్ కార్లు, 1500 సీసీ వరకు డీజిల్ కార్లపై జీఎస్‌టీని 18 శాతానికి తగ్గించారు. దీంతో పండుగ సీజన్‌లో చిన్న కార్లు, హ్యాచ్‌బ్యాక్‌లు, కాంపాక్ట్ ఎస్‌యూవీల కొనుగోళ్లు అనూహ్యంగా పెరగవచ్చని వాహన తయారీ సంస్థలు భావిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా కంపెనీలు ఈ మోడళ్ల ఉత్పత్తిని ఇప్పటికే పెంచినట్లు తెలుస్తోంది. పన్ను భారం తగ్గడంతో చిన్న, హ్యాచ్‌బ్యాక్ కార్ల విక్రయాలు 10 శాతం వరకు పెరగవచ్చని, ఈ ఏడాది ఇండస్ట్రీ విక్రయాల వృద్ధి 7-8 శాతానికి పెరగవచ్చని మారుతి సుజుకీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ అన్నారు. జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణతో కార్ల డిమాండ్ ఒక్కసారిగా పెరగనుందని, అధిక గిరాకీ వచ్చే రెండు నెలలపాటు కొనసాగవచ్చని సిట్రోయెన్ కార్ల విక్రయ కంపెనీ స్టెల్లాంటిస్ ఇండియా ఆటోమోటివ్ బ్రాండ్స్ విభాగ డైరెక్టర్ కుమార్ ప్రియేష్ అన్నారు.

# ఆర్బీఐ నో చెప్పినా.. పండగ సీజన్‌లో బ్యాంక్ శుభవార్త.. రేపటి నుంచే కస్టమర్లకు బెనిఫిట్!



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కరూర్ వైశ్యా బ్యాంకు కస్టమర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు (%వీజూ=%) తగ్గిస్తున్నట్లు ప్రకటన చేసింది. దీనినే రుణ ఆధారిత వడ్డీ రేట్లు అని కూడా చెబుతుంటారు. ఎంపిక చేసిన వేర్వేరు టెన్యూర్లను బట్టి 10 బేసిస్ పాయింట్ల వరకు %వీజూ=% తగ్గించింది. ఈ మేరకు బ్యాంకు.. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగులో వెల్లడించింది. కొత్త లోన్ రేట్లు.. 2025, సెప్టెంబర్ 7 నుంచి అమలవుతుందని వెల్లడించింది.ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ అంతకుముందు 9.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 10 బేసిస్ పాయింట్లు తగ్గి 9.15 శాతానికి చేరింది. ఒక నెల, 3 నెలల ఎంసీఎల్ఆర్ 9.40 శాతం నుంచి.. ఇప్పుడు 9.30 శాతానికి తగ్గింది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 9.55 శాతం నుంచి.. 10 బేసిస్ పాయింట్లు తగ్గి 9.45 శాతానికి పడిపోయింది. ఇక ఏడాది %వీజూ=% కూడా ఇదే విధంగా తగ్గి 9.45 శాతానికి దిగొచ్చింది.ఎక్కువగా వినియోగదారుల లోన్లు ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ తోనే లింక్ అయి ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ బ్యాంకు తగ్గించిన నేపథ్యంలో.. %వీజూ=% కు లింక్ అయిన లోన్ వడ్డీ రేట్లు నేరుగా తగ్గుతాయని.. కస్టమర్లకు ప్రయోజనం నేరుగా అందుతుందని బ్యాంకు స్పష్టం చేసింది. ఇక్కడ ఫ్లోటింగ్ రేటుపై లోన్ తీసుకున్నవారికి లేదా టెన్యూర్ తగ్గుతుంది. కొత్తగా లోన్లు తీసుకునే వారికి ఇంకా తక్కువ వడ్డీకే లోన్ వస్తుంది.రిటైల్ కార్పొరేట్ రుణ మార్కెట్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ వడ్డీ రేట్ల తగ్గింపు నిర్ణయం దోహదపడుతుందని బ్యాంక్ వెల్లడించింది. ఇక బ్యాంకు షేర్ ధర శుక్రవారం (సెప్టెంబర్ 5) రోజు రూ. 206.80 వద్ద ముగిసింది. అంతకుముందు రోజుతో పోలిస్తే 1.89 శాతం పెరిగింది.అనేది.. బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీ రేటుగా చెబుతారు. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్ ఇచ్చేందుకు వీలు ఉండదు. అన్ని బ్యాంకులకు ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ ఇలా నిర్ణయం తీసుకుంది. అయితే ఆర్బీఐ రెపో రేటును తగ్గించకున్నా ఈ బ్యాంకు మాత్రం కస్టమర్లకు ఊరట కల్పించింది.

# గోల్డ్ బాండ్ ధరల ప్రకటన.. కళ్లుచెదిరే రిటర్న్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం కేవలం అలంకరణకే కాదు .. పెట్టుబడికి కూడా గొప్ప సాధనం అని చెప్పొచ్చు. ఇటీవలి కాలంలో బంగారంపై పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి కూడా. ఈ క్రమంలోనే ధరలు పెరుగుతు న్నాయి. ఇన్వెస్టర్లకు మంచి లాభాలు వస్తున్నాయి. బంగారంపై పెట్టుబడి కోసం ఫిజికల్ గోల్డ్, డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఇలా చాలానే ఉన్నా.. గతంలో సావరిన్ గోల్డ్ బాండ్స్ అన్నింటికంటే బెస్ట్ ఆప్షన్‌గా ఉండేది. ఇక్కడ బంగారాన్ని కొనుగోలు చేసి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మనకు బంగారం రాదు.. కానీ.. బంగారం పెరిగిన దానికి అనుగుణంగా నగదు వస్తుంది. ఇక్కడ 8 సంవత్సరం కాల పరిమితి ఉంటుంది కానీ.. ఐదేళ్లు దాటాక కూడా ముందుగానే తీసుకునేందుకు ఆప్షన్ ఉంటుంది.
ఇప్పుడు ఐదేళ్లు గడిచిన సావరిన్ గోల్డ్ బాండ్ ఒక ట్రాంచీకి సంబంధించి.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ముందస్తు విమోచన ధర (ప్రీ మెచ్యూర్ రిడెంప్షన్ ప్రైస్) ప్రకటించింది. అదే గోల్డ్ బాండ్ 2020-21 సిరీస్ 6. దీనిని 2020, సెప్టెంబర్ 8న కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ ఇష్యూ చేసింది. ఈసారి సెప్టెంబర్ 7,8 హాలిడేస్ ఉన్న క్రమంలో.. సెప్టెంబర్ 6నే రిడీమ్ చేసుకునేందుకు డేట్‌గా ప్రకటించింది.
ఇండియా బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ఈ ధరల్ని బట్టి.. ఆర్బీఐ దీనిని ఖరారు చేస్తుంది. ఇప్పుడు ఈ సిరీస్‌కు సంబంధించి.. గోల్డ్ బాండ్ రిడెంప్షన్ ధర యూనిట్‌కు రూ. 10,610 గా పేర్కొంది. ఇది సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో బంగారం ధరకు సంబంధించి.. సగటు ధర అని చెప్పొచ్చు. దీని ఇష్యూ ధర అంటే 2020 లో ప్రకటించిన ధర గ్రాము లేదా యూనిట్‌కు రూ. 5,117 గా ఉంది. ఇంకా ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసి డిజిటల్ మోడ్‌లో పేమెంట్ చేస్తే.. ఇక్కడ గ్రాముపై రూ. 50 డిస్కౌంట్ లభిస్తుంది. అంటే ఇక్కడ రూ. 5,067 కే ఒక యూనిట్ వచ్చిందన్నమాట. ఎంత రిటర్న్స్ వచ్చిందో తెలుసుకోవాలంటే.. రూ. 10,610- రూ.5067= రూ. 5,543. దీనిని ఇష్యూ ధరతో భాగించాలి. (రూ. 5543/రూ. 5067) 100= 109.39 శాతం రిటర్న్స్ వచ్చిందన్నమాట.
ఉదాహరణకు రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి గోల్డ్ బాండ్ యూనిట్లు కొనుగోలు చేస్తే ఇప్పుడు ఎంత వచ్చిందో తెలుసుకుందాం. ఇష్యూ ధర రూ. 5067 చొప్పున రూ. 1 లక్షకు 19.73 గ్రాముల బంగారం వచ్చేది. ఇక ఇక్కడ ఇప్పటి ధర రూ. 10,610 తో చూస్తే.. ఇది రూ. 2,09,394 అయింది. దీనికి ఇంకా 2.50 శాతం వడ్డీ రేటు అదనం. అంటే రూ. లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి రూ. 1.10 లక్షలకుపైగా లాభం వచ్చిందన్నమాట.

# టాటా కంపెనీ అదిరిపోయే గుడ్‌న్యూస్..

## ఆ కార్లపై ఏకంగా రూ. 1.45 లక్షలు తగ్గింపు..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని దిగ్గజ ఆటోమొబైల్ సంస్థ టాటా గ్రూప్‌కు చెందిన టాటా మోటార్స్.. శుక్రవారం రోజు కీలక ప్రకటన చేసింది. ఇటీవల చిన్న కార్లపై జీఎస్టీని కేంద్రం ఏకంగా 28 శాతం శ్లాబు నుంచి 18 శాతానికి తీసుకొస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో చాలా వరకు కార్ల ధరలు తగ్గుతాయని ఎవరికి వారే అంచనా వేసుకుంటున్నారు. సెప్టెంబర్ 22 నుంచి ఇది అమల్లోకి వస్తుందని జీఎస్టీ మండలి ప్రకటించగా.. ఇక్కడే జీఎస్టీ తగ్గిన మేరకు.. పూర్తి ప్రయోజనాల్ని ఆయా కంపెనీలు.. కస్టమర్లకు అందిస్తాయా లేదా అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. అయితే.. కస్టమర్లకు ఊరట కలిగించేలా ఇప్పటికే కొన్ని కంపెనీలు.. దీనిపై ప్రకటనలు చేస్తున్నాయని చెప్పొచ్చు. ముందుగా ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ బ్రిటానియా ఇండస్ట్రీస్.. ఈ ప్రయోజనాల్ని కస్టమర్లకు బదిలీ చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే.ఇదే బాటలో శుక్రవారం రోజు.. దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీ కూడా దీనిపై స్పందించారు. కేంద్రం నిర్ణయంతో రిటైల్ వినియోగం పెరుగుతుందని.. తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుందని చెప్పిన ఆయన.. జీఎస్టీ తగ్గింపుతో వచ్చే ప్రయోజనాల్ని కస్టమర్లకు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు దిగ్గజ కార్ మేకర్ టాటా మోటార్స్ కూడా అదే ప్రకటన చేసింది. జీఎస్టీ తగ్గింపుతో వచ్చే లాభాల్ని.. కస్టమర్లకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇదే సమయంలో మరో ప్రకటన కూడా చేసింది.తమ కార్ల ధరల్ని తగ్గించనున్నట్లు ప్రకటించింది. జీఎస్టీ సంస్కరణల్ని పూర్తిగా గౌరవిస్తున్నట్లు తెలిపిన టాటా మోటార్స్.. జీఎస్టీ తగ్గింపుతో వచ్చే లాభాల్లో ఎలాంటి కోత లేకుండా పూర్తిగా ప్రయోజనాల్ని వినియోగదారులకు అందించనున్నట్లు టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికిల్స్ ఎండీ శైలేష్ చంద్ర తెలిపారు. దీంతో.. ఈ వాహనాలు మరింత చౌకగా, సులభంగా లభిస్తాయని చెప్పారు. కొత్త కస్టమర్లకు జీఎస్టీ తగ్గింపు నిర్ణయం.. ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్యాసింజర్ వెహికిల్స్ ధరల్ని కనీసం రూ. 75 వేల నుంచి గరిష్ఠంగా రూ. 1.45 లక్షల వరకు తగ్గిస్తామని శుక్రవారం రోజు ప్రకటన విడుదల చేసింది. ఇక సెప్టెంబర్ 22 నుంచే ఇది అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.
కంపెనీ వివరాల ప్రకారం.. టాటా చిన్న కార్లలో ఆదరణ పొందిన టాటా టియాగోపై రూ. 75 వేల వరకు ధర తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. టిగోర్‌పై ఇది రూ. 80 వేలుగా ఉంది. ఇక టాటా ఆల్ట్రోజ్ ధర ఏకంగా రూ. 1.10 లక్షలు తగ్గనుంది. కాంపాక్ట్ %ూఖఎ% ల్లో పంచ్‌పై రూ. 85 వేలు, నెక్సాన్ మీద రూ. 1.55 లక్షలు ధర తగ్గిస్తున్నట్లు.. ఇది 22 నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. మిడ్ సైజ్ మోడల్‌లో కర్వ్‌పైన రూ. 65 వేలు ధర తగ్గనుంది. ప్రీమియంల్లో టాటా హ్యారియర్‌పై రూ. 1.40 లక్షలు, టాటా సఫారీపై అత్యధికంగా రూ. 1.45 లక్షలు ధర తగ్గిస్తున్నట్లు తెలిపింది.


# నెలకు రూ. 10 వేలతో ఒకేసారి 40 లక్షలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** చాలా మంది పెట్టుబడుల కోసం మ్యూచువల్ ఫండ్లను ఎంచుకుంటారు. ఇక్కడ ముఖ్యంగా నెలవారీ ప్రాతిపదికన సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ బెస్ట్ అని నిపుణులు చెబుతుంటారు. ఇక్కడ మ్యూచువల్ ఫండ్లలో కాంపౌండింగ్ శక్తి కారణంగా దీర్ఘకాలంలో సంపద ఊహించని రీతిలో పెరుగుతుందని అంటుంటారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ (%ూవీఖీ×%) డేటా కూడా ఇదే చెబుతోంది. అయితే మీరు పదేళ్ల పాటు నెలకు రూ. 10 వేల చొప్పున సిప్ పెట్టుబడులు పెట్టాలనుకుంటే కాస్త తక్కువ రిస్క్ సామర్థ్యంతో మిడ్ క్యాప్ ఫండ్ సెట్ అవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. స్మాల్ క్యాప్, లార్జ్ క్యాప్స్ మధ్యలో మిడ్ క్యాప్స్.. ఇన్వెస్టర్లకు మంచి రిటర్న్స్ అందించడంలో దోహదపడతాయని సలహాలు ఇస్తున్నారు. మ్యూచువల్ ఫండ్లలో గత చరిత్ర కూడా ముఖ్యమే. ఇప్పుడు మనం ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించిన టాప్- 4 స్కీమ్స్ గురించి తెలుసుకుందాం.

ఇన్వెస్కో ఇండియా మిడ్ క్యాప్ ఫండ్: ఇది 2007 ఏప్రిల్‌లో లాంఛ్ అయింది. కరోనా పాండమిక్ తర్వాత ఇది విపరీతంగా వృద్ధి చెందింది. 2025 జులై వరకు చూస్తే ఈ ఫండ్ హౌస్ నికర ఆస్తుల విలువ రూ. 7800 కోట్లుగా ఉంది. హై క్వాలిటీ మిడ్ క్యాప్ కంపెనీల్లో ఇది ఇన్వెస్ట్ చేస్తుంది. గత పదేళ్లలో చూస్తే ఇక్కడ సిప్ పెట్టుబడులపై వార్షిక ప్రాతిపదికన సగటున 23.46 శాతం చొప్పున రాబడి అందించింది. ఇక్కడ నెలకు రూ. 10 వేల చొప్పున సిప్ చేసిన వారికి మొత్తం పెట్టుబడి రూ . 12 లక్షలు కాగా.. రిటర్న్స్ రూ. 41.50 లక్షలు వచ్చాయి.
ఎడెల్‌వీస్ మిడ్ క్యాప్ ఫండ్: ఇది 2007 డిసెంబర్‌లో ప్రారంభమైంది. 2025 జులై వరకు దీని నికర ఆస్తుల విలువ రూ. 11000 కోట్లుగా ఉంది. దీని పోర్ట్‌ఫోలియోలో సాధారణంగా 70-80 వరకు స్టాక్స్ ఉంటాయి. ఇక్కడ సిప్ పెట్టుబడులపై సగటున 23.08 శాతం రాబడి అందించింది. ఇక్కడ రూ. 10 వేల సిప్ చేసిన వారికి పదేళ్లలో రూ. 40.66 లక్షలు వచ్చాయి.౧౧ నిప్పన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ 1995, అక్టోబర్ నెలలో ప్రారంభమైంది. ఇది మిడ్ క్యాప్ ఫండ్ కేటగిరీల్లో ఓల్డెస్ట్ స్కీమ్స్‌లో ఒకటిగా చెప్పొచ్చు. 2025 జులై వరకు చూస్తే దీని నికర ఆస్తుల విలువ రూ. 38,500 కోట్లుగా ఉంది. సిప్ పెట్టుబడులపై ఇక్కడ 22.25 శాతం రాబడి అందగా.. రూ .10 వేల సిప్‌ను పదేళ్లలో రూ. 38.88 లక్షలుగా చేసింది.
౧౧ చివరగా హెచ్‌డీఎఫ్‌సీ మిడ్ క్యాప్ ఫండ్ గురించి మాట్లాడుకుందాం. దీని నికర ఆస్తుల విలువ ఏకంగా రూ. 83,800 కోట్లుగా ఉంది. ఇది 2007 జూన్‌లో లాంఛ్ అయింది. ఇక్కడ సిప్ పెట్టుబడులపై సగటున 21.56 శాతం రాబడి వచ్చింది. అంటే రూ. 10 వేల సిప్ చేసిన వారికి 10 సంవత్సరాలలో రూ. 37.45 లక్షలు వచ్చాయి.

# కేవీబీ వడ్డీ రేట్ల తగ్గింపు




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రైవేట్ రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) వడ్డీ రేట్లను తగ్గించింది. నిధుల సమీకరణ వ్యయ ఆధారిత వడ్డీ రేటు (ఎంసీఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు (0.10 శాతం) తగ్గించినట్లు ప్రకటించింది. అన్ని కాలపరిమితుల రుణాలకు ఇది వర్తిస్తుందని తెలిపింది. దీంతో ఏడాది కాలవ్యవధి కలిగిన ఆటో, వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లు 9.55 శాతం నుంచి 9.45 శాతానికి తగ్గగా నెల, మూడు, ఆరు నెలల కాలానికి సంబంధించిన వడ్డీ రేట్లు 9.3 శాతం నుంచి 9.45 శాతం మధ్యన ఉంటాయని పేర్కొంది. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 7 నుంచి అమల్లోకి వస్తాయని కేవీబీ వెల్లడించింది.

# మస్క్‌కు టెస్లా ట్రిలియన్ డాలర్ల ఆఫర్





**వాషింగ్టన్-నవభూమి:** అమెరికన్ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా సారథి ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే నం.1 ధనవంతుడన్న విషయం తెలిసిందే. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. శుక్రవారం నాటికి ఆయన సంపద విలువ 378 బిలియన్ డాలర్లు. అంటే, 37,800 కోట్ల డాలర్లు. మన కరెన్సీలో రూ.33.26 లక్షల కోట్ల పైమాటే. తాజాగా ఈ కుబేరుడికి ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్ (లక్ష కోట్ల డాలర్ల సంపద కలిగిన వ్యక్తి)గా అవతరించే ఆఫర్ దక్కింది. వివరాల్లోకి వెళ్తే.. టెస్లా బోర్డు మస్క్‌కు భవిష్యత్‌లో ట్రిలియన్ డాలర్ల విలువ చేసే పనితీరు ఆధారిత భారీ పారితోషిక ప్యాకేజీని ఆఫర్ చేసింది. ప్రపంచ కార్పొరేట్ రంగంలో ఇప్పటివరకిదే అతిపెద్ద ప్యాకేజీ. బీవైడీ, ఇతర చైనా కంపెనీల నుంచి పోటీ తట్టుకోలేక విక్రయాలు భారీగా తగ్గి డీలాపడిన టెస్లా.. ఈ ప్యాకేజీలో భాగంగా మస్క్‌కు అత్యంత భారీ లక్ష్యాలను నిర్దేశించింది.కంపెనీ మార్కెట్ విలువను (క్యాపిటలైజేషన్) ప్రస్తుత 1.12 ట్రిలియన్ డాలర్ల నుంచి 8.5 ట్రిలియన్ డాలర్ల (8.5 లక్షల కోట్ల డాలర్లు) స్థాయికి చేర్చడం, కంపెనీ కార్ల వార్షిక విక్రయాలను గత ఏడాదిలో నమోదైన 20 లక్షల లోపు యూనిట్ల నుంచి 2 కోట్ల యూనిట్లకు పెంచడం, రోబో ట్యాక్సీలు, హ్యూమనాయిడ్ రోబోల అమ్మకాలను 10 లక్షల యూనిట్లకు పెంచడం అందులో ప్రధానమైనవి.లక్ష్యాలన్నింటినీ చేరుకుంటేనే,ప్యాకేజీలో భాగంగా ఆఫర్ చేసిన 42.37 కోట్ల కంపెనీ షేర్లు మస్క్‌కు దక్కుతాయి. ప్రస్తుతం వాటి విలువ 8,780 కోట్ల డాలర్లు. పదేళ్లలో కంపెనీ మార్కెట్ విలువ 8.5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరితే ఆయన వాటా షేర్ల మొత్తం విలువ ట్రిలియన్ డాలర్లు దాటనుంది. ఈ ప్యాకేజీ ప్రయోజనాలు పూర్తిగా దక్కాలంటే, మస్క్ కంపెనీలో కనీసం ఏడున్నరేళ్లు కొనసాగాలి. పదేళ్లలో లక్ష్యాలన్నింటినీ సాధించాల్సి ఉంటుంది.

# ఆ మతలబేంటో.. శీతల పానీయాలపై 40 శాతం జీఎస్టీ.. పన్ను నిర్ధారణలో సిత్రాలు!

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవలి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణల్లో కేంద్ర ప్రభుత్వం ఓ సందేశాన్నిచ్చింది. కూల్‌డ్రింక్స్, ఐస్డ్ టీలు, ఎనర్జీ బేవరేజెస్, ఇతర చక్కెర ఆధారిత శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరమన్నదే అది. అందుకే గరిష్ఠంగా 40 శాతం పన్ను వేసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో షుగర్ అనేది కేవలం ఆహారం మాత్రమే కాదు.. ప్రజల ఆరోగ్యం కూడా. కాబట్టి ఈ పన్ను భారం సరైనదేననుకోవచ్చు. అయితే గులాబ్ జామూన్, కాజూ కట్లీ, రసగుల్లా, హల్వా తదితర మిఠాయిలపై పన్నును 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. మరి ఇదేం లెక్క అన్నదే ఇప్పుడు అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. చక్కెర వినియోగం ఆరోగ్యానికి హానికరమే అని జీఎస్టీ కౌన్సిల్ భావించినప్పుడు.. కోలాలు, కూల్‌డ్రింక్స్‌తోపాటు మిఠాయిలపైనా గరిష్ఠ పన్నునే వేయాలి కదా అని నిపుణులు నిలదీస్తున్నారు. ప్రజారోగ్యం శీతల పానీయాల అంశంలోనే గుర్తొస్తుందా? అన్నది వారి వాదన. మరి.. మోతాదుకు మించిన చక్కెర.. పెట్ బాటిల్స్‌లో ఉన్నా, సంప్రదాయ స్వీట్ బాక్సుల్లో ఉన్నా ప్రమాదమే కదా.
భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) వివరాల ప్రకారం.. మనం రోజూ తీసుకునే క్యాలరీల్లో చక్కెర ద్వారా వచ్చేవి 5 శాతాన్ని మించకూడదు. నిజానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సూచించిన 10 శాతం కంటే ఇది తక్కువే. దేశంలో పెరుగుతున్న చక్కెర వినియోగం, తద్వారా వస్తున్న అనారోగ్య సమస్యలకు ఐసీఎంఆర్ మార్గదర్శకాలు నిదర్శనం. ఇక నగర, పట్టణ ప్రాంత ప్రజలు రోజూ 80-90 గ్రాముల చక్కెరను తింటున్నారు. అసలు మోతాదు కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. స్వీట్ల విషయానికొస్తే.. భారతీయులకు ఎంతో ప్రత్యేకం. ఇవి లేకుండా పండుగలు, శుభకార్యాలను ఊహించలేమంటే అతిశయోక్తి కాదు. అయితే కార్బొనేటెడ్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ మిఠాయిల్లో వాడే చక్కెర శాతమే ఎక్కువ. ఒక్క గులాబ్ జామూన్‌లో 56 గ్రాముల పిండి పదార్థాలుంటాయి. వీటిలో చక్కెరే అధికం. అయితే 250 ఎంఎల్ కూల్‌డ్రింక్‌లో 26 గ్రాములే ఉంటాయి. దీంతో మిఠాయిలు మితిమీరి తింటే శరీరంలో ఇన్సులిన్ స్థాయిలు పెరిగి ఫ్యాటీ లివర్, ఊబకాయం, డయాబెటిస్, మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ సమస్యలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేశంలో 10.1 కోట్ల షుగర్ వ్యాధిగ్రస్తులున్నారు. మరో 13.6 కోట్ల మందికి షుగర్ వ్యాధి ముప్పు పొంచి ఉన్నదని లెక్కలు చెప్తున్నాయి. అంటే ప్రతీ ఐదుగురిలో దాదాపు ఒకరికి షుగర్ వ్యాధి లక్షణాలున్నాయని చెప్పవచ్చు. అయినప్పటికీ మన జీఎస్టీ కౌన్సిల్ దీన్ని పూర్తిగా విస్మరించింది. పాశ్చాత్య సంస్కృతి పేరిట కోలాలపై పన్నును పెంచి సంప్రదాయం ముసుగులో మిఠాయిలకు తగ్గించింది.మిఠాయిలపై జీఎస్టీని తగ్గించడం వెనుక మోదీ సర్కారు రాజకీయ ప్రయోజనాలున్నాయన్న వాదనలు ఇప్పుడు అంతటా గట్టిగా వినిపిస్తున్నాయి. మిఠాయి వ్యాపార సంఘాల నుంచి, ముఖ్యంగా గుజరాత్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందనే పన్ను భారాన్ని గతంతో పోల్చితే 13 శాతం దించారని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య నిపుణులు ఈ తరహా విధానాలు సరికావని ఖండిస్తున్నారు. చక్కెర వినియోగం బాగా తగ్గాలని, లేకుంటే భవిష్యత్తు తరాలకు పెద్ద ముప్పుగా పరిణమిస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. కోలాలు, ఇతర బేవరేజెస్‌తో ఆరోగ్యానికి ఎంత ప్రమాదం ఉందో.. మిఠాయిలతో కూడా అంతేనని, ఈ విషయంలో రాజకీయాలను పక్కనబెట్టి, ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేయాలని కోరుతున్నారు.

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్
ఆదివారం
07 । సెప్టెంబర్ । 2025

# విమాన ప్రయాణాల వల్ల అలసట.. వృత్తిపరంగా ఎదురవుతున్న కష్టం గురించి రష్మిక



నేషనల్ క్రష్‌గా దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న రష్మిక మందన్న, తాజాగా తన వృత్తిపరమైన జీవితంలో ఎదురవుతున్న ఓ సమస్యను అభిమానులతో పంచుకున్నారు. తెల్లవారుజామున చేసే విమాన ప్రయాణాలు తనకు ఎంతటి కష్టం కలిగిస్తున్నాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పేర్కొన్నారు. ఉదయం 3:50 గంటలకు విమానంలో కిటికీ ద్వారా తీసిన ఓ ఫొటోను షేర్ చేసిన రష్మిక, “ఉదయం 3:50 ఫ్లైట్లు చాలా దారుణం. ఇది రాత్రా? పగలా? అర్థం కావడం లేదు,” అంటూ కామెంట్ చేశారు. అలాంటి టైమింగ్స్‌కి ప్రయాణాలు చేయడం తాను చాలా బాధగా అనుభవిస్తున్నట్లు తెలిపారు. “రెండు గంటలు నిద్రపోయి లేచి పని చేయాలా? అలా చేస్తే రోజంతా నీరసం. లేక నిద్రపోకుండా పని చేసి తర్వాత నిద్రపోవాలా? అలా చేసిన అదే పరిస్థితి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం నిజంగా కష్టంగా మారుతోంది.” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె గమ్యం గురించి ఎలాంటి సమాచారం ఇవ్వనప్పటికీ, రష్మిక బిజీ షెడ్యూల్ వల్ల నిత్యం ఇలా ప్రయాణాలు చేయాల్సి వస్తోందని అర్థమవుతోంది. వృత్తిపరంగా రష్మిక ప్రస్తుతం బిజీగా ఉంది. బాలీవుడ్ లో ఆయుష్మాన్ ఖురానా సరసన ‘థమా’ అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో పరేష్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వాంపైర్ల మిస్టరీతో కూడిన థ్రిల్లింగ్ కథగా ఈ చిత్రం రూపొందనుంది.



# ఓనం స్పెషల్.. హాట్ లుక్ లో హీట్ పుట్టిస్తున్న మాళవిక



మలయాళ నటిగా పేరు సంపాదించిన మాళవికా మేనన్.. తెలుగు, తమిళ్, మలయాళం వంటి భాషలలో కూడా నటించి, ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. ఎక్కువగా తన మాతృభాషలో నటిస్తూ కోలీవుడ్ లో కూడా పలు అవకాశాలను అందుకుంటోంది. తెలుగులో అయితే అమ్మాయిలు అంటే అదో రకం, వందనం తదితర చిత్రాలలో నటించింది. అయితే ఈమెకు మాత్రం తెలుగులో పెద్దగా క్రేజ్ రాకపోవడంతో అవకాశాలు కూడా తగ్గిపోయాయి. నిత్యం సోషల్ మీడియాలో మాత్రం చాలా స్టైలిష్ లుక్ లో గ్లామర్ ని వలకబోస్తూ హైలెట్ గా నిలుస్తూ ఉంటుంది మాళవిక మేనన్. మాళవిక మేనన్.. అవకాశాల కోసమే గ్లామరస్ గా కనిపించడానికి సిద్ధమయ్యిందని.. ఈమె ఫోటోలను చూస్తే అర్థమవుతుంది అంటూ పలువురు కామెంట్లు చేశారు. పైగా గతంలో ఇదే విషయంపై ప్రశ్నించగా.. గ్లామర్ గా నటించడంలో ఎలాంటి తప్పు లేదని, మలయాళ చిత్రాలలో గ్లామర్ గా నటించే అవకాశం ఉండదని, కేవలం తెలుగు, తమిళ వంటి భాషలలో మాత్రమే అలా నటించవచ్చుంటూ వెల్లడించింది. అంతేకాదు తాను గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తేనే మీరు ఇలా అడుగుతున్నారు కదా.. తాను ఒక్కటే ఇలా చేయడం లేదు కదా అంటూ కూడా గట్టి కౌంటర్ వేసింది. అలా ఎప్పటికప్పుడు తన ఫోటోలపై వచ్చే ట్రోల్స్ కి గట్టి కౌంటర్ ఇచ్చే ఈ ముద్దుగుమ్మ.. తాజాగా ఓనమ్ పండుగ స్పెషల్ సందర్భంగా.. మరో కొన్ని ఫోటోలను ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. అందులో కేరళ సాంప్రదాయ చీరకట్టులో కనిపించడమే కాకుండా.. హాట్ అందాలను వలకబోస్తూ మైమరిపిస్తోంది. ఒక్కో ఫోటోలో ఒక్కో రకమైన స్టిల్స్ ఇస్తూ హైలెట్ అవుతోంది మాళవిక మేనన్. ఈ ఫోటోలను ఈమె అభిమానులు లవ్ ఎమోజీలతో తెగ వైరల్ గా చేస్తున్నారు. మొత్తానికి తన క్యూట్ ఎక్స్ప్రెషన్స్ తో మాళవిక మేనన్ షేర్ చేసిన ఈ ఫోటోలు ఓనం పండుగని హైలెట్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇక సాంప్రదాయ కేరళ దుస్తుల్లో కనిపించిన ఈమె అందుకు తగ్గట్టుగా సింపుల్ జువెలరీతో తన లుక్ ను ఫినిష్ చేసింది. ఫ్యామిలీ హీరోయిన్ సినిమాకు 1998 మార్చి 6న కేరళ కొడుంగల్లూర్ లో జన్మించింది. 2011లో సహాయనటిగా కెరియర్ ప్రారంభించిన ఈమె.. 2012లో '916' అనే సినిమా ద్వారా హీరోయిన్గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఎక్కువగా మలయాళం , తమిళ్ చిత్రాలలో నటించిన ఈమె 'అమ్మాయిలు అంటే అదో రకం' అనే సినిమా ద్వారానే తెలుగు ప్రేక్షకులను పలకరించింది. 2022లో వచ్చిన పురు, కడువా అనే మలయాళం చిత్రాలలో చివరిగా నటించింది. ఒక అప్పటినుంచి మరో సినిమాలో నటించలేదు. కానీ ఇప్పుడు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను గ్లామర్ తోనే కట్టిపడేసే ప్రయత్నం చేస్తోంది. ఇక ఈమె నటి మాత్రమే కాదు మంచి డాన్సర్ కూడా.

# అల్లరోడి సినిమా.. అక్కినేని హీరో క్లాప్..!




అల్లరి నరేష్ హీరోగా నరేష్ 65వ సినిమా నేడు అన్నపూర్ణ స్టూడియోస్ లో పూజా కార్యక్రమాలు జరుపుకుంది. అల్లరి నరేష్ హీరోగా వస్తున్న ఈ సినిమాను చంద్రమోహన్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్, రాజేష్ దండ, నిమ్మకాయల ప్రసాద్ కలిసి నిర్మిస్తున్నారు. నరేష్ 65 సినిమా హై లెవెల్ ఫాంటసీ ఎంటర్టైనర్ గా రాబోతుంది. ఈ సినిమా పూజా కార్యక్రమానికి యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చారు. నరేష్ 65 సినిమా పూజా కార్యక్రమాలు.. నాగ చైతన్య క్లాప్ కొట్టగా మెగా డైరెక్టర్ బాబీ కొల్లి కెమెరా ఆన్ చేశారు. వి.ఐ ఆనంద్ ఫస్ట్ షాట్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమా పూజా కార్యక్రమానికి టాలీవుడ్ డైరెక్టర్ హరీష్ శంకర్ కూడా పాల్గొన్నారు. అంతేకాదు నిర్మాతలు అనిల్ సుంకర, జెమిని కిరణ్ కూడా నరేష్ 65 సినిమా పూజా కార్యక్రమాలకు అటెండ్ అయ్యారు. ఒకప్పుడు కామెడీ కింగ్‌గా తన సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నాడు అల్లరి నరేష్. ఈమధ్య ఆయన కొత్త కథలతో పంథా మార్చి సినిమాలు చేస్తునాడు. ఐతే ఆడియన్స్ తన నుంచి ఎంటర్టైన్ కోరుతున్నారని గుర్తించిన నరేష్ ఓ పక్క ప్రయోగాలు చేస్తూనే మరోపక్క ఎంటర్టైన్ మెంట్ బేస్ సినిమాలు చేస్తున్నాడు. ఒకప్పుడు ఇయర్‌కి 3 సినిమాలు చేసి దర్శక నిర్మాతలకు మంచి లాభాలు తెచ్చిన అల్లరోడు మళ్లీ తన రైట్ ట్రాక్ లోకి ఎక్కాడని అనిపిస్తుంది. అల్కహాల్ టీజర్ తో సర్ ప్రైజ్.. రీసెంట్ గా అల్కహాల్ టీజర్‌తో సర్ ప్రైజ్ చేసిన అల్లరి నరేష్ మళ్లీ మరో సినిమా ముహూర్తం పెట్టడం విశేషం. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న సినిమా కాబట్టి కంపల్సరీ మంచి ఎంటర్టైనర్ గా ఈ మూవీ ఉంటుందని అనిపిస్తుంది. మరి అల్లరోడు లక్ ఎలా ఉందో చూడాలి. కమర్షియల్ సినిమాలు ఎన్నొచ్చినా ఆడియన్స్ కి ఎంటర్టైన్ మెంట్ ఇచ్చే సినిమాలకు ఎప్పటికీ డిమాండ్ ఉంటుంది. మరి అలాంటి సినిమాల్లో తన సత్తా చాటుతూ వచ్చిన అల్లరోడు ఈ సినిమాలతో ఎలాంటి కిక్ ఇస్తాడో చూడాలి. అల్లరి నరేష్ ఈమధ్య సీరియస్ కథలు చేయడం వల్ల అతని కామెడీ మిస్ అవుతున్నామన్న ఫీలింగ్ ఆడియన్స్ లో వచ్చింది. దాన్ని క్యాచ్ చేసి అతనితో మళ్లీ ఒకప్పటి ఎంటర్టైన్మెంట్ సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యారు మేకర్స్. ఈ క్రమంలోనే చంద్రమోహన్ తో అల్లరోడు తన నెక్స్ట్ సినిమా లాక్ చేసుకున్నాడు. సినిమా ఆరంభాన్నే ఒక జోష్ తో మొదలు పెట్టారు చిత్ర యూనిట్.

# విజయవాడలో క్రేజీ ఈవెంట్స్.. చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్ సందడి..!




ప్రతీ యేటా దసరా సీజన్‌లో సినిమాల జాతర ఉంటుందని తెలిసిందే. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులకు పసందైన వినోదాన్ని అందించేందుకు థియేటర్లలో సందడి చేస్తుంటారు స్టార్ యాక్టర్లు. అయితే ఈ సారి మాత్రం దసరా వస్తారనుకున్న హీరోలు మాత్రం థియేటర్లలోకి రావడం లేదు. కానీ అభిమానులను ఏ మాత్రం నిరాశపర్చకుండా విజయ దశమిని ప్రత్యేకంగా జరుపుకునేలా ప్లాన్ చేశారు హీరోలు. ఇంతకీ విషయమేంటంటే దసరా ఫెస్టివల్‌కు ఏకంగా ముగ్గురు స్టార్ హీరోలు ఈవెంట్స్‌తో సందడి చేయనున్నారు. ఇంతకీ ఎక్కడనుకుంటున్నారా..? కనగదుర్గ అమ్మవారు కొలువుదీరిన విజయవాడలోనే.
చిరంజీవి, పవన్ కల్యాణ్, బాలకృష్ణలు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేయనున్నారు. తాజా కథనాల ప్రకారం చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు, బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 ఆడియో ఆల్బమ్ లాంచ్ ఈవెంట్స్‌తోపాటు పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ విజయవాడ ఉత్సవ్‌లో హైలెట్‌గా నిలువనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ ఈవెంట్స్‌లో తెలుసు కదా టీం మెంబర్స్ అయిన సిద్దు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి సందడి చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్.విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కాలేజీల్లో ఈవెంట్స్ ప్లాన్ చేయగా.. మ్యూజికల్ నైట్స్‌లో టాలీవుడ్ టాప్ మ్యూజిక్ కంపోజర్లు, సింగర్లు శంకర్ మహదేవన్, ఆర్‌పీ పట్నాయక్, సునీత, గీతామాధురి, రాహుల్ సిప్లిగంజ్ సందడి చేయనున్నారని సమాచారం. అంతేకాదు కృష్ణా నది తీరాన ది మిస్ విజయవాడ బ్యూటీ పీజియాంట్, మారథాన్ రేస్, బోటు రేసు ఫెస్టివల్‌కే హైలెట్‌గా నిలువనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 జరిగే ఈ ఈవెంట్స్‌కు విజయవాడ వేదిక కానుంది. ఇంకేంటి మరి ఇంకేంటి మరి మీ అభిమాన హీరోలను డైరెక్టుగా చూసేందుకు విజయవాడతోపాటు పరిసర ప్రాంతాల వాసులు రెడీగా ఉండండి.

# భర్తతో మహానటి ఓనమ్.. అక్కడ అదే హైలెట్!



దక్షిణ భారతదేశ రాష్ట్రంగా పిలవబడే కేరళలో అతిపెద్ద పండుగగా పేరు సొంతం చేసుకుంది ఓనం. మలయాళ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన చింగం (ఆగస్టు- సెప్టెంబర్)లో ఈ పండుగ వస్తుంది. సింహ మాసంలో వచ్చే శ్రవణా నక్షత్ర యుక్త రోజున ఓనం లేదా తిరువోణం పేరిట ఈ పండుగను జరుపుకుంటారు. కేరళలో దాదాపు పది రోజులపాటు ఈ ఫెస్టివల్ జరుగుతుంది. ముఖ్యంగా కేరళ ఆచార సాంప్రదాయాలతో ముడిపడి ఉన్న ఈ ఫెస్టివల్లో పువ్వుల మాలలు, భోజనం, సర్పాకారపు పడవ పందాలు, కైకొట్టికలి నృత్యం మొదలైనవన్నీ ఈ పండుగ ప్రత్యేకమని చెప్పాలి. ముఖ్యంగా చెప్పాలి అంటే ఇది ఒక వ్యవసాయ పండుగ అని చెప్పవచ్చు. పెళ్లి తర్వాత భర్తతో తొలి ఓనం జరుపుకున్న మహానటి.. అలాంటి ఈ ఓనం పండుగ ఇప్పుడు రానే వచ్చేసింది. పెద్ద ఎత్తున సెలబ్రిటీలు ఈ ఓనం పండుగను జరుపుకుంటున్నారు. అంతేకాదు ఈ పండుగ సెలబ్రేషన్స్ కి సంబంధించిన ఫోటోలను కూడా సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ.. తమ ఆనందాన్ని అభిమానులతో షేర్ చేసుకుంటున్నారు. ఇక అందరిలాగే కీర్తి సురేష్ కూడా వివాహం తర్వాత తన భర్తతో కలిసి మొదటి ఓనం సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ మేరకు ఇంస్టాగ్రామ్ వేదికగా ఆ ఫోటోలను పంచుకుంది ఈ ముద్దుగుమ్మ. అందులో సాంప్రదాయమైన తెల్లటి చీర, గోల్డెన్ కలర్ బార్డర్ కలిగిన కేరళ సాంప్రదాయ చీరను ధరించింది. ఈ చీరపై పింక్ అండ్ గ్రీన్ కలర్ కాంబినేషన్లో ఫ్లవర్స్ తో చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. ఈమె భర్త కూడా పట్టు పంచె , చొక్కా ధరించి తన అందాన్ని ఎలివేట్ చేశారు. ఇక స్టైలిష్ గా కూలింగ్ గ్లాసు పెట్టుకొని మరీ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది ఈ జంట. ఓనం పండుగలో స్పెషల్ అట్రాక్షన్ గా.. ఇకపోతే ఇక్కడ మరో హైలెట్ గా నిలిచిన అంశం ఏమిటంటే.. కీర్తి సురేష్ తన పెట్ డాగ్స్ కి కూడా ఓనం సెలబ్రేషన్స్ లో భాగంగా సాంప్రదాయ దుస్తులు వేసింది. ఇక ఈ ఫెస్టివల్ లో ఈ పెట్ డాగ్స్ మరింత అట్రాక్షన్ గా నిలిచాయి అని చెప్పవచ్చు..మొత్తానికైతే వివాహం తర్వాత తమ నివాసంలో జరుపుకున్న తొలి ఓనం కావడంతో కీర్తి సురేష్ తన ఆనందాన్ని ఇటు అభిమానులతో కూడా పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కీర్తి సురేష్ వైవాహిక జీవితం.. తన చిరకాల స్నేహితుడు ఆంటోనీ తట్టిల్ ను 2024 డిసెంబర్ 12న గోవాలోని ఒక ప్రైవేట్ రిసార్ట్లో పెళ్లి చేసుకుంది కీర్తి సురేష్. 15 సంవత్సరాలుగా పరిచయం ఉన్న ఈ జంట ఎట్టకేలకు గత ఏడాది వైవాహిక బంధంతో ఒక్కటయ్యారు. కీర్తి సురేష్ సినిమా కెరియర్.. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీలో కెరియర్ మొదలు పెట్టిన కీర్తి సురేష్.. ప్రముఖ మలయాళ నిర్మాత జి.సురేష్ కుమార్, ప్రముఖ నటి మేనకల కుమార్తె. 2000 సంవత్సరంలోనే బాలనటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ఈమె.. 2013లో విడుదలైన ‘గీతాంజలి’ అనే మలయాళ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు, తమిళ్ చిత్రాలలో నటిస్తూ మరింత బిజీగా మారిపోయింది.

# బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 గ్రాండ్ లాంచ్.. సెలబ్రిటీలతో పాటు కామనర్స్ కూడా హౌజ్‌లోకి



తెలుగు ప్రేక్షకుల్లో అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో ‘బిగ్‌బాస్’ మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సారి సీజన్ 9 సరికొత్తగా ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అవుతోంది. సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రాత్రి 7 గంటలకు బిగ్‌బాస్ 9 గ్రాండ్ ప్రీమియర్ జరగనుండగా, ఈ సీజన్‌కి కూడా కింగ్ నాగార్జునే హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఇప్పటివరకు బిగ్‌బాస్‌లో ఎక్కువగా సెలబ్రిటీలు మాత్రమే హౌజ్‌లోకి అడుగుపెట్టి సందడి చేశారు. కానీ ఈసారి ప్రేక్షకులకి మరింత ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు షో టీమ్ ఒక వినూత్న ప్రయోగానికి తెరలేపింది. “కామనర్స్ వర్సెస్ సెలబ్రిటీస్” కాన్సెప్ట్‌తో సీజన్ 9 ముందుకు రానుంది.
ఈసారి మొత్తం 15 మంది హౌజ్‌మేట్లు బిగ్‌బాస్ హౌజ్‌లోకి అడుగుపెట్టనున్నారు. వీరిలో 9 మంది సెలబ్రిటీలు కాగా, మిగిలిన 6 మంది సామాన్య ప్రజలే. కామనర్స్‌ను ఎన్నుకోవడానికి షో నిర్వాహకులు అగ్నిపరీక్ష పేరుతో పలు టాస్కులు నిర్వహించిన విషయం తెలిసిందే . ఓటింగ్ మరియు జ్యూరీ ద్వారా చివరికి ఆరుగురిని ఎంపిక చేశారు.

**సెలబ్రిటీ కంటెస్టెంట్ల లిస్ట్ చూస్తే :**

సంజనా గల్రానీ – ‘బుజ్జిగాడు’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం.
రీతూ చౌదరి –యాంకర్‌గా, జబర్దస్త్ వంటి షోల్లో కనిపించింది.
తనూజ గౌడ –పలు సీరియల్స్‌లో నటించి గుర్తింపు పొందింది.
ఆశాశైనీ – ‘నరసింహ నాయుడు’, ‘నువ్వు నాకు నచ్చావ్’ వంటి సినిమాల్లో నటించిన నటి.
శ్రేష్ఠి వర్మ –కొరియోగ్రాఫర్‌గా పలు డ్యాన్స్ షోలలో మెరిసింది.
భవాని శంకర్ – సీరియల్స్‌లో నటించిన నటుడు.
సుమన్ శెట్టి –జయం, 7/- బృందావన్ కాలనీ వంటి హిట్ సినిమాల్లో కామెడీ నటుడు.
సింగర్ రాము రాథోడ్ యూట్యూబ్ లో హిట్ అయిన ఫోక్ పాటలతో పాపులర్.
ఇమ్మానుయేల్ జబర్దస్త్ షో ద్వారా గుర్తింపు పొందిన కామెడీ ఆర్టిస్ట్.

కామనర్స్ లిస్ట్ చూస్తే :
శ్రీజ దమ్ము
మాస్క్ మ్యాన్ హరీష్
కల్యాణ్ పడాలా
మర్యాద మనీష్
దివ్యానికితా
డిమోన్ పవన్ లేదా నాగ ప్రశాంత్ వీరిలో ఒకరు తుది ఎంపికలో హౌజ్‌లోకి వెళ్లనున్నారు.

సెప్టెంబర్ 7వ తేదీ, ఆదివారం రాత్రి 7 గంటలకు స్టార్ మాలో ఎపిసోడ్ టెలికాస్ట్ కానుంది. జియో హాట్‌స్టార్ యాప్‌లో 24ఐ7 లైవ్ ఫీడ్ అందుబాటులో ఉంటుంది. ఈ సీజన్‌లో కామనర్స్ మరియు సెలబ్రిటీల మధ్య జరగబోయే పోటీ మంచి మజా అందిస్తుందని అంచనా. ప్రేక్షకుల రుచులకు తగ్గట్లు డ్రామా, ఎమోషన్స్, ఎంటర్టైన్‌మెంట్ కలగలిసిన షోగా బిగ్‌బాస్ 9 నిలవాలని నిర్వాహకులు ఆశిస్తున్నారు. ఇంకొన్ని గంటల్లో సీజన్ 9 స్టార్ట్ అవుతుందిమరి మీరంతా బిగ్‌బాస్ మ్యాజిక్‌కు రెడీ అవ్వండి.

# క్రికెటర్ ఉన్ముక్త్ చంద్ జీవితంపై డాక్యుమెంటరీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా అండర్-19 క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, 2012లో ప్రపంచ కప్‌ను సాధించి పెట్టిన డాషింగ్ క్రికెటర్ ఉన్ముక్త్ చంద్ జీవిత కథపై డాక్యుమెంటరీ తెరకెక్కుతుంది. అతని జీవిత ప్రయాణం ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ చిత్రం ‘అన్‌బ్రోకెన్: ది ఉన్ముక్త్ చంద్ స్టోరీ’(). రాఘవ్ ఖన్నా దర్శకత్వం వహించిన ఈ డాక్యుమెంటరీని రివర్‌ల్యాండ్ ఎంటర్‌టైన్‌మెంట్, తుడిప్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మించాయి. దీప్తి అగర్వాల్, జైశ్రీ ఖన్నా, తుషార్ ఉప్‌శంకర్, మరియు రాఘవ్ ఖన్నా నిర్మాతలుగా వ్యవహరించగా, ప్రియాంక చౌదరి సహ నిర్మాతగా ఉన్నారు. ఈ డాక్యుమెంటరీ పిక్చర్స్ ద్వారా సెప్టెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను పంచుకున్నారు మేకర్స్.

**ఉన్ముక్త్ చంద్ క్రికెట్ కెరీర్**

2012లో ఆస్ట్రేలియాలో జరిగిన ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఉన్ముక్త్ చంద్ ఫైనల్లో ఆతిథ్య జట్టుపై అద్భుతమైన సెంచరీ (111 నాటౌట్) చేసి జట్టుకు కప్ అందించాడు. ఈ విజయంతో అతను క్రికెట్ ప్రపంచంలో ఒక సంచలనంగా మారాడు. అనంతరం ఉన్ముక్త్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ, ఉత్తరాఖండ్ జట్ల తరఫున ఆడాడు. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ వంటి టోర్నమెంట్లలో పాల్గొన్నాడు. ఇక దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, సీనియర్ భారత జట్టులో స్థానం దక్కించుకోలేకపోయాడు. దీంతో, 2021లో భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి, అమెరికాకు వెళ్లాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికాలో మేజర్ లీగ్ క్రికెట్ లో లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్ వంటి జట్టు తరఫున ఆడుతున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్, మరియు ముంబై ఇండియన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.

# యువీ అంటే ధోనీ, కోహ్లీకి భయం.. అందుకే వెన్నుపోటు: యోగ్‌రాజ్ సంచలన ఆరోపణలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** డాషింగ్ బ్యాటర్ యువరాజ్ సింగ్ టీమిండియా క్రికెటర్ చరిత్రలో ఓ దిగ్గజ ఆటగాడు. భారత్ టీ-20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. మహేంద్ర సింగ్ ధోనీతో కలిసి టీమిండియాకు ఎన్నో చారిత్రాత్మక విజయాలు అందించాడు.డాషింగ్ బ్యాటర్ యువరాజ్ సింగ్ టీమిండియా క్రికెటర్ చరిత్రలో ఓ దిగ్గజ ఆటగాడు. భారత్ టీ-20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. మహేంద్ర సింగ్ ధోనీతో కలిసి టీమిండియాకు ఎన్నో చారిత్రాత్మక విజయాలు అందించాడు. అయితే యువరాజ్‌కు తగినంత గుర్తింపు రాకపోవడానికి ధోనీనే కారణమని యువరాజ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ తరచుగా ఆరోపిస్తుంటారు.తాజాగా ధోనీతో పాటు విరాట్ కోహ్లీ పై కూడా యోగ్‌రాజ్ సంచలన ఆరోపణలు చేశారు. ‘ఒకరు ఎదుగుతుంటే వెన్నుపోటు పొడిచే వారు ఎందరో ఉంటారు. యువరాజ్ సింగ్ అంటే చాలా మంది భయపడ్డారు. తమ స్థానం ఎక్కడ లాగేసుకుంటాడో అని వారికి భయం. యువరాజ్ చాలా గొప్ప క్రికెటర్. అందుకే అతడిని చూసి స్వంత జట్టులోని వారే భయపడి వెన్నుపోటు పొడిచారు. ధోనీతో సహా చాలా మందికి యువీ అంటే భయం’ అని యోగ్‌రాజ్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

# ఆఖరి పోరులో సబలెంక అమందా



**న్యూయార్క్-నవభూమి:** టాప్ సీడ్ అర్యాన సబలెంక, ఎనిమిదో సీడ్ అమంద అనిసిమోవ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ కోసం అమీతుమీ తేల్చుకోనున్నారు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ సబలెంక (బెలారస్) 4-6, 6-4, 6-3తో నాలుగో సీడ్ పెగుల (అమెరికా)పై గెలుపొందింది. మరో సెమీఫైనల్లో లోకల్ స్టార్ అనిసిమోవ 6-7 (4), 7-6 (3), 6-3తో ఫ్లషింగ్ మెడోస్‌లో రెండుసార్లు చాంపియన్‌గా నిలిచిన నవోమి ఒసాక (జపాన్)ను చిత్తు చేసింది. ఈసారి అనిసిమోవ జోరు అలా ఇలా లేదు. క్వార్టర్‌ఫైనల్లో ఆరు గ్రాండ్‌స్లామ్‌ల చాంపియన్, టైటిల్ ఫేవరెట్ స్వియటెక్‌కు షాకిచ్చిన అమెరికా యువ క్రీడాకారిణి సెమీఫైనల్లో..నాలుగు గ్రాండ్‌స్లామ్‌ల విజేత నవోమి ఒసాకాకు ఝలకిచ్చింది. తద్వారా 24 ఏళ్ల అమందా వరుసగా రెండోసారి మేజర్ టోర్నీ తుదిపోరుకు చేరింది. వింబుల్డన్‌లోనూ అనిసిమోవ టైటిల్ ఫైట్‌కు చేరిన విషయం విదితమే. ముఖాముఖి పోరులో సబలెంకపై అనిసిమోవ 6-3తో ఆధిక్యంలో ఉండడం విశేషం. ఈ ఏడాది వింబుల్డన్ సెమీఫైనల్లో సబలెంకపై అమందాదే పైచేయి అయ్యింది. అనిసిమోవా-ఒసాక సెమీస్ తొలి రెండు సెట్లు నువ్వా..నేనా అనేలా సాగాయి. దాంతో రెండు సెట్లూ టైబ్రేకర్‌కు వెళ్లాయి. అయితే మొదటి సెట్‌ను ఒసాక సొంతం చేసుకోగా..రెండో సెట్‌ను అనిసిమోవ చేజిక్కించుకుంది. ఈనేపథ్యంలో నిర్ణాయక మూడో సెట్ హోరాహోరీగా సాగుతుందని అంచనా వేశారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**